నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
శుక్రవారం ఆగస్టు 09, 2024
www.navatelangana.com

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాలేజీల్లో విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. గురువారం సాయంత్రం ఈ మేరకు కమిషనరేట్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఉన్నత విద్య నూతన విద్యాసంవత్సరంలో భాగంగా ఆయా కళాశాలల్లో ర్యాగింగ్ భూతాన్ని కట్టడి చేయాలనే లక్ష్యంతో ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వరంగల్ పోలీసు కమిషనర్ పలు సూచనలు చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్‌ను నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో వుంచుకొని కళాశాల విద్యార్థుల మధ్య స్నేహపూరిత వాతావరణం వుండే విధంగా చూసుకోవాలన్నారు. సీనియర్లు, జూనియర్లు అని కాకుండా సీనియర్లు, జూనియర్లకు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూనే స్నేహితులుగా పెద్దన్న పాత్ర పోషిస్తూ జూనియర్‌లకు ఆదర్శంగా నిలవాలన్నారు. ర్యాగింగ్ అనేది అత్యంత అమానుష చర్య అని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురిచేయడం మంచి విద్యార్థి లక్షణం కాదన్నారు. ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుక్కుంటే బంగారు భవిష్యత్ కోల్పోతారన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడి విద్యార్థులు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. సరదాలకు వెళ్లి కష్టాలను కొని తెచ్చుకోవద్దని తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నతస్థాయి ఎదగాలన్నారు. కళాశాల యాజమాన్యంతోపాటు అధ్యాపకులు తరుచూ కొత్తగా చేరిన విద్యార్థులను సంప్రదిస్తూ వారిలో ర్యాగింగ్ మహమ్మారిని వ్యతిరేకించే విధంగా ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంపొందించాలన్నారు. ఎవరైనా కళాశాలల్లో ర్యాగింగ్‌కు పాల్పడితే లేదా ర్యాగింగ్‌కు గురైతే విద్యార్థులు మౌనంగా వుండకుండా డయాల్ 100 నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు.



హైకోర్టు ఏజీపీగా వరంగల్ రూహి నబీ నియామకం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హన్మకొండ జిల్లాకేంద్రానికి చెందిన రూహీ నబీల తెలంగాణ హైకోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చిన్ననాటి నుండి న్యాయవాద వృత్తిపై మక్కువతోనున్న రూహీ ఇంటర్ వరకు హన్మకొండలో విద్యనభ్యసించారు. ఎల్‌ఎల్‌బి, ఎల్‌ఎల్‌ఎం ఉస్మానియా యూనివర్సిటీలో అభ్యసించారు. తన తండ్రి మహమూద్ వరంగల్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా, ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేశారు. తండ్రి బాటలో నడిచి తండ్రిని మించిన తనయగా 2016లో తెలంగాణ బార్ కౌన్సిల్‌లో తన పేరు నమోదు చేసుకొని న్యాయవాదిగా మొదట వరంగల్ కోర్టులో పనిచేసి ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం కోసం తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో తన ప్రాక్టీసును ప్రారంభించింది. రూహీ క్రమశిక్షణ, పనివిధానం చూసిన తెలంగాణ ప్రభుత్వం తనను ఎజిపిగా నియమించింది. చిన్నవయస్సులోనే ఎజిపిగా అవకాశం దక్కడం పట్ల రూహీ హర్షం వ్యక్తం చేసింది. నా విధి నిర్వహణలో ఎలాంటి పక్షపాతం, తారతమ్యం లేకుండా వ్యవహరిస్తానని, నా పట్ల నమ్మకంతో ఎజిపిగా నియమించినందుకు న్యాయాధికారులకు, ప్రభుత్వ పెద్దలకు రూహీ కృతజ్ఞతలు తెలిపారు. రూహీ నబీల ఎజిపిగా నియామకం కావడం పట్ల కేసముద్రం మార్కెట్ మాజీ ఛైర్మెన్ గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సూరపనేని నాగేశ్వర్‌రావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఆనంద్‌మోహన్, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీవన్ గౌడ్, హన్మకొండ బార్ అసోసియేషన్ నాయకులు జంగ స్వప్న, రమాదేవి, న్యాయవాదులు సాయిని నరేందర్, రెహమాన్, అండాలు, రాధిక శర్మ, శిరీష్, పరిస్మిత సైకియా, ముఖ్రం ఖాన్, వెన్నపూజ పరుషరాజ్ పాల్గొన్నారు.



జీపీ కార్మికులకు పదోన్నతి కల్పించాలి

సీపీఐ(ఎం)మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను

నవతెలంగాణ-వెంకటాపురం

గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను డిమాండ్ చేశారు పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన ఒక్క రోజు సమ్మెను శ్రీను ప్రారంభించి మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హత ఉన్న కార్మికులను సహాయ కార్యదర్శులుగా, పదోన్నతి కల్పించాలని, పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పనిచేస్తూ కార్మికులు మరణిస్తే,వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని,కనీస వేతనం నెలకు రూ.26000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం వీరి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో సిపిఎం పార్టీ మద్దతుతో ఉద్యమం ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి కట్ల నరసింహాచారి, గ్రామ పంచాయతీ కార్మికులు తాటి.శ్రీను, జనగాం.శ్రీను,రంజిత్,మధు , బుచ్చిబాబు, సురేష్, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న ఇంటింటి ఫీవర్ సర్వే

నవతెలంగాణ-గోవిందరావుపేట

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పీహెచ్‌సీ ప్రధాన వైద్య అధికారి డాక్టర్ చంద్రకాంత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధికారి ఎంపీడీవో జవహర్ హాజరై పరిశీలించడంతో పాటు హౌస్ టు హౌస్ ఫీవర్ సర్వే, పాంప్లెట్స్ అందజేశారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి డ్రమ్ముల్లో టైర్లు ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచాలని స్వచ్ఛతనం పచ్చదనంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది డాక్టర్ అనూష ఎంఎల్ హెచ్పి హెల్త్ అసిస్టెంట్ జంపయ్య ఆశాలు, పంచాయతీ సిబ్బంది కార్యదర్శి భారతి పాల్గొన్నారు.




మంగపేట : జీవకోటి మనుగడకు మూలమైన ప్రకతే ప్రథమ చికిత్సాలయం అని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చిన్నపాక యమునా అన్నారు. గురువారం చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రమణక్కపేట నరసింహసాగర్ శనిగకుంట గ్రామాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా డ్రైడేను ఫీవర్ సర్వేను నిర్వహించినట్లు యమున తెలిపారు .ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో తిరుగుతూ జర బాధితులను పరీక్షిస్తూ మందులు పంపిణీ చేశారు. రమణక్కపేట ఎస్సి కాలనీలో, శనిగకుంట గ్రామంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా రక్త పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకాంత్ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గెజిటెడ్ ఉద్యోగం సాధించిన విద్యాసాగర్

256 ర్యాంక్‌తో సత్తా చాటిన గిరిజన బిడ్డ

నవతెలంగాణ -నర్సంపేట

పంచాయతీరాజ్ శాఖలో తేజావత్ విద్యాసాగర్ గిరిజన బిడ్డ గెజిటెడ్ ఉద్యోగం సాధించారు. వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని బాల్‌తండాకు చెందిన విద్యాసాగర్ ఇటీవలే వెల్లడించిన ఫలితాల్లో ఏఈఈగా ఉద్యోగం సంపాదించాడు. రాష్ట్రంలో 256 ర్యాంక్‌తో సత్తాచాటాడు. గిరిజన కుటుంబంలో పుట్టిన విద్యాసాగర్ చిన్ననాటి నుంచి చదువులో చురుగ్గా ఉండేవాడు. ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా కొన్ని సంవత్సరాలుగా కష్టపడుతున్నాడు. పంచాయతీరాజ్ డిపార్ట్ మెంట్‌లోనే ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో సొంతంగానే పరీక్షలకు సన్నద్ధమయ్యాడు. నర్సంపేటలోని గ్రంథాలయాలను వినియోగించుకుని పరీక్షకు హాజరయ్యాడు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ.. 'పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో గ్రూప్-1 స్థాయి గెజిటెట్ ఉద్యోగం రావడం ప్రజలకు విస్తతమైన సేవలు అందించేందుకు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నా. కొన్నేళ్లుగా పడిన కష్టానికి ప్రతిఫలం దక్కిందని భావిస్తున్నా. నా ఉద్యోగ సన్నద్ధత ప్రయాణంలో వెన్నంటి నిలిచిన నా తల్లిదండ్రుల సహకారం మరువలేను' అని అన్నారు.



గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలి

మండల స్పెషల్ ఆఫీసర్ బాలాజీ

నవతెలంగాణ-చెన్నారావుపేట

గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలాజీ అన్నారు. గురువారం మండలంలోని కోనాపురం గ్రామంలో వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. సీజనల్ వ్యాధులను దష్టిలో పెట్టుకొని గ్రామాలు, తండాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నల్ల శ్రీవాణి, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, గ్రామ స్పెషల్ ఆఫీసర్ రాధిక, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, ఏఎన్ఎం శ్వేత, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉమ్మడి వరంగల్‌లో..

70 పాఠశాలలకు సౌర విద్యుత్



పీఎంఎస్‌బీఎం యోజనతో అధిక ప్రయోజనాలు
త్వరలో కలెక్టరేట్‌లలో సౌర విద్యుత్
ఇప్పటికే భూపాలపల్లి ఐడిఓసిలో ఏర్పాటు
'నవతెలంగాణ'తో గంగుల మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 70పాఠశాలలకు సౌరవిద్యుత్ సౌకర్యం కల్పించామని తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల సంస్థ (టిజిరెడ్కో) జిల్లా మేనేజర్ గంగుల మహేందర్‌రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి సూర్యఘర్ బిజిలీ ముక్త్ యోజన (పిఎంఎస్‌బిఎంవై) కింద సౌరవిద్యత్‌ను వినియోగించుకున్న వారికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ నందిస్తుందని, ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని కోరారు. గురువారం 'నవ తెలంగాణ'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సౌర విద్యుత్ వినియోగంతో పాటు, కేంద్ర పథకం యొక్క ప్రయోజనాలను ఆయన వివరించారు. ఆ వివరాలను ఆయన మాటల్లోనే చూద్దాం..

నవతెలంగాణ ప్రతినిధి : టీజి రెడ్కో పరిధిలో ఎలాంటి పథకాలు అమలవుతున్నాయి ? సౌర విద్యుత్ వినియోగం పెంచడానికి మీరెలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

గంగుల మహేందర్‌రెడ్డి : గత ప్రభుత్వం రాష్ట్రంలో 'మన ఊరు-మన బడి' కింద ఉమ్మడి వరంగల్ జిల్లాలో 132 పాఠశాలకు సౌర విద్యుత్ అవకాశం కల్పించాలని భావించింది. ఈ మేరకు 200మంది విద్యార్థుల కంటే అధికంగా వున్న పాఠశాలలకు ఈ సౌకర్యం కల్పించాల్సి వుంది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 70 పాఠశాలలకు సౌర విద్యుత్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. తొలి విడతలో 31, రెండో విడతలో 39 పాఠశాలలకు సౌర విద్యుత్‌ను ఏర్పాటు చేశాం.

న.తె.ప్రతినిధి : ఒక్కో పాఠశాలకు ఎంత సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్‌ను అందిస్తున్నారు ? దీనికి ఎంత ఖర్చయ్యింది ?

మహేందర్‌రెడ్డి : ఒక్కో పాఠశాలకు 2 కిలోవాట్‌ల సౌర విద్యుత్‌ను అందించాల్సి వుంది. ఒక కిలోవాట్ రోజుకు 4 యూనిట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. నెలకు 240 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ లెక్కన రోజుకు 2 కిలోవాట్ సౌర విద్యుత్‌తో 8 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి, ఇంకా మరో రెండు యూనిట్లు అధికంగానే ఉత్పత్తయ్యే అవకాశముంది. ఇందుకుగాను ఒక్కో పాఠశాలకు రూ.1.44 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం టిజి రెడ్కో ఎంపానల్డ్ కంట్రాక్టర్లకు చెల్లించింది.

న.తె.ప్రతినిధి : ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏ జిల్లాలో ఎన్ని పాఠశాలలకు సౌర విద్యుత్ అందించారు ?

మహేందర్‌రెడ్డి : ఉమ్మడి వరంగల్ జిల్లాలో 132కుగాను 70 పాఠశాలలకు సౌర విద్యుత్ ప్లాంట్లను అమర్చడం జరిగింది. ఇందులో వరంగల్ జిల్లాలో 35 పాఠశాలకుగాను 24 పాఠశాలలకు, హన్మకొండలో 23కు గాను 14, మహబూబాబాద్‌లో 35కుగాను 17, జనగామలో 23కుగాను 11, భూపాలపల్లిలో 10కిగాను 3, ములుగు జిల్లాలో 6 పాఠశాలలకుగాను 1 పాఠశాలకు ఇప్పటి వరకు సౌర విద్యుత్‌నందించడం జరిగింది.

న.తె.ప్రతినిధి : మిగిలిన పాఠశాలలకు సౌర విద్యుత్‌ను ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారు ?

మహేందర్‌రెడ్డి : రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని పాఠశాలలకు నిధులను సమకూర్చిందో అన్ని పాఠశాలలకు సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగింది. మరో 62 పాఠశాలలకు నిధులు రాగానే వెంటనే ఏర్పాటు చేస్తాం.

న.తె.ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తూ ప్రత్యేకంగా ఒక పథకాన్ని కూడా ప్రారంభించింది. మన జిల్లాలో ఆ పథకం అమలెలా వుంది ?

మహేందర్‌రెడ్డి : ప్రధాన మంత్రి సూర్యఘర్ బిజిలి ముక్త్ యోజన (పిఎంఎస్‌బిఎంవై) పథకం ఏప్రిల్ మాసంలో కేంద్రం ప్రారంభించింది. ఈ పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు రూ.78 వేల సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. 3 కిలోవాట్‌ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకుంటే నెలకు 360 యూనిట్ల విద్యుదుత్పత్తి జరుగుతుంది. ఈ యూనిట్‌కు రూ.2.06 లక్షలు ఖర్చవుతుండగా, ఇందులో రూ.78 వేలను కేంద్ర ప్రభుత్వం లబ్ధిదారుడికి సబ్సిడీగా అందిస్తుంది. ఒక సాధారణ ఇంటికి సగటున 200 యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగితే 3 కిలోవాట్ సోలార్ ప్లాంట్‌తో మరో 160 యూనిట్లు మిగులుగా వుంటుంది. ఈ విద్యుత్‌ను గ్రిడ్‌కు పంపుతుంది. దీనికిగాను 1 యూనిట్‌కు రూ.5లను టిఎస్‌ఎన్పీడిసిఎల్ లబ్దిదారుడి ఖాతాకు జమ చేస్తుంది. ప్రతి జూన్, డిసెంబర్ మాసాల్లో ఈ మిగులు సౌర విద్యుత్‌ను గ్రిడ్ తీసుకుంటుండడంతో ఎన్పీడిసిఎల్ చెల్లింపులు చేస్తుంది. ఈ పథకాన్ని నేరుగా ప్రజలు ప్రత్యేక ఆప్ లేదా వెబ్‌సైట్ ఓపెన్ చేసుకొని దరఖాస్తు చేసుకునే అవకాశముంది. అందులోనే అన్ని వివరాలుంటాయి. వాటిని పూరించగానే టిజి రెడ్కో ఎంపానల్‌లో వున్న కాంట్రాక్టర్ల జాబితా వస్తుంది. వారితో లబ్దిదారుడే నేరుగా సంప్రదించి ఒప్పందం కుర్చుకొని సంబంధిత కాంట్రాక్టర్‌కు డబ్బులు చెల్లిస్తే ఆ కాంట్రాక్టరే సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీనికి సంబంధించిన సమాచారం మాకు లాగిన్‌లో తెలియగానే మేం నేరుగా తనిఖీ చేసి నివేదిక పంపగానే కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ డబ్బులను లబ్దిదారుడి ఖాతాలో వేస్తుంది. ఒకటి, రెండు నెలల్లో ఈ ప్రక్రియంతా పూర్తవుతుంది.

న.తె.ప్రతినిధి : పిఎంఎస్‌బివై కింద ఉమ్మడి వరంగల్‌లో ఎంత మంది దరఖాస్తు చేసుకున్నారు. ఎంత మందికి సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు ?

మహేందర్‌రెడ్డి : వరంగల్ జిల్లాలో 52 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారందరికీ ఇప్పటి వరకు సోలార్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసి తనిఖీ చేసి నివేదికలను కేంద్రానికి పంపించడం జరిగింది. 1 కిలోవాట్‌కు రూ.30 వేలు, 2 కిలోవాట్‌లకు రూ.60 వేలు, 3 లేదా అంతకంటే ఎక్కువ కిలోవాట్‌లకు రూ.78 వేల సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. ఈ పథకాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలి.

న.తె. ప్రతినిధి : సౌర విద్యుత్ ప్లాంట్ జీవితకాలం ఎంత ? దీంతో ఎంత మేరకు లాభాలుంటాయి ?

మహేందర్‌రెడ్డి : సౌర విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకుంటే 25 ఏళ్లపాటు అది పనిచేస్తుంది. ఇందుకు మనం పెట్టిన ఖర్చు 6-7 ఏళ్లలోపు మనకు వచ్చేస్తుంది. 5 ఏండ్లలోపు ఎలాంటి సాంకేతిక లోపాలు వచ్చినా, సంబంధిత కాంట్రాక్టరే మెయింటెయిన్ చేస్తారు. ఎలాంటి సమస్యలుండవు. దీంతో లాభాలే అధికంగా వుంటాయి.

న.తె.ప్రతినిధి : సౌర విద్యుత్ వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం ఎలా వుంది ?

మహేందర్‌రెడ్డి : రాష్ట్ర ప్రభుత్వం సైతం సౌర విద్యుత్‌కు సంబంధించి ప్రజలను ప్రోత్సహిస్తుంది. అందులో భాగంగానే ప్రభుత్వం పాఠశాలలకు సౌర విద్యుత్‌నందిస్తున్నాం. సమీకృత కలెక్టరేట్ (ఐడిఓసి) భవనాల్లోనూ ఈ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నాం.

న.తె.ప్రతినిధి : నూతన సమీకృత కలెక్టరేట్‌లలో సౌర విద్యుత్ ఏర్పాటు ఎక్కడెక్కడ చేయనున్నారు ?

మహేందర్‌రెడ్డి : ఇప్పటికే భూపాలపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ (ఐడిఓసి)లో సౌర విద్యుత్‌ను ఏర్పాటు చేశాం. 100 కిలోవాట్‌ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. దీని ధర రూ.65 లక్షలు కాగా టెండర్‌లో రూ.49 లక్షలకే సదరు గుత్తేదారు కోట్ చేయడంతో ఆ మేరకు ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. జూన్ 14వ తేదీన ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. కలెక్టర్ కార్యాలయం, అడిషనల్ కలెక్టర్‌ల కార్యాలయాలు, మీటింగ్ హాలు, మినీ మీటింగ్ హాలు, వీడియో కాన్ఫరెన్స్ హాలులకు సోలార్ ప్లాంట్ నుండి వచ్చే విద్యుత్‌నే వినియోగిస్తున్నారు. హన్మకొండ, జనగామ, మహబూబాబాద్ జిల్లాల్లోనూ 100 కిలోవాట్‌ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్‌ల ఏర్పాటుకు ప్రతిపాదించాం. జిల్లా కలెక్టర్లు ఆ మేరకు నిధులను సమకూర్చగానే ప్లాంట్‌ల ఏర్పాటు చేస్తాం.

కేరళ వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి

నవతెలంగాణ-వరంగల్

కేరళలో ప్రకతి వరద బీభత్సం వల్ల నష్టపోయిన ప్రజలకు ఆర్థిక సాయం అందించాలని సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యకర్తలు మండి బజార్లో ఇంటింటా,ప్రతి షాపు తిరిగి వరద బాధితులకు సహాయ నిధిని వసూలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముక్కెర రామస్వామి ట్రాన్స్పోర్ట్ అండ్ ట్రాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎండి మహబూబ్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేరళ వయనాడ్‌లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల కేరళ రాష్ట్రం వరదలు వచ్చి వందలాది మంది మృతి చెందారని, వేలాదిమంది నిరాశ్రులయ్యారని అన్నారు. కార్యక్రమంలో అప్పాజీ వాణి, జుబేదా,యాకూబ్ పాషా, రాఘవరెడ్డి, ఉడుత మల్లేశం, మార్గం కిరణ్, మురళి, మెహబూబ్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.



కాశిబుగ్గ : సీపీఐ(ఎం)కాశిబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి ఎండీ బషీర్ ఆధ్వర్యంలో కాశిబుగ్గ ప్రాంతంలో కేరళ వరద బాధితులకు విరాళాలు సేకరించారు. వరద బాధితులను ఆదుకునేందుకు సేకరించిన విరాళాల మొత్తాన్ని కేరళ సీఎం సహాయ నిధికి పంపిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మోసంగి వెంకటేశ్వర్లు, దామెర రమేష్, ఎండి అక్బర్ పాషా, మేకల లింగయ్య, గన్నేరు ప్రభాకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలి

- దళితులకు కేటాయించిన బడ్జెట్‌ను సమీక్షించాలి

- దళిత బహుజన సంఘాల నాయకులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు జనాభా ధమాషా ప్రకారం నిధులు కేటాయించాలని దళిత బహుజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఖిలా వరంగల్ పెట్రోల్ పంప్ వద్ద బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు నిధులు పెంచాలని డిమాండ్ చేస్తూ దళిత బహుజన నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్, డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రవి, బీడీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సంగి ఏలేందర్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉసిల్ల కుమార్‌లు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లను సవరించి ఎస్సీ ఎస్టీల జనాభా దామాషా ప్రకారం దళిత గిరిజనులకు బడ్జెట్‌లో నిధులు పెంచాలన్నారు. దేశంలో 20శాతం ఉన్న దళితులకు అరకొర నిధులు కేటాయించి సామాజిక న్యాయం సాధిస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో తెలపడం ఆయా వర్గాలను మోసం చేయడమే అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందపరిచిన విధంగా బడ్జెట్‌లో కేటాయింపులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇస్తామన్న రూ. 6లక్షలు సరిపోవని పెరిగిన ధరలకు అనుగుణంగా ఇంటి నిర్మాణానికి రూ. 10లక్షలు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో బీకేఎంయు వరంగల్ జిల్లా కార్యదర్శి అక్కపల్లి కుమార్, డీహెచ్‌పిఎస్, కేవీపీఎస్ నాయకులు రాచర్ల రాజేందర్, మంద నవీన్, నర్సింగ్, కిరణ్, ఆవుల ఉదయ్, మంద కష్ణ, దరిపెల్లి కుమార్, బస్కే శ్రీనివాస్, ఇమ్మడి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



ఘనపురం గ్రామంలో ఐటీడీఏ పీవో పర్యటన

పారిశుధ్య పనులు, దోమల నివారణ చర్యలకు ఆదేశం

నవతెలంగాణ-వాజేడు

మండలంలోని ఘనపురం కాలనీ గ్రామంలో గురువారం ఐటీడీఏ పీవో చిత్రమిశ్ర పర్యటించారు. విష జ్వరాలు విస్తరిస్తుండటంతో బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి జ్వర బాధితులతో మాట్లాడారు. గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడంతో గురువారం ఐటీడీఏ పీవో ఆ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ఇంటింటికి జ్వరాలు, కీళ్ల నొప్పులు, వాపులతో బాధపడుతున్న కుటుంబాలను పరిశీలించి, జ్వరాలకు సంబందించి ప్రస్తుత పరిస్థితుల గురించి వైద్యాధికారిని అడిగి తెలుకున్నారు. అనంతరం వైద్య, పంచాయతీ అధికారులను వ్యాధి నివారణకు సరైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇళ్లచుట్టూ నిలిచిన మురుగు నీటిని తొలగించాలని, దోమల నివారణ, పారిశుధ్య పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. అనంతరం ఘనపురం మండల పరిషత్ పాఠశాలలో సమస్యలను ప్రధానోపాధ్యాయులు పీవో దృష్టికి తీసుకురాగా స్పందించి పాఠశాలను, అసంపూర్తిగా వున్న టాయ్‌లెట్స్ పరిశీలించి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు.



వైద్య శిబిరాలు ఏర్పాటు

డాక్టర్ కొమరం మహేందర్, డాక్టర్ యోషిత ఆధ్వర్యంలో ఘనపురం కాలనీ, ప్రగళ్లపల్లి గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. వ్యాధిగ్రస్తుల రక్త నమూనాలు సేకరించారు. కుటుంబ సభ్యులు ఒకరి కొకరు భౌతిక దూరం పాటించాలని, మాస్కు ధరించుట, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శి కార్తీక్ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మిగులు ఉపాధ్యాయ ఖాళీలను ప్రకటించాలి

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలలో అన్ని పాఠశాలలో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ పోస్టుల జాబితాను వెంటనే బహిర్గతం చేయాలని, లిస్టులలో పోస్టుల వివరాలను బ్లాక్ చేయడం అవివేకమని టీఎస్ యూటీఎఫ్ ములుగు అధ్యక్షులు పొడెం సమ్మయ్య డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ పోస్టుల లిస్టును బయటకు చూపించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమశాఖ పరిధిలో ఉన్న స్కూల్ అసిస్టెంట్ పోస్టులన్నీ బదిలీ చేయకుండా కొన్ని పోస్టులు బ్లాక్ చేశారని ఆయన ఆరోపించారు. దీనివల్ల సీనియర్ ఉపాధ్యాయులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, ఎస్‌జీటీల నుంచి స్కూల్ అసిస్టెంట్‌లు, పదోన్నతుల కోసం తయారు సీనియార్టీ జాబితాను అర్డర్ ఆఫ్ సెలక్షన్ మెరిట్ ప్రకారం తయారు చేయాలన్నారు. పుట్టిన తేదీని కానీ డేట్ అఫ్ జాయినింగ్ గాని పరిగణలోకి తీసుకోకూడదన్నారు. బాలికల ఆశ్రమ పాఠశాలలో పోస్టులను మహిళా ఉపాధ్యాయులతోనే నింపిన తర్వాత మిగిలిన కాళీ పోస్టులను ఆర్డర్ ఆఫ్ మెరిట్ ప్రకారము జెంట్ ఉపాధ్యాయులతో నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొండ చెంచయ్య, ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మైపతి అరుణ్‌కుమార్, ఏటీఏ అధ్యక్షుడు ఈసం రమేష్, టీడబ్ల్యూటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొక్కెర రమేష్, ఉపాధ్యాయులు గడ్డం లక్ష్మీనారాయణ, కవిత, కిషన్ పాల్గొన్నారు.



నవతెలంగాణ

2

హనుమకొండ

శుక్రవారం ఆగస్టు 09, 2024 www.navatelangana.com

క్షేత్రస్థాయి సమస్యల పై అధ్యయనం చేయాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు

నవతెలంగాణ-ఎస్టీవోస్ కాలనీ



క్షేత్రస్థాయి సమస్యలపై అధ్యయనం చేయాలని సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ ప్రజాబహుల్య పార్టీగా తీర్చిదిద్దబడాలంటే క్షేత్రస్థాయి సమస్యలను అధ్యయనం చేయాలని, వచ్చిన సమస్యలను ఆందోళన పోరాటాలుగా మలచాలని, గురువారం దర్గా కాజీపేట లోని శ్రీ కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. చుక్కయ్య అధ్యక్షతన పోతినేని సుదర్శన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తమ దైనందిన జీవితంలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటిని సరైన దిశలో అడ్రస్ చేయాలని, అప్పుడే పార్టీ ప్రజలకు మరింత దగ్గర అవుతుందన్నారు. సమస్యలకు పరిష్కారం చెప్పగలిగేవి కమ్యూనిస్టు పార్టీలు ఎర్రజెండాలు మాత్రమేనన్నారు ఎర్రజెండా పార్టీగా సీపీఐ(ఎం)క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ఆందోళన పోరాటాలు నిర్వహించాలని పోతినేని సుదర్శన్ రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గుర్తించిన సమస్యలపై పరిష్కారమయ్యే వరకు పోరాడాలని, అందుకు ప్రభుత్వ అధికారులతో, ప్రజాప్రతినిధులతో అనేక దఫాల చర్చలు చేసి, ఆందోళన పోరాటాలకు ప్రజలను సంసిద్ధం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, జి ప్రభాకర్ రెడ్డి, పార్టీ, జిల్లా, మండల, శాఖా కార్యదర్శులు, ప్రజా సంఘాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కాజీపేటలో నాలుగు రోజులపాటు రాజకీయ తరగతులు, జిల్లా విస్తృత సమావేశాన్ని నిర్వహించినటువంటి కాజీపేట మండల కార్యకర్తలకు, ఈ సమావేశాలకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి జిల్లా విస్తృత సమావేశం ధన్యవాదాలు తెలియజేశారు.

మెడికవర్ హాస్పిటల్‌లో అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్స

ప్రాణాలను కాపాడిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



అత్యాధునిక సదుపాయాలు24/7 ఎమర్జెన్సీ వైద్య సేవలు అనుభవజ్ఞులైన డాక్టర్స్ వల్లనే 56 సంవత్సరాల మహిళకు వరంగల్ మెడికవర్ హాస్పిటల్ లో అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్స అన్యురిజం క్లిప్పింగ్, ఎక్సిసన్ వైద్యం చేసి రోగి ప్రాణాలను కాపాడటం జరిగిందని మెడికవర్ హాస్పిటల్స్ క్ల స్టర్ హెడ్ సిద్దారెడ్డి తెలిపారు. హంటర్ రోడ్డు లోని మెడికవర్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్లు మాట్లాడుతూ 66 సంవత్సరాల గల మహిళ తలనొప్పి రా వడంతో న్యూరో ఫిజీషియన్ దగ్గర చూపించుకోవడం జరిగిందని న్యూరో ఫిజీషియన్ ఆదేశాల మేరకు సిటి స్కాన్ చేసి సిటీ స్కాన్ లో మెదడు పొరలలో రక్తస్రావం ఏర్పడిందని తెలిపారు. తరువా త మెడికవర్ హాస్పిటల్ వరంగల్ ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ కి రావడం జరిగినదని డాక్టర్ ప్రియాంక న్యూరో ఫిజీషియన్, డాక్టర్ ప్రదీప్ రాజన్న, డాక్టర్ దీపక్ ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ ఆధ్వ ర్యంలో పేషంట్ కి సిటీ బ్రెయిన్ విత్ యాంజియోగ్రామ్ పరీక్ష చే యడం జరిగిందని తెలిపారు. స్కాన్లో కుడివైపు ముఖ్యమైన రక్త నాళానికి అన్యూరిజం ఉండడం గమనించడం జరిగినదన్నారు. డాక్టర్ టి.సంజయ్ న్యూరో సర్జన్, డాక్టర్ అవనీష్ అనస్తీసియా విభాగం ఆధ్వర్యంలో అన్యురిజం క్లిప్పింగ్ తొలగించడం జరిగినద ని, అన్యూరిజం తొలగించడం వరంగల్ నగరం లో మొట్టమొదటి సారిగా మెడికవర్ హాస్పిటల్లో చేయడం జరిగిందని,, శస్త్ర చికిత్సఅనంతరం ఆ మహిళ పూర్తిగా కోలుకొని మామూలు స్థితిలో మెడి కవర్ హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. అనంతరం పేషంట్ కుటుంబ సభ్యులు డాక్టర్ టి. సంజయ్ న్యూరో సర్జన్ కి వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈసమావేశంలో మెడికవర్ హాస్పి టల్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలోని సమస్యల పరిష్కారానికి కృషి..

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి

'నవతెలంగాణ' కథనానికి స్పందన..

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని నేరేడుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్మాణ దశలో నిలిచిపోయిన టాయిలెట్స్ ను భూపాలపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు వారం పది రోజుల్లో పూర్తి చేయిస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థులు నిరసన అనే కథనానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పందించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డిని పాఠశాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ మేరకు అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడారు. అతి త్వరలోనే ప్రాథమిక పాఠశాలలో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఆయన వెంట నాయకులు ఎండి వలి హైదర్, మోత్కూరి భాస్కర్, ఆకుతోట సమ్మిరెడ్డి, బోనపల్లి రఘుపతి రెడ్డి, రాజు, మల్లేష్ పాల్గొన్నారు.

భూకబ్జాకు పాల్పడిన ముగ్గురిపై కేసు నమోదు

ఫోర్జరీ కాగితాలు స్వాధీనం

ఇద్దరి అరెస్టు.. పరారీలో మరొకరు..

నవతెలంగాణ-హసన్‌పర్తి



దొంగ డాక్యుమెంట్లు సృష్టించి భూ కబ్జాకు పా ల్ప డిన ముగ్గురు నిం ది తులపై కేసు న మోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ జవ్వాజి సురేష్ తెలిపారు. ఇన్‌స్పెక్టర్ జవ్వాజి సురేష్ కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే హను మకొండ నక్క లగుట్టకు చెందిన ఎర్ర బోయిన లక్ష్మయ్యకు హస న్‌పర్తి మండలం ఎల్లాపూర్ రెవెన్యూ శివారు సర్వే నెం.75/సీ/1లో డాక్యుమెంట్ నెంబర్ 19572/2022 ప్రకారం 4-27 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిపై కన్నేసిన ముగ్గురు నిందితులు హనుమకొండ లష్కర్ సింగారం టీవీ టవర్‌కు చెందిన మండల సాయిరెడ్డి కుమారుడు ఆదిరెడ్డి, హనుమకొండ వడ్డేపల్లి కాపువాడకు చెందిన కాసర్ల రాజిరెడ్డి కుమారుడు దేవెందర్‌రెడ్డి, కాజీపేట మడికొండ మెట్టు రామన్న కాలనీకి చెందిన చిలువేరు సురెందర్‌లు ఎలాగైన ఈ భూమిని కబ్జా చేయాలని పన్నాగం పన్నారు. అనుకున్నదే తడువుగా ఎర్రబోయిన లక్ష్మయ్యకు చెందిన డాక్యు మెంట్లను ఫోర్జరీ ద్వారా దొంగ డాక్యుమెంట్లను సృష్టించి కబ్జా చేసేందుకు కుట్ర చేశారు. బాదితుడు ఎర్రబోయిన లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా నిజం రుజువుకావడంతో ముగ్గురు నిందితులైన మండల ఆదిరెడ్డి, కాసర్ల దేవెందర్‌రెడ్డి, చిలువేరు సురెందర్‌లపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. వారిలో ఆదిరెడ్డి, దేవెందర్‌రెడ్డిలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా పరారీలో ఉన్న చిలువేరు సురేందర్ అచూకి ప్రత్యేక పోలీసు బృందం గాలిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ జవ్వాజీ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూకబ్జాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని ఎక్కడో ఒక్క చిన్న తప్పు ద్వారా వారు చట్టానికి దొరకక తప్పదన్నారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూకబ్జాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు.

స్వచ్ఛదనం-పచ్చ దనంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు

నవతెలంగాణ-సుబేదారి



స్వచ్ఛ దనం- పచ్చ దనంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు పిలుపునిచ్చారు. గురువారం న్యూ శాయంపేట హంటర్ రోడ్ హనుమకొండ 31 డివిజన్ లో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా డివిజన్ దుర్గాదేవి కాలనీలో డ్రైనేజీ లో చెత్తాచెదారం తీపించి పిచ్చి మొక్కలను తొలగించారు. పేరుకుపోయిన మురికి నీరు వల్ల ఎలాంటి వ్యాధులు రాకుండా దోమల నివారణకు రసాయనాలు చల్లి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కార్పొరేటర్ మామిండ్ల రాజు అన్నారు.ఈకార్యక్రమంలో స్వచ్ఛదనం- పచ్చదనం డివిజన్ ఆఫీసర్ డీఈ రాజ్ కుమార్, వార్డు ఆఫీసర్ లోకనాథం, ఆర్పీలు అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

అర్హులైన రైతులు ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందాలి..



దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.రెండు లక్షల రుణమాఫీ

రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ పాలన

రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్..

నవతెలంగాణ-ఎల్కతుర్తి..

అర్హులైన రైతులు ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకొని లబ్ధి పొందాలని, రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం ఎల్కతుర్తి మండలాలలో వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని, వాటిపై రైతులు అవగాహన పొంది వాటి ద్వారా లబ్ధి పొందాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.రెండు లక్షల రుణమాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం రైతు పక్షపాతి అని నిరూపించుకున్నామన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. కుల వృత్తులను చేయడానికి యువత భయపడుతుంది కానీ, కులవృత్తులతో గౌరవం పొందవచ్చన్నారు. వ్యవసాయం చేసే వారికి కూడా మంచి గౌరవం ఉంటుందని, ఎప్పుడూ ఒకే పంటలు కాకుండా పంట మార్పిడి చేస్తూ, ఆయిల్ ఫామ్, మలబార్ పంట లాంటి పంటలతో రైతులు అధిక లాభాలు పొందాలని సూచించారు. ఉపాధి హామీ ద్వారా వ్యవసాయం భూములలో చెట్ల పొదలు ఉన్న, భూమి ఎత్తు వంపులు ఉన్న, వ్యవసాయ బావుల వద్దకు రైతుల సమ్మతితో దారి ఏర్పాటు లాంటి కార్యక్రమాలను చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సుంకిశాల రిటేయినింగ్ వాల్ డ్యామేజీకి గత ప్రభుత్వమే కారణం

నాగార్జునసాగర్ జలాశయం డెడ్‌స్టోరేజీ ఆధారంగా హైదరాబాద్‌కు కృష్ణాజలాల తరలింపు కోసం చేపట్టిన సుంకిశాల పథకంలో భాగంగా సొరంగాల్లోకి సాగర్ జలాలు రాకుండా ఉండేందుకు రక్షణగా నిర్మించిన కాంక్రీట్ గోడ (రిటెయినింగ్ వాల్) డ్యామేజీకి గత ప్రభుత్వమే కారణమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎల్కతుర్తి లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలోనే గోడ డిజైన్, ప్లాన్ నిర్మాణం జరిగిందని, అప్పటి లోపభూయిష్ట విధానాలతోనే గోడ కూలిందని తెలిపారు. గేట్లు ఏర్పాటు చేసే సమయంలో నాగార్జున సాగర్ వరద రావడం వలన గోడ కూలిందని, దాదాపు రూ.15 కోట్ల నష్టం వాటిల్లిందని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని చెప్పారు. ఈఘటనపై ప్రభుత్వం విచారణకు ఆదేశించినట్లు వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మాదిరిగా సాంకేతికమైన సలహాలు, సూచనలు లేకుండా చేసినట్లు ఈ గోడ కూలిపోయిన ఘటనకు బీఆర్ఎస్ దే బాధ్యతన్నారు. ఎంక్వయిరీ కమిటీ నివేదిక వచ్చిన తరువాత బాధ్యులపై చర్యలు తీసుంటామని స్పష్టం చేశారు. ప్రజా పాలన వచ్చిన తరువాత రాష్ట్ర ప్రయోజనాల కోసం సీఎం రేవంత్ రెడ్డి విదేశాలకు వెళ్లారని, ఆకార్యక్రమాలను అభాసుపాలు చేయడానికి గత ముఖ్యమంత్రి కేసీఆర్, నాయకులు అవహేళన చేయడం బాధాకరమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు అధికారులతో ముఖ్యమంత్రి పర్యటిస్తున్నారని చెప్పారు. పర్యటనను కుటుంబ పర్యటనగా తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ప్రభుత్వం లో వాళ్లు పనులు చేయలేదని, తెలంగాణ ఆగం కావాలని, అప్పుల ఊబిలో కూరుకుపోవాలని కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.

ప్రజల అభీష్టం మేరకే అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తాం..

సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-ధర్మసాగర్



ప్రజల అభీష్టం మేరకే అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తామని మాజీ డిప్యూటి సీఎం, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వన మహోత్సవంలో భాగంగా కార్యాలయంలో మొక్కలు నాటారు.అనంతరం ధర్మసాగర్ మండలానికి చెందిన 107 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్దిదారులకు రూ.30లక్షల 60 వేల 500 విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపడతామని, అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ నినాదమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. వ్యవసాయం దండగ కాదు, పండుగ అని రాష్ట్ర ప్రభుత్వం నిరూపిస్తున్నదని వెల్లడించారు తెలిపారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన కొనసాగుతున్నదన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడ లేని విధంగా రూ.2లక్షల లోపు రైతు రుణ మాఫీ జరుగబోతుందని తెలిపారు.తెలంగాణలో రూ.31 వేల కోట్ల రైతు రుణమాఫీ దేశచరిత్రలోనే రికార్డు అని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రం కూడా ఇంతవరకు ఇన్ని వేల కోట్ల రూపాయలకు రైతుల కోసం కేటాయించలేదన్నారు. ఇది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే సాధ్యం అయిందన్నారు. వచ్చే నెలలో ఎకరానికి రూ.7,500 చొప్పున రైతు భరోసా అందజేయబోతున్నామన్నారు. నియోజకవర్గ సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి పనులను చేపడుతూ అర్హులందరికీ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్‌కుమార్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ యాద కుమార్, మాజీ ఎంపీటీసీ రోండి రాజు యాదవ్, మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్, నాయకులు బొడ్డు కుమార్, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీచేసిన ఎమ్మెల్యే కడియం

వేలేరు:

మండల కేంద్రం వేలేరులోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని 9 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు 35 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 35 సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా రూ.10 లక్షల 40 వేల 5 వందల చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, మండల అధికారులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మండల స్థాయి మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతలను విస్మరించరాదు..



అభివృద్ధి పనుల సమీక్షలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

నవతెలంగాణ-పరకాల

నియోజకవర్గ ప్రజా అభివృద్ధిలో ప్రభుత్వ అధికారులు బాధ్యతలను విస్మరించరాదని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ నియోజకవర్గ అన్ని మండలాల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి పనులపై గ్రామాల్లో ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించి ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారం కొరకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయిస్తానన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తిచేసేలా అభివృద్ధి పనులను ప్రణాళిక బద్ధంగా రూపొందించి పనులను చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న రహదారులు , మంచినీటి పైపులైను ఏర్పాటు చేయాలని గ్రామాల్లో కొత్తగా ప్రతిపాదించిన పనుల నిర్మాణాలకు అందుబాటులో ఉండే విధంగా వ్యయాన్ని సిద్ధం చేయాలన్నారు. పట్టణ, మండల, గ్రామాల్లో పనులు చేపడుతున్న సమయంలో ప్రజలకు ఎలాంటి అంతరాయం కలిగించకుండా పనులను చేయాలని, విధిగా ప్రతి అధికారి బాధ్యతతో ప్రజల అభివృద్ధి పనులను మరవకుండా విధులు నిర్వర్తించాలని, ప్రజలు ప్రజాప్రతినిధులతో సమన్వయంతో ఉన్నప్పుడే అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులను హెచ్‌ఎంలు సర్టిఫై చేయాలి: కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-సుబేదారి



అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని వాటిని హెచ్‌ఎంలు సర్టిఫై చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పనులు పూర్తయిన వాటిని గుర్తించి ఎంబి లో నమోదు చేయించాలన్నారు. ఏమైనా పాఠశాలలో పనులు మిగిలి ఉంటే వాటికి త్వరగా అంచనాలు తయారు చేసి సంబంధిత అధికారులకు సమర్పించాలన్నారు. మంజూరైన పనులను త్వరగా ప్రారంభించేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆప్‌లో మంజూరైన ఎలక్ట్రిసిటీ, మైనర్ రిపేర్లు, త్రాగునీరు, టాయిలెట్లు మొదలైన పనులను వేగవంతంగా పూర్తి చేయించాలని అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత, డిఆర్డిఏ పిడి నాగ పద్మజ, డీఈవో అబ్దుల్ హై, సిపీఓ సత్యనారాయణరెడ్డి ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదు: కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-ధర్మసాగర్



ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదని, జ్వరం, జలుబు, దగ్గు వంటి లక్షణాలు అనిపించిన వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి పరీక్షలు చేయించు కోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. గురువారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం 4వ రోజు కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ధర్మసాగర్ మండలంలోని కరుణాపురం, పెద్దపెండ్యాల ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను స్వచ్ఛదనం-పచ్చదనం ప్రత్యేక అధికారి హరితతో కలిసి సందర్శించారు. పెద్ద పెండ్యాల లో నిర్వహించిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వాటి నుండి రక్షించేందుకు ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంటింటి ఫివర్ సర్వే నిర్వహించడం జరుగుతుందని ఆశా, అంగన్‌వాడీ, ఏ.ఎన్ఎమ్‌లు ఈ ఫివర్ సర్వేలో ఉంటారని తమ ఇంటికి వచ్చిన వారికి మీకు వున్న లక్షణాలు తెలపాలని వెంటనే ర్యాపిడ్ టెస్ట్ చేసి వైద్యం అందించడం జరుగుతుందన్నారు. నిర్ధారణ అయినట్లయితే దగ్గరలో ఉన్న పల్లె దవఖానా, పీహెచ్‌సీ సబ్ సెంటర్లలో వ్యాధి ఎలీసా నిర్ధారణ పరీక్షలు చేసి తగిన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. వారంలో ప్రతి శుక్రవారం రోజున "ఫ్రైడే %-% డ్రై డే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం చివరి రోజున శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలను భాగస్వామం చేసి ప్రతి ఇంట్లో, ఇంటి పరిసరాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రెండు గ్రామాల్లో ప్రజలు అంగన్ వాడీ కేంద్రాల మరమ్మత్తులు చేపట్టాల్సిందిగా చేసిన విజ్ఞాపనను తగిన చర్యల కై కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు చేసిన ప్రతిపాదనలను ఆయా మండల అభివృద్ధి అధికారులు, ప్రత్యేక అధికారులు ప్రతిపాదించిన పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలన్నారు. నిధుల ఆవశ్యకతకు ప్రాతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పచ్చదనం పెంపొందించేందుకు 17 లక్షల మొక్కలు నాటే లక్ష్యంగా నిర్ధారించడం జరిగిందని ప్రతి ఇంటిలో ఆరు మొక్కలు నాటేందుకు పంపిణీకి ఏర్పాట్లు చేయడం జరిగుతుందని, పంచాయితీల్లో రహదారుల వెంట మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నేడు జరగబోయే డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని మీరు మీ పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమ ప్రత్యేక అధికారి హరిత డీఆర్‌డీవో పీడీ నాగపద్మజ జడ్పీ సిఈఓ విద్యాలత, డీడబ్ల్యూవో స్థానిక వైద్యాధికారి గోపీనాథ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆవిష్కర్తలను చైతన్యవంతులను చేసేందుకే ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా ఆవిష్కర్తలను చైతన్యవంతులను చేసేందుకే ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం అని ఇండస్ట్రీస్ జీఎం నవీన్ కుమార్ అన్నారు. టీఎస్ఐసీ ఆధ్వర్యంలో అందులో భాగంగానే వాక్ ఫర్ ఇన్నోవేషన్ కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమాన్ని సింగారం కిరణ్ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్, శ్రీనివాస స్వామి, స్పోర్ట్స్ కోచ్ శ్రీమన్నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి

నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే రేవూరి

నవతెలంగాణ-ఆత్మకూరు:



ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరుమాండ్ల ఆనందం గురువారం సాయంత్రం అనారోగ్యం తో మరణించారు. విషయం తెలుసుకున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆనందం భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడోద్దు ఎల్లవేళలా అండగా ఉంటానని, అనందం కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, ఎస్సీ సెల్ విభాగ అధ్యక్షులు పెరుమాండ్ల రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అలువాల రవి, బరుపట్ల కిరీటి, నత్తి కోర్నిల్, మాజీ సర్పంచ్ నాగెల్లి సామేల్, బరుపట్ల అయోధ్య, వడ్డేపల్లి ప్రసాద్, ఎండి ఖాజా తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

నవతెలంగాణ -కమలాపూర్:



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఎంపీ డీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి కొన్ని నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు తులం బంగారం ఇవ్వడం లేదని మండిపడ్డారు. తతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద బిడ్డల పెళ్లిల కోసం ఉన్నతంగా ఆలోచించి మహోత్తరమైన కల్యాణ లక్ష్మి అనే పథకాన్ని తీసుకువచ్చారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. కళ్యాణ లక్ష్మి ద్వారా ఎంతోమంది పేద కుటు ంబాలకు ఆర్థికంగా కొంత ఉపశ మనం ఉంటుందన్నారు. కాం గ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారంటీలలో భాగంగా కళ్యాణ్ లక్ష్మీ పథకం కింద రూ.లక్ష 116 లతోపాటు తులం బంగారం ఇస్తానని చెప్పారని వెంటనే దానిని లబ్ధిదారులందరికి అందించాలన్నారు.ఈకార్యక్ర మంలో తహసీల్దార్ సురేష్, ఎంపీడీవో బాబు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నవ్య తెలుగు దినపత్రిక
3
జయశంకర్ భూపాలపల్లి
శుక్రవారం ఆగస్టు 09, 2024
www.navatelangana.com

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

ర్యాగింగ్‌కు పాల్పడి విద్యార్థులు బంగారు జీవితాన్ని నాశనం చేసు కోవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురు వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ర్యాగింగ్ చేయడం నేరమని, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ తేడా లేకుండా స్నేహపూర్వకంగా కలిసి మెలిసి విద్యనభ్యసించాలని సూచించారు. వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100కు తెలియజేసి పోలీసు సహాయం పొందాలని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైందని అన్ని విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని అన్నారు. యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను గమనించాలని తెలిపారు. భవిష్యత్ నిర్మాణం కోసం కళాశాలను వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

ఎంపీడీవో భాస్కర్

నవతెలంగాణ-గణపురం

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీఓ భాస్కర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మొక్కలు నాటారు. అలాగే స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా కొత్తపల్లి గ్రామంలో పిచ్చి చెట్లు, గడ్డిని తొలగించి శుభ్రం చేయించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం 9వ తేదీన ముగుస్తుందని, అయినప్పటికీ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి విజేందర్, ఇన్‌చార్జి ఏపీవో రాజు, టీఏ శ్రావణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

'గర్భిణులు జాగ్రత్తలు తీసుకోవాలి'

నవతెలంగాణ-గణపురం

గర్భిణీ స్త్రీలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని పీఏ ఎంహెచ్ఎస్ డాక్టర్ శ్రీదేవి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు సూచనలు ఇచ్చారు. గర్భిణీ సమయంలో వాళ్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. గర్భిణీలకు బాలింతలకు అరటిపళ్ళు అందించారు. అనంతరం బుద్దారంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును సందర్శించి గ్రామస్థులతో పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, హెల్త్ సూపర్వైజర్ రాజేశ్వరి హెల్త్ అసిస్టెంట్ వేణు, సుజాత ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రమాణ స్వీకార మహోత్సవ ఆహ్వానం



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో నేడు భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయితే ప్రకాష్ రెడ్డి పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-గణపురం

చిన్ననాటి నుండి తమతో చదువుకొని అనారోగ్యంతో అకాల మతి చెందిన స్నేహితునికి 1989-90 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆర్థిక చేయూతనందించారు. గణపురం మండల కేంద్రానికి చెందిన సంగెపు గోపి గతవారం అకాల మతి చెందగా ఆయన కుటుంబ పరిస్థితిని తెలుసుకొని పూర్వ విద్యార్థులందరూ వాట్సాప్ గ్రూప్ ద్వారా 1989-90 ఎ, బి, సి సెక్షన్ లకు చెందిన పదవ తరగతి విద్యార్థులందరూ రూ.30 వేలు మృతి చెందిన గోపి కుమార్తె సంగెపు హేమకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



ఏజీపీ ఇందారపు శివకుమార్‌కు సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇటీవల భూపాలపల్లి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమితులైన మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన ఇందారపు శివకుమార్‌ను గురువారం భూపాలపల్లి న్యాయవాదులు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ నిజాయితీ నిబద్ధత కలిగిన వ్యక్తిగా న్యాయవాద వృత్తిలో ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. చిన్న వయసులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా ఎన్నికవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ అందరితో కలుపుగోలుగా ఉంటానని తనపై నమ్మకంగా బాధ్యతను అప్పగించిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

విలేజ్ బస్ ఆఫీసర్ చంద్రమౌళికి సన్మానం



నవతెలంగాణ-మహదేవపూర్

జులైలో పౌర్ణమి సందర్భంగా అరుణాచలంగిరి ప్రదక్షిణకు టీజీఎస్ ఆర్‌టిసి ప్రత్యేక టూర్ ప్యాకేజీ ప్రవేశపెట్టిన విషయం విధితమే. ఈ యాత్రకు మహదేవపూర్ మండలానికి చెందిన విలేజి బస్సు ఆఫీసర్ వేలుపుల చంద్రమౌళి టికెట్లను బుకింగ్ చేసుకుని విజయవంతంగా యా తర పూర్తి చేసుకున్నాడు. గురువారం ఆర్‌టిసి రీజినల్ మేనేజర్ సుచరిత, కరీంనగర్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ భూపతి రెడ్డి చేతుల మీదుగా కరీంనగర్ ఆర్‌టిసి కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన విలేజ్ బస్సు ఆఫీసర్ల సమావేశంలో ఆయనను అభినందించి సత్కరించారు.

టీటీడీలో గౌరీ నందన భజన మండలి

నవ తెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన గౌరీ నందన భజన మండలి సభ్యులు గురువారం (టీటీడీ)తిరుమల తిరుపతి దేవస్థానానికి చేరుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ ఆదేశాల మేరకు భజన మండలి సభ్యులు ఉచితంగా తిరుమల తిరుపతి వెళ్లి భజన కార్యక్రమం చేయనున్నట్లు జయశంకర్ జిల్లా భజన కళాకారుల సంఘం అధ్యక్షులు. జెట్టి కనకరాజు, దేవునూరి, రాజన్న, చిట్టీ, శంకర్, ఎంజల రాములు, పేర్ల, విజేందర్, సాంబ మూర్తి, తిరుపతి, శ్రీను, సుధాకర్, ప్రశాంత్, హేమంత్, రమేష్ తెలిపారు.

ప్రజా సేవకుడు శ్రీనివాస్ పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన తుంగల మణికంఠ అనారోగ్యంతో భూపాలపల్లి వంద పడుకల హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. గురువారం మహదేవపూర్ మాజీ తాజా జెడ్పీటీసీ భర్త గుడాల శ్రీనివాస్ సామాజిక ప్రజాసేవకుడు వారిని కలిసి డాక్టర్‌తో వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

పల్లె దవాఖానా ప్రారంభం ... పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని బొబ్బిలంపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ నిధులతో నిర్మించిన పల్లె దవాఖానను గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ నరేష్ , ఎంపీడీఓ భాస్కర్, డీఎంహెచ్ఓ మధుసూదన్, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ గౌతమ్, పంచాయతీ కార్యదర్శి హరిచంద్ర రెడ్డి, వైద్యాధికారులు స్వాతి, మోహన్, ఏఎన్ఎం సుజాత, సొసైటీ వైస్ చైర్మన్ కావటి రవీందర్, నాయకులు కొత్త వెంకన్నలక్కం రాములు,సూరినేని సంపత్ రావు, పిన్నింటి మాధవరావు, పైడిపల్లి రమేష్,పొనగంటి మలహాల్ రావు జంగిలి సుధాకర్,చిలువేరు తిరుపతి, స్వామి, నేరెళ్ల చిన్ని, జగన్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అధికారం శాశ్వతం కాదు ప్రజా సేవేముఖ్యం : ఎమ్మెల్యే జీఎస్సార్

- మార్కెట్ నూతన కమిటీకి సూచనలు

నవతెలంగాణ-చిట్యాల

అధికారం శాశ్వతం కాదు... ప్రజాసవే ముఖ్యం అని మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం చిట్యాల మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పాలకవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుట్లా తిరుపతి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సత్యనారాయణరావు రాష్ట్ర ట్రేడ్ యూనియన్ చైర్మెన్ అయితే ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అనుచిత స్థానం కల్పిస్తూ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించేంత వరకు కృషి చేస్తానని అన్నారు. గత ప్రభుత్వ అనాలోచిత పాలనతో రాష్ట్రం అప్పుల పాలైందని, రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలుపరుస్తున్నామని అన్నారు. దేశ నేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. భూపాలపల్లి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రజలను మోసం చేసి మోసపూరిత కార్యక్రమాలకు ఎవరు పాల్పడ్డా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం రైతుల పక్షాన నిలబడి రైతు సంక్షేమం కోసం పనిచేస్తూ రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి అందుబాటులో ఉండాలన్నారు. చిట్యాల, మొగుళ్ళపల్లి, టేకుమట్ల మండలాల వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు. చైర్మన్ పాలకవర్గం కోసం అతి త్వరలో కోటి రూపాయలు మంజూరు చేసి నూతన భవనాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.



అనంతరం మండల కేంద్రంలో నూతనంగా రూ.20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన ప్రారంభించారు. దవాఖాన ఆవరణలో మొక్కలు నాటి రక్షించాలన్నరు. పేద ప్రజల సౌకర్యార్థం నిర్మించిన పల్లె దవాఖానా.. ప్రజలకు ఉప యోగపడాలని అన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాదర్ల అశోక్, రాష్ట్ర నాయకులు రామ్ నర్సింహారెడ్డి, సంపత్ రావు, రమేష్ అప్పం కిషన్ నాయకులు మధు వంశీ మాజీ జెడ్పిటిసిలు సమ్మయ్య కాట్రేవుల సాయిలు, అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య టౌన్ అధ్యక్షుడు మురళి లక్ష్మణ్‌గౌడ్, బుర్ర శ్రీనివాస్, గంగాధర రవీందర్, కామెడీ రత్నాకర్ రెడ్డి, ఎండీ రాజ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా నిలబడతా...

వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి



నవతెలంగాణ-చిట్యాల

రైతులకు అండగా నిలబడతా మార్కెట్ అభివద్ధి కోసం అన్ని విధాలా కషి చేస్తానని నూతనంగా ఎన్నికైన చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెట్ అభివద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని రైతుల పక్షాన నిలబడి రైతులకు అన్ని విధాల ఆదుకుంటానని అన్నారు. గత 15 ఏళ్ల నుండి గండ్ర సత్తన్న వెంబడి ఉంటూ ఇలాంటి పదవులకు ఆశించకుండా తమను గుర్తించి మార్కెట్ చైర్మన్ పదవి కట్టబెట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవరు అదే పడద్దని పార్టీని కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సముచిత స్థానం కల్పిస్తారని అన్నారు. తనపై నమ్మకంతో తనకు పదవి కల్పించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

గుత్తేదారు నిర్లక్ష్యం... ప్రయాణానికి ఆటంకం

- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కాటారం-మంథని ప్రధాన రహదారిలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న ప్రదేశంలో పనులు చేపట్టిన గుత్తేదారు పనుల్లో వేగం పెంచకుండా నాణ్యత లోపంతో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రోడ్డంతా బురదమయంగా మారింది. దీంతో గతంలో బస్సుయాత్ర చేపట్టిన సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకుల బస్సు బురదలో ఇరుక్కుపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున లారీలు బస్సులు దిగబడిపోవడంతో కొన్ని గంటల పాటు రెండువైపులా వాహనాలు రాకపోకలు నిలిచి పోయాయి. రోడ్డు నిర్మాణ పనులు రూ. 40 కోట్ల వ్యయంతో కాటారం మార్కెట్ కమిటీ ముందు నుంచి ధన్వాడ వైపు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. రోడ్డుకు ఒక పక్క పెద్ద ఎత్తున కంధకం



తీసి ఉండడం మరోపక్క మెటల్ గ్రావెల్ పనులు జరుగుతుండగా భారీ వర్షాలకు మీరు నిలిచిపోయి అందులోనే వాహనాలు దిగబడుతున్నాయి. రెండు వారాలుగా వర్షాలు పడుతుండడంతో ప్రయాణం వాహనాలకు సంకటంగా మారింది.నిత్యం బొగ్గు,7 ఇసుక లారీలు ఇదే దారి గుండా ప్రయాణిస్తుంటాయి. లారీలతో ఈ రహదారి ఎప్పుడు బిజీగా ఉంటుంది. రోడ్డు విస్తరణ పనులు ఆలస్యంగా మొదలు పెట్టడం, వర్షాల కారణంగా పనులు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటోల ప్రయాణానికి ఇబ్బందులు వర్ణనాతీతం. ఎండ కొడితే వాహనాల రాకపోకలతో దుమ్ము దూళి అనేకంగా ఉంటుంది. వర్షం పడితే బురదగా మారుతుంది. ఈ రహదారిపై ప్రయాణం నరకానికి నవాళ్లగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఉదయం వాహనాల రాకపోకలను క్లియర్ చేసేందుకు ఆర్‌అండ్‌బి రోడ్డు కాంట్రాక్టర్ కొంతమేర శ్రమించి జేసీబీల సహాయంతో వాహన దిగబడ్డ వాహనాలను ముందుకు నడిపించారు. వాహనాలు దిగబడితే కొన్ని గంటలపాటు రాకపోకలు నిలిచిపోతున్నాయి. రోడ్డు విస్తరణ పనుల్లో మెటల్ ఎక్కువగా వేసి వాహనాలు దిగబడకుండా ప్రయాణం సులువుగా జరిగేందుకు ఆర్‌అండ్‌బి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.



గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె

నవతెలంగాణ-మహదేవపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ గురువారం తెలంగాణ గ్రామ పంచాయతీ, వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో, అన్ని గ్రామ గ్రామపంచాయతీల కార్యాలయాల ముందు గురువారం యూనియన్ మండల అధ్యక్షులు కేసర్ సింగ్ ఆధ్వర్యంలో ఒకరోజు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలని, బిల్ కలెక్టర్లు కారోబార్‌లను అసిస్టెంట్ కార్యదర్శులుగా నియమించాలని కోరారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక గ్రాంటు ఏర్పాటు చేసి పీఆర్సీ అమలు చేయాలని, వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు రాజమౌళి, డివిజన్ అధ్యక్షులు కుమ్మరి రాజబాబు, కారోబార్లు రవీందర్‌రెడ్డి, సూరారం, అన్నారం మహదేవపూర్, అంబటిపెల్లి, కుదురుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సమ్మె నిర్వహించారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం' పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- విధుల పట్ల అలసత్వం వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్‌రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నవీన్‌పై ఆగ్రహం

నవతెలంగాణ-భూపాలపల్లి

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.గురువారం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బంది, ఉద్యోగులు, పారిశుధ్య నిర్వహణ, స్వచ్ఛ ఆటోల పని తీరు, స్వచ్ఛ ఆటోలకు జి.పి.ఎస్ ఏర్పాటు, ఇంటిపన్నుల వసూలు, బకాయిలు, మున్సిపాల్టీ నిధులు ఆదాయ, వ్యయ తదితర వివరాలను మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం, పారిశుధ్య నిర్వహణ, స్వచ్ఛ ఆటోల నిర్వహణ, స్వీపింగ్ యంత్రం వినియోగం, స్వచ్ఛ వాహనాలకు జీపీఎస్ ఏర్పాటులో అలసత్వం వహిస్తున్నారని మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ నవీన్ పై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రోజూ ఉదయాన్నే పట్టణంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని, పారిశుధ్య సిబ్బందిని వార్డుల వారిగా విభజించాలని, స్వీపింగ్ యంత్రాన్ని వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. ఇంటింటి నుండి వ్యర్థాలు సేకరణకు వినియోగిస్తున్న స్వచ్ఛ వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హరిత హారం నిధులతో ప్లాంటేషన్, స్వచ్ఛ భారత్ నిధులతో పారిశుధ్య పనులు చేపట్టాలని అన్నారు. పట్టణంలో వ్యర్థాలు తొలగించి పరిశుభ్రంగా చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధి హనుమాన్‌నగర్‌లో ఏర్పాటు చేసిన యానిమల్ భర్త్ కంట్రోల్ యూనిట్‌ను తనిఖీ చేసి కుక్కల వృద్ధి నియంత్రణకు జరిపే అపరేషన్లలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఖాళీ ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటాలని తెలిపారు. 3వ వార్డు సిఆర్‌నగర్ కాలనిలో పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించి 3వ తరగతి విద్యార్థులతో కొద్ది సేపు ముచ్చటించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, మెరుగైన విద్య అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ రావు, పశుసంవర్ధకశాఖ అధికారి గోపాల కృష్ణమూర్తి, టిపిఓ సునీల్, మున్సిపల్ ఇంజనీర్ పి మానస, మేనేజర్ భాస్కర్, శానిటరీ ఇన్స్పెక్టర్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.



సీఆర్పీఎఫ్ బెటాలియన్ల సేవకు సలాం



నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కాటారం మండలంలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలోని ఫంక్షన్ హాల్‌లో జరిగిన 58 సీఆర్పీఎఫ్ బెటాలియన్ నిర్వహించిన సేవ వేడుకలో ఎర్రగుంట పల్లె గ్రామానికి చెందిన గోనె బవ్యకు సైకిల్, ఎర్రగుంటపల్లి అంగన్వాడి సెంటర్‌కు 500 లీటర్ల వాటర్ ట్యాంక్, పైడాకుల సురేష్ వాళ్ళ భార్యకు కుట్టు మిషన్ ఉచితంగా అందజేసి సలాం అనిపించుకున్నారు. సిఆర్పిఎఫ్ బెటాలియన్ చేస్తున్న సేవలకు ప్రజలెంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ బెటాలియన్ వారు, ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన యూత్ సభ్యులు శ్రీరాముల రజనీకాంత్, మనం రాజబాబు, రామిళ్ళ కిరణ్, గుర్రాల సంతోష్, బహుమతులు ప్రధానం చేసిన సీఆర్పీఎప్ పాల్గొన్నారు

కొనసాగుతున్న 'స్వచ్ఛదనం-పచ్చదనం'







నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్వచ్ఛ దనం-పచ్చదనం' కార్యక్రమాలు మహదేవపూర్ మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామపంచాయతీల్లో కొనసాగుతున్నాయి. మహదేవపూర్ మండల కేంద్రంలో మండల స్పెషల్ అధికారి వీం భద్రయ్య, సూరారం, బెగుళూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ప్రసాద్, అంబటి పల్లి పెద్దంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఈ సమ్మయ్య, రాపల్లి కోట ఎనక పెళ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధి కారులు రవికుమార్, ఎలికేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, బొమ్మపూర్ బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారి డిటి కృష్ణ, కుదురుపల్లి ఎడపల్లి గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారి రవీందర్, కాలేశ్వరం గ్రామపంచా యతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి తాసిల్దార్ రాథోడ్, అన్నారం సెంటర్ పెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఎం ప్రభావతి మదనపల్లి, పలుగుల గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి శిరీష్ పాల్గొన్నారు

కాళేశ్వరం పీహెచ్‌సీ పరిధిలో...

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి అన్ని గ్రామాలలో గురువారం డ్రై డే నిర్వహించి, లార్వా నిర్మూలనలో తిమోపాస్ ఉపయోగగించినట్లు డాక్టర్ సుస్మిత తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహనా కలిపించి ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డాక్టర్ రమ్య, పీహెచ్ఎన్ నీరజ, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, స్టాఫ్ నర్స్ కీర్తి, స్వరూప ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఏఎన్ఎం రాజమని, అంగన్‌వాడీ టీచర్ జగదీశ్వరి, ఆశ వర్కర్ శ్రీలత, సుశీల తదితరులు పాల్గొన్నారు.

అంబటిపల్లి పీహెచ్‌సీ పరిధిలో...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ చల్ల మధుసూదన్ ఆదేశాల మేరకు గురువారం అంబటి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి మహాదేవపూర్ పలిమెల మండలాల వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమం చేపట్టారు. అంబటిపల్లి గ్రామంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు సందర్శించి పరిశుభ్రతను పరిశీలించి గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేపట్టారు. అంబటిపల్లి గ్రామ జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సోనాజి అవగాహన కల్పించారు. అంతకు ముందు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని, అంగన్‌వాడీ సెంటర్‌ను ఎంపీడీవో పరిశీలించారు. డాక్టర్లు విజయకుమార్, సూపర్వైజర్ మసకలి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, అంగన్‌వాడీ టీచర్లు శ్రీకళ, విజయ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం : సీఐటీయూ



నవతెలంగాణ-గణపురం

గంజాయికి,డ్రగ్స్ కి బానిసలై విద్యార్థులు యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలిద్దామని సీఐటీయూ నాయ కులు బంధు క్రాంతి, కేవీపీఎస్ నాయకులు దేవేందర్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకుడు శ్రీకాంత్ పిలుపునిచ్చారు. డీవైఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ అధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా జరిగే పాదయాత్ర గురువారం గణపురం మండలం చేరుకుంది. చిట్యాలలో ప్రారంభమైన.పాదయాత్ర మైలారం. గాంధీనగర్ బుర్రకాయలనుగూడెం మీదుగా గణపురం చేరుకుంది. గణపురంలో భోజనం అనంతరం కొంత విశ్రాంతి తీసుకొని ధర్మారావుపేట, బసవరాజుపల్లి, నుండి చెల్పూర్‌కు చేరుకుంది. రాత్రి అక్కడే బస చేశారు. యువత చెడు దారి పట్టకుండా వారి తల్లిదండ్రులు వారి పిల్లలపై కన్నేయాలని తెలిపారు ఎవరు గంజాయి అమ్మినా, తాగిన పోలీసులకు సమాచారం అందించాలన్నారు మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభు త్వం కఠిన చట్టాలను అమలు చేయాలన్నారు. మత్తు లేని సమాజ నిర్మాణానికై డివైఎఫ్ఐ బాధ్యత తీసుకుందని, అందుకే పాదయాత్రలు, అవగాహన సదస్సులు,ర్యాలీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ పాదయాత్ర 6 రోజులు 120 కిలోమీటర్లు 35 గ్రామాల నుండి ఆగష్టు13న కాటారంలో ముగుస్తుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకై జరిగే ఈ పాదయాత్ర లో యువత విద్యార్థులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకురాలు కవిత,మండల నాయకులు రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.



అస్థిర రాజకీయ పరిస్థితుల్లోనే కమ్యూనిస్టు పార్టీ పెరుగుదలకు అవకాశం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్ళ పల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-జనగామ

దేశంలో బూర్జువ పార్టీలు అవలంభిస్తున్న అస్థిర రాజకీయ పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీలు పెరుగుదలకు మంచి అవకాశాలు ఉన్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో లోని సీపీఐ జిల్లా కార్యాల యంలో పార్టీ జనగామ జిల్లా నిర్మాణ విస్తృత సమావేశం సిహెచ్. రాజారెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీనివాసరావు మాట్లాడారు. దేశంలో బూర్జువవా పార్టీలు దేశ సంపద ప్రజల ఆస్తిని దోచుకుంటున్నారన్నారు. వారు దోచుకోగా మిగిలిన ఆస్తిని తనకు అనుకూల సంపన్న శతకోటీశ్వరులైన కార్పొరేషన్ శక్తులకు బ్యాంకుల్లో బాకీ పడ్డ సుమారు 20 లక్షల కోట్ల రూపాయల పైగా మాఫీ చేస్తున్నారన్నారు. దేశ సంపద సృష్టికర్తలైన కార్మికుల, రైతుల వ్యతిరేకంగా పార్లమెంట్‌లో నో టీచ్ సీట్లు కొన్న శతకోటీశ్వర్ల సభలో బిల్లు పాస్ చేయించుకుని తమ నిజస్వరూపాన్ని బిజెపి బయటపెట్టిందన్నారు. ఈసారి బిజెపికి ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పినా వారిలో ఏ మార్పు రాలేదన్నారు. ఈ సమావేశంలో జనగామ జిల్లాలో పార్టీ పెరుగుదలకు ఉన్న ఆటంకాలు, అవకాశాల గురించి జిల్లా కార్యదర్శి మాజీ శాసన సభ్యులు రాజారెడ్డి నివేదికను ప్రవేశపెట్టారు. పేద ప్రజల నుంచి నిధులను సేకరించి విప్లవోద్యమానికి ఖర్చు పెట్టాలని, పార్టీలు సభ్యత్వాన్ని బాగా పెంచాలని, ప్రజల సమస్యలు అన్ని తీసుకొని, పోరాటంలోకి ప్రజల్ని భారీ సంఖ్యలో సమీకరించడం ద్వారానే కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి చెందుతుందని రాజారెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశములో సీపీఐ నాయకులు రాంరెడ్డి పాతూరి సుగుణమ్మ, ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, మంగళంపల్లి జనార్ధన్, సోప్పరి సోమయ్య, రావుల సదానందం, జువారి రమేష్, పాతూరి ప్రశాంత్, జీడి ఎల్లయ్య, పైసా రాములు, భువనగిరి కుమ్మర స్వామి, నీల కనకయ్య, సముద్రాల రాజు, బంటు, పాండు తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ డ్యాములు నింపి రైతాంగాన్ని ఆదుకోవాలి

సీపీఐ(ఎం) పార్టీ బచ్చన్నపేట మండల కమిటీ డిమాండ్

నవతెలంగాణ-బచ్చన్నపేట



దేవాదుల ప్రాజెక్టు ద్వారా బొమ్మకూరు కన్నా బోయిన గూడెం వెల్దండ డ్యాములు నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎం) పార్టీ బచ్చన్నపేట మండల కమిటీ డిమాండ్ చేసింది. గురువారం రోజున సీపీఐ(ఎం) పార్టీ బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో వెల్దండ డ్యాం ను సందర్శించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు ద్వారా నర్మెట్ట మండలంలోని బొమ్మకూరు కన్నబోయిన గూడెం వెల్దండ డ్యాముల ద్వారా బచ్చన్నపేట మండలంలోని అన్ని గ్రామాల చెరువులు కుంటలను నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత సంవత్సరం ఈ సంవత్సరంలో వర్షాలు సరిగా పడక బోరు బావులలో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు పోసిన నారులు ఎండిపోతున్నాయని ఈ రిజర్వాయర్ల కింద సుమారు మూడు నాలుగు వందల ఎకరాల నాట్లు వేయకుండా ఉన్నారని, దీంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి చెరువులు, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు నిమ్మాపురం ఎల్లయ్య, ఎడబోయిన రవీందర్‌రెడ్డి, బైరగోని బలరాములు, నాంపల్లి సిద్దులు, మేడోజ్ బాలాచారి పతంగి రామయ్య తదితరులు పాల్గొన్నారు..

గుట్టలను మాయం చేస్తున్న రియల్ వ్యాపారులు

చోద్యం చూస్తున్న అధికారులు

చర్యలు తీసుకోవాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



రఘునాథ పల్లి మండలం అశ్వరావుపల్లి గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు గుట్టలను మాయం చేస్తున్నా సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని సీపీఐ(ఎం) మండల కమిటీ ధ్వజమెత్తారు. గురువారం గ్రామం మీదుగా వెళ్తున్న మట్టి టిప్పర్లను గ్రామస్థులతో కలిసి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పొదల నాగరాజు మాట్లాడుతూ ప్రయివేట్ వెంచర్లకు అక్రమంగా మట్టి తరలిస్తున్నా అధికారులకు ఏమాత్రం కనబడటం లేదా అని ప్రశ్నించారు. టిప్పర్లతో గ్రామంలో అంతర్గత రోడ్లు పూర్తిగా దెబ్బతింటున్నాయన్నారు. ప్రకృతి సహజ వనరులు ధ్వంసమవుతున్నాయని తక్షణమే అధికారులు స్పందించి అక్రమంగా గుట్టల తవ్వకాన్ని అరికట్టి, మట్టి తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్తులమంతా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాగుల కొమురయ్య, మంద భిక్షపతి, బుచ్చయ్య, కుర్ర దిలీప్, తురుగొండ నవీన్, రాగుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం



51 జీవో సవరణ చేసి .మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని .కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని మండల కమిటీ అధ్యక్షుడు యాకుబ్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు లింగాలఘనపురం మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ కార్మికులకు ఒక్కరోజు ధర్నా కార్యక్రమం నిర్వహించారు..51 జీవో సవరణ చేసి .మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, .కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని .కనీస వేతనాలు అమలు చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఐదు లక్షల ఇన్సూరెన్స్ అమలులోకి తీసుకురావాలని, దహన ఖర్చులు రూ.10000 నుండి 20 000 వేలకు పెంచాలని. సూపరిండెంట్ కు వినతి పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో. లింగాల ఘనపురం మండల కమిటీ తిప్పారపు యాకూబ్, అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఇట్టబోయిన మహేందర్ కార్యదర్శి దరిపెల్లి పాండురంగ, యదగిరి, మహేందర్, నర్సింహులు ,సునీల్, అనిల్, నర్సయ్య, సత్తయ్య అన్ని గ్రామ పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

నూతన వధూవరుల ఆశీర్వదించిన మాజీ జడ్పీటీసీ

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం వడిచర్ల గ్రామ శివారు నక్షత్ర గార్డెన్ నందు నవాబుపేట గ్రామానికి చెందిన బూడిద కృష్ణ కుమార్తె రమ్య వివాహం ప్రణీత్ తో జరుగగా కాంగ్రెస్ నేత మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్ , బొల్లంపల్లి నాగేందర్, రాష్ట్ర యువజన నాయకులు కీసర దిలీప్ కుమార్‌రెడ్డి , ఓబీసీ జిల్లా అధ్యక్షులు లోక్కుట్ల ప్రవీణ్ , బూడిద రాజయ్య బూడిద నర్సయ్య , ముత్తినేని ఉపేందర్ , తీగల శ్రీనివాస్, చిటకోడూర్ సంపత్ , ఎండి అబ్బాస్ , జాస్లేస్ తదితరులు ఉన్నారు.

పంచాయతీ ఎన్నికల ఓటర్ లిస్ట్ రూపకల్పనకు చర్యలు: కలెక్టర్

నవ తెలంగాణ - జనగామ కలెక్టరేట్

కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడిన నేపథ్యంలో గ్రామాల వారీగా ఓటర్ల నివేదిక రూపొందించేందుకు పక్కా ప్రణాళిక అవసరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పంచాయతీ ఎన్నికల కొరకు ఓటర్ల లిస్ట్ రూపకల్పనపై అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ తో కలిసి సంబంధిత రెవెన్యూ, పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఓటర్ల నివేదిక రూపొందించేందుకు నియోజక వర్గం వారీగా పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనీలు అవగాహన పరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ నియోజక వర్గం ఓటర్ లిస్ట్ ను తీసుకొని నియోజక వర్గం వారీగా గ్రామపంచాయతీ ఓటర్ల నివేదిక రూపొందించాలని, వార్డు వారీగా బీఎల్‌వోలతో పంచాయతీ సెక్రెటరీలు ఓటర్ నివేదిక తయారు చేయాలని, అనంతరం ఆయా గ్రామ ఓటర్ల సంఖ్యతో వార్డుల వారీగా, ఇంటి నెంబర్లతో రూపొందించిన ఓటర్ల సంఖ్య సరిపోవాలన్నారు. మార్పులు, చేర్పులు, తదనంతరం పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఆర్‌డీవో ఎస్.వసంత, ఆర్డీఓలు కొమరయ్య, వెంకన్న, ఏవో రవీందర్, మాస్టర్ ట్రైనీలు, ఎంపిడిఓలు, ఎంపీవోలు, పంచాయతీ సెక్రెటరీ లు పాల్గొన్నారు.

ప్రజలకు అవినీతి రహిత పాలన అందించడమే తన లక్ష్యం..



అవినీతి, అక్రమాలను తగ్గించే ప్రయత్నం చేస్తా..

రూ.31వేల కోట్ల రైతుల పంట రుణాలు మాఫీ

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

గతంలో ఏం జరిగిందో ఏమో కానీ, నియోజకవర్గంలో పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఏపథకాల్లోనైనా ఒక్క రూపాయి కూడా పార్టీ నాయకులు, అధికారులు, మధ్యవర్తులకు లంచంగా ఇవ్వొద్దని, తనపై నమ్మకంతో ఓటేసి గెలిపించిన ప్రజలకు అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యమని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం చిల్పూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో పచ్చదనం-స్వచ్ఛదనంలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం సీఎం సహాయనిధి లబ్ధిదారులకు రూ.17లక్షల 16వేల విలువైన చెక్కులను 58మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 7లక్షల కోట్లు అప్పుల్లో ఉన్నప్పటికీ పేద ప్రజలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ఆలస్యం కాకుండా ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు దిశగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నామన్నారు. ఆగష్టు నెలలో రైతు రుణమాఫీ రూ.2లక్షలలోపు ఉన్నవారికి మాఫీ అవుతుందని, ఎక్కువ మొత్తంగా రుణం పొందిన వారికి తదుపరి రూ.2లక్షల రుణం మాఫీ అవుతుందన్నారు. సెప్టెంబర్ నెలలో రైతుభరోసాతో పెట్టుబడి సాయం కూడా త్వరలోనే అమలు అవుతుందన్నారు. నియోజక వర్గానికి 35వందల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కూడా వస్తుందన్నారు. నియోజక వర్గ ప్రజలకు తన శక్తి మేరకు అవినీతి, అక్రమాలను తగ్గించే ప్రయత్నం చేస్తానని, రాజకీయాలకతీతంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిద్దామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్‌నాయక్, డిటీ రామారావు, మండల ప్రత్యేకాధికారి మాధవీలత, ఆర్‌ఐ శ్రీనివాస్, చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, మాజీ ప్రజాప్రతినిధులు వంగాల జగన్మోహన్ రెడ్డి, మామిడాల లింగారెడ్డి, రూప్ల నాయక్, బొమ్మిశెట్టి బాలరాజు, రంగు రమేష్, షకీల్, గడ్డమీది సురేష్, వెంకటస్వామిస్వామి నాయక్, సుధాకర్, ఇస్సాకు, కొయ్యడ రాందాసు, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్యకు ఘన నివాళి

నవతెలంగాణ-జనగామ



పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం)పార్టీ మాజీ పోలిట్ బ్యూరో సభ్యులు అమర జీవి కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్య మృతికి సీపీఐ(ఎం) జనగామ జిల్లా కమిటీ సంతాపం ప్రకటించి ఘన నివాళులర్పించారు.బుద్ధదేవ్ భట్టాచార్య మృతికి సందర్భంగా గురువారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభకు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ బుద్ధదేవ్ భట్టాచార్య మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని అన్నారు. ఆయన యువజనుడిగా ఉన్నప్పటి నుంచి కమ్యూనిస్టు ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారన్నారు. సుదీర్ఘకాలంపాటు మంత్రిగా పనిచేశారని, 2000 నుంచి 2011 వరకు ముఖ్యమంత్రిగా పశ్చిమబెంగాల్‌కు సేవలందించారని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు ఇర్రి అహల్య జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, పోత్కునూరి ఉపేందర్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణ లింగం, పందిళ్ళ కళ్యాణి పల్లెర్ల లలిత, ఎండి మైబేల్లి రజిత, సౌందర్య, శ్రీలత కనకయ్య, బుచ్చమ్మ, అంశవ్వ, దానమ్మ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాద దంపతులపై జరిగిన దాడికి నిరసనగా దీక్షలు

కోర్టు విధుల బహిష్కరణ

నవతెలంగాణ-జనగామ



జనగామ పోలీస్ స్టేషన్ ఆవరణలో న్యాయవాద దంపతులపై జరిగిన దాడికి నిరసనగా జనగామ జిల్లా బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎనగందుల చంద్రరుషి పిలుపు మేరకు న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించారు.గురువారం జనగామ జిల్లా కోర్టు ప్రాంగాణంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈ నెల 8, 9 తేదీలలో న్యాయవాదులు గద్దల అమృతరావు, కవితలపై దాడి చేసిన పోలీస్ సీఐ రఘుపతిరెడ్డి, ఎస్సై తిరుపతి, ఎస్సై శ్వేత దాడిలో పాల్గొన్న ఇతర సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్షలను చేపట్టారు. ఈ నేపథ్యంలో జనగామ జిల్లా బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎనగందుల చంద్రరుషి బాధిత న్యాయవాద దంపతులతో పాటు దీక్షలో వారికి మద్దతుగా కూర్చున్న తోటి న్యాయవాదులకు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. అనంతరం జనగామ బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎనగందుల చంద్రరుషి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి ఘటనలు పునరావవతం కాకుండా తక్షణమే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకరావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బాలకిషన్ గౌడ్, జనరల్ సెక్రటరీ నక్క సిద్దులు, ట్రెజరర్ చంద్రశేఖర్, లైబ్రరీ సెక్రెటరీ గొంగిడి నరసింహులు, స్పోర్ట్స్అండ్ కల్చరల్ సెక్రటరీ పసునూరి మురళి, లేడీస్ సెక్రటరీ నల్ల రేణుక, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, సీనియర్ న్యాయవాదులు ఎం. జాన్ రెడ్డి, శ్రీరామ్ శ్రీనివాస్, నాగరాజ్ శర్మ మహీదర్ రావు, బిట్ల వెంకట్ నర్సయ్య, ఎ.లక్ష్మణ్ స్వామి, కోట శంకర్, ఎండబట్ల టి.రాజయ్య, పరశురాములు, అశోకవర్ధన్‌రెడ్డి, ఇర్రి అశోక్, ఉమాపతి, రామకృష్ణ, పసునూరి మురళి, గొంగిడి నర్సింహులు, ప్రశాంత్, దయ మహమ్మద్ ముజీబ్ బిట్ల గణేష్, మోతే సంపత్, బాల్నే సంపత్, జోగు సంపత్, పర్వత యుగేందర్ కందగట్ల శ్రావణ్ కుమార్, గుగులోతు శ్రీనివాస్, వినయ్, రవి, ఏం. హరీష్ రెడ్డి మహిళా న్యాయవాదులు మేకల స్వప్న, బిర్రు స్వప్న, జోష్న, తుప్పల భవాని, రేఖ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

సమస్యలు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మెకు పిలుపు

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం గ్రామపంచాయతీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఒకరోజు సఫాయి బంద్ సమ్మెలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రాపర్తి రాజు పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డి, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి సీతక్కకు గతంలో పలుమార్లు విన్నవించినట్లు పేర్కొన్నారు. కాగా అసెంబ్లీలో కార్మికుల వేతనాల పెంపు, పర్మినెంట్ చేయాలని, గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, గ్రామ పంచాయతీలలోని ప్రతి ఉద్యోగి, కార్మికుడికి కనీస వేతనం రూ.19,500 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వారేమీ గొంతెమ్మ కోరికలు అడగడం లేదని, శ్రమకోర్చి ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా పారిశుద్ధ్య పనులు పనిచేస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించపోవడం వల్లనే బీఆర్ఎస్ పార్టీ మట్టికరిచిందని, గ్రామపంచాయతీ కార్మికుల కష్టాన్ని లెక్కచేయకపోవడం వల్లే, వ్యతిరేకతకు గురైందన్నారు. సమాజంలో అట్టడుగులో ఉన్నటువంటి సామాజిక వర్గాలైన వారే పారిశుధ్య కార్మికులకు పనిచేస్తున్నారని కాగా, పర్మినెంట్ చేసి, వేతనాలు పెంచి, ప్రమాద బీమా అమలు చేయడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారోనని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తర్వాత మొట్టమొదటిసారిగా ఒక్కరోజు సమ్మె చేపట్టామని తెలిపారు. ఇప్పటికైనా కార్మిక సమస్యలను పరిష్కరించకుంటే నిరవధిక సమ్మెకు పిలుపునిస్తామని, న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యేంత వరకు, తాడోపేడో తేల్చుకునేందుకు, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన తెలిపేందుకు కార్మికులంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో గూడూరు భాస్కర్, జీడి ఆనందం, బోసు రాజేంద్రప్రసాద్, రావుల జగన్నాథం, రతన్ సింగ్, కుంభం రాజు, శ్రీనివాస్, రవి, స్వామి, చింత వినయ్, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల పట్ల మానవీయ ధృక్పథం కలిగి ఉండాలి



పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ వేయించాలి

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ/జనగాం కలెక్టరేట్

వీధి కుక్కల పట్ల మానవీయ ధృక్పథం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అన్ని పశువైద్య కేంద్రాలలో కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలను ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన శిబిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని వీధి కుక్కల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేస్తూ... వాటి పట్ల మానవీయ ధృక్పథంతో ఉండాలన్నారు. పెంపుడు కుక్కలకు తప్పకుండా వ్యాక్సిన్ వేయించాలన్నారు. కుక్క కరిచాక ఆందోళన చెందకుండా వెంటనే టీకా వేయించుకోవాలన్నారు. నిరంతరం ఈ టీకా మీద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, సబ్ సెంటర్ లలో అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛదనం- పచ్చదనం లో భాగంగా వీధికుక్కల సర్వే చేపట్టామని, దీని ద్వారా ఏ గ్రామ పంచాయితీలలో, ఏ వార్డ్ లో ఎక్కువ వీధికుక్కలు ఉన్నాయో తెలుస్తుందన్నారు. అనంతరం వాటికి ఎనిమల్ బర్త్ కేర్ ప్రకారం రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద జనగాం లో ఎనిమల్ బర్త్ కేర్ సెంటర్ ప్రారంభించామని..ఇందులో ప్రతీ వీధి కుక్క కి ఆపరేషన్ చేస్తున్నారన్నారు. ఎక్కడ ఎక్కువ వీధికుక్కలు ఉన్నాయో విడతల వారీగా వాటికి ముందు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోవాలని, ఎక్కడ పడితే అక్కడ మిగిలిపోయిన ఆహారాన్ని పడేయ్యడం వల్ల వీధికుక్కలు అక్కడికి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. వీధికుక్కలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో కిరాణం లేదా మార్కెట్ కి గాని ఫుడ్ ఐటమ్స్ తీసుకుని పిల్లలకు లేదా వృద్ధులకు, సీనియర్ సిటిజన్ వాళ్ళకు చెప్పేటప్పుడు ఆకలి తో ఉన్నా అక్కడి కుక్కలు వారి మీదకు దాడి చేయకుండా జాగ్రత్త గా ఎలా రావాలో కుటుంబ సభ్యులు అవగాహన కల్పించాలన్నారు. వీధికుక్కల పట్ల వ్యవహరించాల్సిన తీరు పైన ప్రతీ స్కూల్ లో, కాలేజీలో యువతకి పేట్ అసోసియేషన్ వారు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన ఇవ్వాలన్నారు. తన్నడం, కొట్టడం లాంటి పనులు చేయకుండా వాటి పట్ల ఎలా ఉండాలో వారికి చెప్పాలన్నారు. పెంపుడు కుక్కలను రక్షించుకుంటూనే వీధికుక్కలతో కూడా మంచిగా వ్యవహరించాలన్నారు. వీధికుక్కలకు శస్త్ర చికిత్స ఒక్కటే మార్గం కాదని అందరూ మానవీయ ధృక్పథంతో వ్యవహరించాలన్నారు. ఈరోజు నిర్వహించిన శిబిరంలో 54 కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చారు. ఈకార్యక్రమం లోమున్సిపల్ కమిషనర్, పి.వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవీందర్ గౌడ్, జిల్లా పశు వైద్యాధికారిడాక్టర్ ఎస్ఎల్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

సీఐ రఘుపతి రెడ్డి ఎస్సై తిరుపతిలను వెంటనే అరెస్టు చేసి సస్పెండ్ చేయాలి

నర్మెట్ట:

నర్మెట్ట మండల కేంద్రంలో మాదిగ లాయర్లు గద్దల అమృతారావుకవిత దంపతులపై జనగామ సిఐ ఎస్సైల లు చేసిన దాడిని ఖండిస్తూ గురువారం నర్మెట మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్‌అంబేద్కర్ విగ్రహం ముందు ఎంఎస్‌పి జిల్లా నాయకులు కంతి చరణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు కొంపెల్లి అంబేద్కర్ మాదిగ హాజరై మాట్లాడుతూ దాడి ఘటన సీసీ పుటేజి ద్వారా పోలీస్ స్టేషన్ సీసీ పుటేజ్ లో జరిగినట్టు కనబడుతున్నందున ఇట్టి ఘటనపై సమగ్ర విచారణ జరిపి దాడి చేసిన సిఐ ఎస్సై లను అరెస్టు చేసి సస్పెండ్ చేసి చట్టప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యకమంలో లింగాల కనకస్వామి. గడ్డం రవి, జంజల ప్రతాప్, బోడికే లక్ష్మయ్య, బొడికే ఎల్లయ్య, అక్కల వెంకటయ్య, పగిడిపాటి దాస్, కొలిపాక సూర్య. గాదరా బన్నీ గడపురం వెంకటయ్య. పాలడుగు ప్రకాష్. తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ అవార్డు గ్రహీత కష్ణమూర్తిని అభినందించిన కలెక్టర్

నవతెలంగాణ-పాలకుర్తి:



కొండ లక్ష్మణ్ బాపూజీ అవార్డు పురస్కారాన్ని అందుకున్న గూడూరు చేనేత సహకార సంఘం చైర్మన్ రచ్చ కృష్ణమూర్తి ని గురువారం జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష గురువారం అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ మాట్లాడుతూ చేనేత రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. చేనేత కార్మికులు ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.

పశుమిత్రలకు కనీస వేతనం అమలు చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్

నవతెలంగాణ-జనగామ



జిల్లాలో పశు పోషకులకు పశువులకు వైద్యం చేస్తూ పశుసంవర్ధక శాఖకు మధ్య వారిధిగా పనిచేస్తూ పశుపోషణపై అవగాహన కల్పిస్తున్న పసుమిత్రలకు ప్రభుత్వం కనీస వేతనం అమలు చేసి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ ప్రభుత్వాన్ని కోరారు.గురువారం స్థానిక ప్రయా సంఘాల కార్యాలయంలో పశుమిత్ర వర్కర్ యూనియన్ (సీఐటీయూ)జనగామ జిల్లా కమిటీ సమావేశం మంగ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా విజయేందర్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయరంగం అత్యంత కీలకమైనదన్నారు అలాగే. వ్యవసాయానికి పాడి పరిశ్రమ ముఖ్యమైనదని తెలిపారు. పాడి పరిశ్రమ బాగోగులు చూసే పశుమిత్రల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్నారు. ఈ తరుణంలో పశుమిత్రలను వర్కర్లుగా గుర్తించాలని, కనీస వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలలో చురుకుగా ఉన్న సభ్యురాలిని ఎంపిక చేసి ట్రైనింగ్ ఇచ్చి పశుమిత్రగా జిల్లా వ్యాప్తంగా సుమారు సుమారు 50 మందిని నియమించడంజరిగిందని తెలిపారు. ఈ సిబ్బంది అత్యంత నిరుపేద కుటుంబాలకు చెందిన బడుగు, బలహీన తరగతుల మహిళలు అన్నారు. పశు మిత్రలు పశుపోషకులకు - పశు సంవర్ధక శాఖకు మధ్య వారధిలా పనిచేస్తూ పశువులకు వైద్య సేవలు, పశు పోషణపై అవగాహన కల్పిస్తూ పశూత్పత్తుల మార్కెటింగ్ సమాచారం, పశువుల బీమా మొదలైన సేవలు అందిస్తున్నారన్నారు. తెలంగాణ ఎట్ ఎ గ్లాన్స్ నివేదిక ప్రకారం తెలంగాణలో ఉన్న సుమారు మూడు కోట్ల యాభై లక్షల మూగ జీవాలకు మసూచి, గాలికుంటు, నీలి నాలుక, గొంతు వాపు, మూతి, కాలి పుండ్ల వంటి పన్నెండు నుండి ఇరవై రకాల వ్యాధులకు, వైరస్లకు క్షేతస్థాయిలో చికిత్స చేస్తున్నారన్నారు. పశు గణన కోసం పశువులకు ట్యాగులు వేస్తూ, పశువుల గాయాలకు డ్రెస్సింగ్ చేస్తూ క్రమానుసారంగా నట్టల మందు, వాక్సినేషన్ చేస్తూ పశువుల ఆరోగ్యాన్ని సంరక్షిస్తూ ఉంటారని పశు మిత్రలు పశువులకు వైద్యం చేస్తున్న క్రమంలో పశువుల దాడులకు గురౌతూ, వాటికి సోకిన వైరస్ వీరికి కూడా సోకుతూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పనిచేస్తున్నారన్నారు. దేశ ఉత్పత్తిలో రెండవ భాగంగా ఉన్న పశుసంపదను పరిరక్షస్తున్న పశుమిత్రలకు ప్రభుత్వం ఎలాంటి వేతనం గాని, పని భద్రత లేకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పశుమిత్రులను ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో భాగస్వామ్యం చేసి మండలాలలో ఉన్న ప్రాథమిక పశు వైద్యశాలలో వారు సేవలను ఉపయోగించుకోవాలని వారు కోరారు. పశువైద్యశాలలో డాక్టర్లు ప్రైవేట్ వ్యక్తుల ద్వారా పశువులకు చికిత్స చేయించడం సరికాదన్నారు.పశుమిత్రులందరికి ఎలక్ట్రానిక్ బైక్ లు ఇవ్వాలి, యూనిఫామ్ బ్లౌజులు, మాస్కులు మందులతో కూడిన కిట్లు, పనిభద్రత, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సరళ, స్వరూప, సంధ్య ,అనిత, మనీలా , స్వప్న, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి


ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-పాలకుర్తి

పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు తో పాటు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కుక్కల సోమయ్య ధారావతు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ గత పది నెలలుగా వేతనాలు అందక పంచాయతీ కార్మికులు పస్తులుండే పరిస్థితి దాపురించిందన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పంచాయతీ కార్మికులే కీలకపాత్ర పోషించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు. కనీస వేతన చట్టాలను అమలు చేసి పంచాయతీ కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జరుపల సురేందర్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ పరంజ్యోతి, నాయకులు జలగం రాజు, అరుణ ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరుల ఆశీర్వదించిన మల్లారెడ్డి

నవతెలంగాణ-లింగాల ఘనపురం



మండలం నవాబ్ పేట గ్రామానికి చెందిన బుడిదా రాణి- కృష్ణ గౌడ్ కు మార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను లింగాల ఘనపురం మండల కాంటేస్టెడ్ జడ్పీటీసీ పోరెడ్డి మల్లారెడ్డి గురువారం ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో లింగాల ఘనపురం మండల కాంగ్రెస్ ఇంఛార్జి బూడిద సదానందంగౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు రాజు, గోపి, నరసింహ రాజు, భిక్షపతి, శ్రీను, సమ్మయ్య, నాయకులు పాల్గొన్నారు

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శుక్రవారం ఆగస్టు 09, 2024
www.navatelangana.com

సంక్షిప్త వార్తలు...

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

సీజనల్ వ్యాధుల పట్ల అందరు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం మహబూబాబాద్ పట్టణంలోని 19వ వార్డు ఎంపీయూపీఎస్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో డెంగ్యూ, జ్వరాలు ప్రబల కుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. దోమలు వృద్ధి చెందకుండా నిల్వ ఉండే నీటి తొట్టెలు, కుండలు, పాత కూలర్లు, ప్లాస్టిక్ డబ్బాల్లో నీటిని ఎప్పటిక ప్పుడు తొలగించాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా డీఎంసీ విజయ, వార్డు ఆఫీసర్ కృష్ణయ్య, జగన్, మెప్మా సీఎల్ ఆర్పీ ఉమ, ఆర్పీ రాజమని, అంగన్‌వా డీ టీచర్ పద్మ, ఆశా కార్యకర్తలు రమ, ఉపేంద్ర, రాధాకృష్ణ, ఎస్ఎల్ఎఫ అధ్యక్షురాలు సుల్తానా, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : మున్సిపల్ చైర్మెన్, మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-తొర్రూరు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తొర్రూర్ మున్సిపల్ చైర్మెన్ మంగళపల్లి రామచంద్రయ్య, మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ సూచించారు. గురువారం వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు వారి వారి వార్డుల్లో స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా ఫీవర్ సర్వే, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక ఎంపీపీఎస్ స్కూల్‌లో సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఒకటవ వార్డు హైస్కూల్ లో డాక్టర్ ప్రియాంక విద్యార్థులకు అవగాహనకల్పించారు. దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికుల సేవలను కొనియాడారు. ఏఈ రంజిత్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, భూసాని రాము, తూణం రోజా, సంగీత రవి, యమునా జంపా, సునీత జై సింగ్, గజానంద్, అలివేలు, దొంగరి రేవతి శంకర్, కర్నే నాగజ్యోతి, గుగులోత్ శంకర్, కొలుపుల శంకర్, బిజ్జాల మాధవి అనిల్, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరావు

నవతెలంగాణ- మరిపెడ

వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండి రోగాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరావు తెలిపారు. గురువారం మరిపెడ ఆరోగ్య కేంద్రం పరిధి తానం చర్ల, బురహాన్‌పురం, ఉప ఆరోగ్య కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వరావు మాట్లాడుతూ... సిబ్బంది సమయ పాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. దోమల వల్ల మలేరియా, చికెన్‌గున్యా డెంగ్యూ ఫైలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు సర్వే నిర్వహించాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, సూపర్వైజర్ సోర్ సుదర్శన్, లక్ష్మి, ఝాన్సీ, ఏఎన్ఎంలు లలిత, రోజమణి, ఆశాలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత : ఏపీఎం

నవతెలంగాణ-దంతాలపల్లి

పరిసరాల పరిశుభ్రత పాటించాలని, స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్(ఏపీఎం) దివాకర్ రాయ్ అన్నారు. మండలంలోని వేములపల్లి గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... మండలంలోని వీవోఏలు గ్రామపంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ, సెర్ప్ సిబ్బంది ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లి పరిసరాలనును పరిశీలించి శుభ్రత పాటించాలన్నారు. ఇదే రీతిలో అన్ని గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటా సేకరించిన చెత్తను వృథా చేయకుండా చూడాలన్నారు. పరిసరాల పరిశుభ్రతగా ఉంచినప్పుడే రోగాలు దరిచేరవన్నారు.

అందరూ స్వచ్ఛత పాటించాలి : తొర్రూర్ ఎఫ్ఆర్ఓ పి రేణుక

నవతెలంగాణ-ఇనుగుర్తి

ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలని, వన్‌టైం ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని తొర్రూర్ ఎఫ్ఆర్ఓ పి రేణుక అన్నారు. గురువారం మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె రూపా రాణి, ఎఫ్ఆర్ఓ రేణుక విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐదు రోజులపాటు చేపట్టే కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ రేణుక మాట్లాడుతూ ఒక్కసారి వాడిపడేసి ప్లాస్టిక్ వస్తువులు, వాటర్ బాటిళ్లు, క్యారీ బ్యాగులు, వివిధ రకాల వస్తువుల వాడకాన్ని నియంత్రించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు పచ్చదనం పరిశుభ్రత, చెత సేకరణ, డంపింగ్ యార్డ్ లపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ రామారావు, సమ్మయ్య, ఎఫ్‌బిఓ జనార్ధన్, యాదగిరి, ప్రత్యూష, ఉపాధ్యాయులు యాకన్న, నారాయణ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధం పట్ల వగాహన : ఎంపీడీఓ బాలరాజు

నవతెలంగాణ-నెల్లికుదురు

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వినియోగం పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీఓ బాలరాజు, డీఆర్‌డీఏ కో-ఆర్డినేటర్ శ్రావణ్, ఎంపీఓ బానోతు పద్మ తెలిపారు. మండల కేంద్రంలోని ఆదర్శ ప్రభుత్వ పాఠశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డితో కలిసి తడి చెత్త పొడి చెత్త, ప్లాస్టిక్ వినియోగం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకం- దుష్ప్రబావాల గురించి వివరించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం -పచ్చదనంపై అవగాహన

నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో స్వచ్ఛదనం-పచ్చదనం పై గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుమ్మడి లలిత మాట్లాడుతూ లాభనష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సుమన్‌రెడ్డి, ఉపాధ్యాయులు సరస్వతి, మోహన్, రమేష్, రాధిక, భారతి, శంకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యానికి విశేష స్పందన

నవతెలంగాణ-గార్ల

మాజీ ఎంపీపీ కృష్ణ తారాబాయి జ్ఞాపకార్థం, సామాజిక వాది గంగావత్ రాంసింగ్ సహకారంతో మండలంలోని పెద్దకృష్టాపురం గ్రామంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రభుత్వ వైద్య అధికారి రాజ్‌కుమార్‌జాదవ్ అధ్వర్యంలో వైద్య బృందం వైద్య హాజరై విషజ్వరాలతో బాధపడుతున్న వారికి వైద్యపరీక్షలు నిర్వహించి, రక్త నమూనాలు సేకరించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 250 మందికి పైగా పాల్గొన్న ప్రజలకు గంగావత్ రాంసింగ్ ఉచితంగా ఇంజక్షన్ లు, టాబ్లెట్స్ తెప్పించి దాతృత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ కుమార్, అనిల, గ్రామస్థులు కె జగదీష్, దాసరి మధు, హరిప్రసాద్, రాజ్ కుమార్, చిట్టిబాబు, సిబ్బంది సక్కుబాయి, ఇస్మాయిల్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎడతెరపి లేని వర్షాలు... ఉప్పొంగుతున్న వాగులు

నవతెలంగాణ-బయ్యారం





ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వాగులు వంకలు పొంగి ప్రవహిస్తు న్నాయి. గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ఏజెన్సీ గ్రామాలలో నీరు చేరి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని పెద్ద చెరువు తీవ్ర ఉద్రిక్తంగా 3 అడుగుల ఎత్తులో మత్తడి పోస్తోంది. మండలంలోని పాకాల యేరు, అలి గేరు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎడతెరపి లేకుం డా కురుస్తున్న వర్షాలకు ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న పిలుపునిచ్చారు. గురువారం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మహబూబాబాద్ మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్మికులు నిరాహార దీక్ష చేపట్టారు. దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను తక్కువ వేతనం ఇస్తున్నారని ఆరోపించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాలని జీఓ-51 ని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రతి కార్మి కుడికి రూ.10లక్షలు ఇవ్వాలని, కార్మికుడు చనిపోతే దహన సంస్కారాల నిమిత్తం కనీసం రూ.30 వేలు ఇవ్వాలని కోరా రు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. నల్లమాస వీరన్న, సుమన్, మలుసూరు శబరి, ఆసిఫ్, రవి ఐలయ్య మంగమ్మ, అలీ, శ్రీరామ్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి : సైదులు

నెల్లికుదురు : జీపీ కార్మికులు, సిబ్బందిని అందరినీ



పర్మినెంట్ చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు, సీనియర్ నాయకుడు పెరుమాండ్ల బాబుగౌడ్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో బాలరాజుకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరారు. వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని అన్నారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మారబోయిన శ్రీనివాస్, కార్యదర్శి బొల్లం ఎల్లయ్య, వెంకన్న రామకోటి, సుభాన్ పాషా, ఉపేంద్ర, పరశురాం, వెంకటమ్మ విజయ, శారద, మహేంద్ర,ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.



కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి

ఇనుగుర్తి : గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు బొల్ల రాములు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజ్ పాల్గొని కార్మికులకు మద్దతుగా నిలిచి మాట్లాడారు. కార్మికులకు క్రమబద్ధికరించడంతో పాటు శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, కొత్త పిఆర్సి ని అమలు చేయాలని, తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. అనంతరం డీటీ ఆకుల రవికి వినతిపత్రాన్ని అంద జేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది జి ఎల్లయ్య, బూర యాకలక్ష్మి, పి ఉమ, ఎల్ దర్గయ్య, బి ఎల్లయ్య, పి బిక్షం, ఏ పార్వతమ్మ, డి సుగుణ, జి యాకమ్మ జి దేవేంద్ర, ఈ సోమక్క, జి ఎల్లయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

గార్ల : జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఒక్కరోజు సమ్మెలో భాగంగా గురువారం అన్ని గ్రామ పంచాయతీ కార్మికులు స్థానిక సీఐటీయూ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి ఎంపీడీవో కార్యాలయం వద్ద అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్ లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు బ్యాంకు ద్వారా ఇవ్వాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, బీమా సౌకర్యం కల్పించాలని, అర్హులైన వారిని పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో మంగమ్మ కు అందించారు. మండల అధ్యక్షులు పిడమర్తి దాసు, కార్యదర్శి దస్తగిరి, అశోక్, వీరస్వామి, నరేష్, సతీష్, ప్రభాకర్, బంగారయ్య, రమేష్,అశోక్, కిషన్, జితేందర్ పాల్గొన్నారు.

తెలంగాణ ఐపాస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధి, ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన తెలంగాణ ఐపాస్ పథకం ద్వారా లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ సూచించారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి పరిశ్రమల అభివృద్ధి, తెలంగాణ ఐపాస్‌పై సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లాకు సంబం



ధించి 19 దరఖాస్తులు రాగా 13 దరఖాస్తులను కమిటీ పరిశీలించి నిబంధనల ప్రకారం అనుమతి మంజూరు చేయడం జరిగిందన్నారు. టీ ప్రైడ్ పథకం ద్వారా రూ.10లక్షల లోపు రుణాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పురుష అభ్యర్థులకు 35శాతం, మహిళా అభ్యర్థులకు 45శాతం సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. ఎస్టీ కేటగిరి 35 యూనిట్స్ రూ.1కోటి8లక్షల71 వేల385, ఎస్సీ కేటగిరిలో 4యూనిట్స్‌కి రూ.10లక్షల77వేల168 మొత్తం రూ.1కోటి19 లక్షల48వేల553 మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఏ సత్యనారాయణ, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డీటీపీసీ సాయి రాం, ఏసీటీఓ శ్రీనివాస్, సంబంధిత విభాగాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ కోర్టు ఎదుట న్యాయవాదుల ధర్నా



నవతెలంగాణ-మహబూబాబాద్

జనగామ పోలిస్‌స్టేషన్‌లో న్యాయవాదులపై జరిగిన దాడిని నిరసిస్తూ దాడి చేసిన జనగామ ఎస్ఐ, సీఐలను సస్పెండ్ చేయాలని కోరుతూ మహబూబాబాద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మానుకోట కోర్టు సముదాయం ముందు న్యాయవాదులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కీసర పద్మాకర్‌రెడ్డి మాట్లాడారు. న్యాయవాదులకు రక్షణ కల్పించాలని, తెలంగాణ వ్యాప్తంగా ఆగస్టు 8, 9 తేదీలలో న్యాయవాదులు విధులు బహిష్కరించి బార్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ధర్నాలు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇందులో భాగంగా మానుకోటలో ధర్నా చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, మేక సురేష్ రెడ్డి, జె వెంకటయ్య తుంపిల్ల శ్రీనివాస్, మామిడాల సత్యనారాయణ, పుల్లూరి కష్ణయ్య, దర్శనం రామకష్ణ, భూక్యా మోహన్ నాయక్, వసం ఆనంద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఐక్యంగా ఉండాలి : జన విజ్ఞాన వేదిక

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రపంచ శాంతి వర్ధిల్లాలని ప్రజలందరూ ఐకమత్యంతో ఉండాలని రిటైర్డ్ ప్రిన్సిపాల్ వి మంగపతి రావు అన్నారు. గురువారం మహబూబాబాద్ లోని పెన్షనర్స్ ఆఫీసులో జిల్లా అధ్యక్షులు తడకమల్ల బ్రహ్మం అధ్యక్షతన జరిగిన మహబూబాబాద్, కొరవి మండలాల జేవీవీ మహాసభలో మంగపతి రావు మాట్లాడారు. హిరోషిమా నాగసాకి డేలను పురస్కరించుకొని ప్రపంచ దేశాలని తన గుప్పిట్లో ఉంచుకొని భయభ్రాంతులను గురి చేసేందుకే అగ్ర రాజ్యాలు చర్యలకు పూనుకుంటున్నాయని అన్నారు. దీంతో సామాన్య ప్రజలు సమిధులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సైన్స్ ని మానవాళి సంక్షేమం కోసం మాత్రమే ఉపయోగించాలని, వినాశనానికి కాదని అన్నారు. అనంతరం రెండు మండలాల్లో మండల కమిటీలను ఎన్నికల అధికారిగా వై ఉమాదేవి అధ్యక్షతన ఎన్నుకున్నారు. మహబూబాబాద్ మండల కమిటీకి అధ్యక్ష, కార్యదర్శులుగా బండి నరేందర్ రెడ్డి, రాధారపు సునిత, కోశాధికారిగా తక్కెళ్ళపల్లి వీరభద్రం, ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ వెంకట రాములు, డాక్టర్ సూర్య కుమారి, మహిళ కార్యదర్శిగా భాగ్యమ్మ, ఉపాధ్యక్షులుగా డాక్టర్ బత్తెం వెంకన్న, భూక్య కృష్ణ, సమత, కన్వీనర్‌గా ఇమ్మడి సునిత, చెకుముకి కన్వీనర్‌గా రాచకొండ చంద్రశేఖర్, సైన్స్ కమ్యూనికేటర్‌గా సోమయ్యను ఎన్నుకున్నారు. కురవి మండల అధ్యక్ష కార్యదర్శులుగా తేలుకుంట్ల సునీత,



వెంపటి విజయరాజ్, దర్గయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తడకమల్ల బ్రహ్మం, లింగంపల్లి దయానంద్ మాట్లాడుతూ... ప్రజలు, ప్రగతి, సైన్స్, శాంతి, పర్యావరణ పరిరక్షణ, సైన్స్ స్వావలంబన కోసం సైన్స్ నినాదంతో పనిచేస్తున్న జన విజ్ఞాన వేదిక ఆశయాలకు అనుగుణంగా ఈ కమిటీలను మరింత విస్తరింపజేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు చిర్రా ఏకాంతం గౌడ్, జంపాల యాకయ్య, ఆగుర్తి సురేష్, జే నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మించాలని బురదలో నాట్లు వేసి నిరసన



నవతెలంగాణ-గార్ల

మండలంలోని గోపాలపురంలో ఇమ్మడి సోమ ఇంటి నుండి అంగడాల లక్ష్మి ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణించాలని గ్రామస్థులు గురువారం బురదలో నాట్లు వేస్తూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. గత ఎమ్మెల్యే హరిప్రియా హయాంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శిలా ఫలకం వేసి సంవత్సరం అవుతుందని సీసీ రోడ్డు వేస్తామని మట్టి తొలగించి సీసీ రోడ్డు వేయలేదని అన్నారు. దీంతో వర్షాకాలం వరదలో నడవాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సీసీ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సీహెచ్ గణేష్, రాంబాబు, కొండలరావు, హరీష్, రవి, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజలకు సేవ చేయడం అదృష్టం

మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు



నవతెలంగాణ-బయ్యారం

మండల ప్రజలకు సేవ చేయడం అదృష్టమని మహబూబాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, బయ్యారం జెడ్పీటీసీ బిందు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలోని మారుమూల గిరిజన తండా బాల్యతండ గ్రామంలోని ఆంగోత్ శ్రీకాంత్‌కాంతి దంపతుల కనిష్ట పుత్రికగా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ఆశీస్సులతో రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టినట్టు తెలిపారు. 2019 జిల్లా పరిషత్ ఎన్నికల్లో టీఆర్ఎస్ తరుపున బయ్యారం జెడ్పీటీసీగా 7000 పై చిలుకు మెజారిటీతో గెలుపొందినట్టు గుర్తు చేశారు. మహబూబాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ గా అతి చిన్న వయసులో పదవి చేపట్టి స్వంత మండలానికి అనేక రకాలుగా నిధులు తీసుకొచ్చానని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాల తన పదవి కాలంలో ప్రజా సేవ, అభివృద్దే లక్ష్యంగా పనిచేసినట్టు చెప్పారు. మరింత బాధ్యతతో ప్రతిపక్షంలో ఉండి ప్రజాగొంతుకగా పనిచేస్తానని అన్నారు. ఆరు గ్యారంటీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ 8 నెలలు కావస్తున్నా ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు చేయట్లేదని ఆరోపించారు. ఆమె వెంట జిల్లా నాయకులు ఆంగోత్ శ్రీకాంత్, మండల నాయకులు ఏనుగుల ఐలయ్య, జర్పుల శ్రీను, జగన్, దేవూజి, యువ నాయకులు సంపత్, లక్ష్మణ్, వీరబాబు, రేఖ యాకన్న, ఉదయ్, సంపత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



సుభద్రమ్మ ఆశయసాధనకు కృషి చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-గార్ల

కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ మొదటితరం మహిళ ఉద్యమ నాయకురాలు, మాజీ ఎంపీటీసీ అలవాల సుభద్రమ్మ ఆశయసాధన కోసం కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు అలవాల సుభద్రమ్మ 5వ వర్ధంతిని స్థానిక మంగపతిరావు భవనంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సుభద్రమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సీహెచ్ ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో శ్రీనివాస్ మాట్లాడారు. సుభద్రమ్మ మండలంలో సీపీఐ(ఎం)కు, మహిళా సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలకు నాయకత్వం వహిస్తూ గ్రామ, గ్రామాన కమిటీలు వేసి పార్టీని,సంఘాలను బలోపేతం చేశారని చెప్పారు. గార్ల-1 ఎంపీటీసీగా ఎన్నికై ప్రజల కోసం అనేక సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని అన్నారు. సీనియర్ నాయకులు మంగపతి రావు, సత్తార్ మియా, యం.రాఘవులు, టి. నరసింహారావు,వేజేళ్ళ సైదులు రావు, ఎ లక్ష్మీనారాయణ, ఎం అనంతయ్య, పి వీరభద్రం, టి గురవయ్య, చిలక సత్యం లాంటి అమరులతో కలిసి పని చేశారని చెప్పారు. స్వయంగా తన కుటుంబం మొత్తాన్ని పీఎన్ఎం, మహిళ సంఘం నాయకులుగా తీర్చిదిద్దారని, మోటూరు ఉదయం, కొండపల్లి దుర్గాదేవి, బత్తుల హైమావతి లాంటి రాష్ట్ర నాయకత్వాన్ని మండలానికి రప్పించి మహిళా సంఘం శిక్షణ తరగతులు నిర్వహించి ప్రజా సంఘాల అభివృద్ధి కోసం పాటు పడారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల నాయకులు కందునూరి కవిత, భూక్య హరి, కె ఈశ్వర్ లింగం, ఐ గోవింద్, ఎం నాగమణి, ఎ రామకృష్ణ, భాగం లోకేశ్వరావు, కె రామ కృష్ణ, కై బాబు, మల్లయ్య, సర్వర్, టి నాగేశ్వరావు, జి వీరభద్రం, కుటుంబ సభ్యులు అలవాల రామకృష్ణ, ఎస్ నాగరాజు తదితరులు ఉన్నారు.

భట్టాచార్య మృతి పట్ల సీపీఐ(ఎం) విచారం

నవతెలంగాణ-బయ్యారం

పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం, సీపీఐ(ఎం) సీనియర్ నేత బుద్ధదేవ్ భట్టాచార్య మృతి పట్ల సీపీఐ(ఎం) మండల కమిటీ తీవ్ర విచారం వ్యక్తం చేస్తుందని జిల్లా నాయకులు మండా రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధు తెలిపారు. అత్యుత్తమ కమ్యూనిస్టు నాయకుడు, మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు మరియు బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య గురువారం ఉదయం మరణించారని, ఆయన మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావం, ఆదర్శాలు, అతని ముందుచూపు ఎల్లప్పుడూ తమకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని సెలవు దినంగా ప్రకటించాలి



నవతెలంగాణ-గార్ల

ఆగస్టు 9న ఆదివాసీ దినోత్సవాన్ని సెలవు దినంగా ప్రకటించాలని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కార్యవర్గ సభ్యులు జీ.సక్రు డిమాండ్ చేశారు. స్థానిక కొమురం భీం విగ్రహం ఎదుట ఆదివాసుల సమస్యలను పరిష్కరించాలని గురువారం అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన ప్రజల ప్రత్యేకమైన ఆచార, సంస్కృతీ,సాంప్రదాయాలను కలిగి ఉన్నారని అన్నారు. ఏజెన్సీ ఏరియాలలో నివసిస్తున్న ఆదివాసీల ఉనికి, హక్కుల పరిరక్షణకు ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాంధీ, ప్రశాంత్, మంగయ్య, కిషన్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి..

కాంగ్రెస్ జిల్లా నేత యుగంధర్‌రెడ్డి

నవతెలంగాణ- మరిపెడ



కాంగ్రెస్ ప్రభుత్వం తోనే తండాలు, గ్రామపంచాయతీలు అభివృద్ధి సాధిస్తాయని కాంగ్రెస్ జిల్లా నేత ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో స్వచ్ఛ ధనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా దళిత కాలనీలో బురద రోడ్లలో కంకర డస్ట్ పోసి రోడ్లను బాగు చేశారు. ఈ పనులను మరిపెడ ఇంజినీరింగ్ అధికారులు సందర్శించారు. గ్రామపంచాయతీ సిబ్బంది, అధికారులు కలిసి శుభ్రం చేయించారు. అనంతరం యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న కాలంలో ప్రజలకు మరిన్ని మంచి రోజులు రానున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేవిధంగా అతి వేగంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో ఇల్లు లేని నిరుపేదలందరికీ గృహజ్యోతి పథకం కింద మంజూరులో అబ్బాయిపాలెం ప్రథమస్థానం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సోమ్లు నాయక్, పంచాయతీరాజ్, మరిపెడ సబ్ డివిజన్ అధికారులు విద్యాసాగర్, డి శ్రీనివాస్ నాయక్, నరసింహ నాయక్, సుగుణాకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి బొమ్మల రెడ్డి శ్రీలక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, గ్రామపంచాయతీ సిబ్బంది, అలవాల యాదగిరి, వెంకన్న, రవి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

నిరాదరణకు గురైన దేవాలయాల పునరుద్ధరణ

రాష్ట్ర దేవదాయ, రెవెన్యూ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య

నవతెలంగాణ-వరంగల్

ఖిలా వరంగల్ లోని శతాబ్దాల చరిత్రగల నిరాదర ణకు గురైన ఆధ్యాత్మికతకు సాక్షులుగా నిలిచే దేవాలయాల పునరుద్ధరణకు చర్యలు తీసుకుం టామని రాష్ట్ర దేవదాయ, రెవెన్యూ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య అన్నారు.గురువారం ఆమె రాష్ట్ర దేవదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ



కమిషనర్ హనుమంతరావు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కేంద్ర, రాష్ట్ర పు రావస్తు శాఖ అధికారులతో కలసి వరంగల్ కోటలోని మండలమ్మ గుడి, నేల శంభుని గుడి, త్రికు టాలయాలను పరిశీలించారు. శంభునిగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ పరిసరాలను పరిశీలించారు. దేవాలయంలో కళ్యాణ మండపం ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు పంపించాలన్నారు. అనంతరం హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్లో కమిషనర్ హనుమం తరావు, హనుమకొండ వరంగల్ జిల్లా కలెక్టర్లు ప్రావీణ్య డాక్టర్ సత్య శారద, జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్‌తో కలిసి ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య వరంగల్ కోట లోని శిథిలావస్థలో ఉన్న గుళ్లను పునరుద్ధరణ చేయు టకు సాధ్యసాధ్యులపై కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ, సంబంధిత శాఖల అధికారులతో చర్చిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యుల వరంగల్ కోటలోని కాకతీయుల కాలం నాటి గుళ్లను భక్తులు దర్శనం చేసుకునేలా పునరుద్ధరణకు చర్యలు తీసుకో వాలని ఆదేశించిన మేరకు ఖిలా వరంగల్‌కోటలోని దేవాలయాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిసరాలను అధికారులతో కలిసి పరిశీలించారు. కేంద్ర పురావస్తు శాఖకు సంబంధించిన 14గుళ్ళు, ఒక రాష్ట్ర పురావస్తు శాఖకు సంబంధించిన దేవాలయం ఉందని అధికారులు తెలిపారు. వరంగల్ కోటలో ఉన్నగుళ్ల ఆనవాళ్ళు, ఆధారాలు సేకరించుటకు గాను పురావస్తు, దక్షిణ తెలంగాణకు సంబంధించిన ప్రముఖ చరిత్రకారులు, నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసి దేవాలయాల పునరుద్ధరణ అభివద్ధి పనులు, ఆయా దేవాలయాలలో నిబంధన మేరకు దేవతమూర్తులను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏఎస్ఐ.డిఈ చంద్ర కాంత్, ఏఈ కష్ణ చైతన్య, జేసిఏ మల్లేశం, రాష్ట్ర పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్, ఇంటెక్ కో కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలో అవుట్సోర్సింగ్

నియమకాలు పారదర్శకంగా నియమించాలి

-ఏబీఎస్ఎఫ్, పీడీఎస్‌యు, ఎంఎస్ఎఫ్ సంఘాల డిమాండ్

నవతెలంగాణ-నర్సంపేట

మెడికల్ కళాశాలలో అవుట్సోర్సింగ్ ఉద్యోగ నియామకాలను పారదర్శకంగా చేపట్టాలని ఏబీఎస్ఎఫ్ , పీడీఎస్ యు, ఎంఎస్ఎఫ్ నాయకులు బొట్ల పవన్, శ్రీకాంత్, సిద్ధు డిమాండ్ చేశారు. గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ నర్సంపేట వైద్య కళాశాల, జనరల్ ఆసుపత్రిలో చేపడుతున్న ఔట్సో ర్సింగ్ ఉద్యోగ నియ మకాలలో అవకతకలు చోటు చేసు కుంటున్నాయని ఆరోపించారు. ఇటీవల ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా 180 ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎంతో మంది నిరుద్యోగులు ఎంతో ఆశతో విద్య అర్హత ప్రకారం దరఖాస్తు చేసుకున్నారన్నారు. నియమాకాల ఎంపికను ఏజెన్సీకి అప్పగించడం వల్ల పారదర్శకత లేకుండా పోయిందన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్, స్థానికత పట్ల స్పష్టత లేకపోవడంతో అభ్యర్థులు అయోమయానికి గురవుతన్నారన్నారు. నియమాలను ఏజెన్సీకి అప్పగించడంతో అనేక మంది అర్హులైన అభ్యర్థులు నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఇట్టి ఉద్యోగ నియమాకాలు జిల్లా కలెక్టర్ నేతత్వంలో డీఎస్సీ ద్వారా ఎంపిక చేయాలన్నారు. ఎంతోమంది నిరుద్యోగులకు న్యాయం చేసే విధంగా ఉంటుందని అతి నియమాకాలు జిల్లా కలెక్టర్ నేతత్వంలో కమిటీ వేసి కమిటీ ద్వారా రిజర్వేషన్, మెరిట్ ప్రాతిపదికన ఉద్యోగాల నియామకాలు చేపట్టిన ట్లయితే ఎలాంటి అవకతవకలకు అవకాశం ఉండదన్నారు. కలెక్టర్ స్పందించి ఔట్సోర్సింగ్ ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా ఎంపిక చేయాలని కోరారు.

ఎస్సారెస్పీ కాల్వ మట్టిని లూటీ

మామూళ్ల మత్తులో అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మున్సిపాలిటీ శివారులోని నీలగిరిస్వామి తండాలో ఎస్సారెస్పీ కాలువ మట్టిని అక్రమార్కులు యథేచ్ఛగా దోచుకుంటున్నారు. అధికారులు మాత్రం మామూళ్ల కార ణంగానే చూసీ చూడ నట్లుగా వ్యవహరిస్తూ వుండటంతో ఈ దందా ఇష్టారాజ్యంగా జరుగు తుందని స్థానికులు చెబు తున్నారు. ఈ తతంగం అంతా




అధికారులకు చెప్పే చేస్తున్నారని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో మట్టి దందా జరుగుతున్న అధికారులు, యంత్రాంగం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ పొలాలను కాపాడాలని రైతులు కోరుతున్నారు. ఎస్సారెస్పీ కాలువ మట్టిని రక్షించి, రైతుల పంట పొలాలను కాపాడాల్సిన అధికారులే అక్రమార్కులతో చేతులు కలిపి మట్టి దందాకు అండగా నిలుస్తున్నారు. అనుమతుల పేరుతో అందినకాడికి దోచుకుంటున్నారు. కాల్వ గట్టున ఉన్న మట్టిని జెసిబి, హిటాచి యంత్రాలతో అక్రమ తవ్వకాలు జరిపి మట్టిని.. లారీలు, ట్రాక్టర్లలో తరలిస్తూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. ఈ అక్రమ దందా గురించి స్థానికులు రెవెన్యూ, ఎస్ఆర్ఎస్పి, పోలీస్, ఇరిగేషన్ అధికారులకు తెలిసినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ అక్రమార్కులకు అండగా నిలవడంపై ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

'కస్తూర్బా' నియామకల్లో పారదర్శకత పాటించాలి

ఎన్‌హెచ్ఆర్‌సి డిమాండ్

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో త్వరలో చేపట్టనున్న హెడ్ కుక్, స్వీపర్ కం శానిటరీ వర్కర్, నైట్ వాచ్‌మెన్ పోస్టుల భర్తీలో పారదర్శకతను పాటించాలని నేషనల్ హ్యూ మన్ రైట్స్ కమిటీ (ఎన్ హెచ్ఆర్‌సి) పర్వతగిరి మండల శాఖ పక్షాన పర్వతగిరి మండల తహసిల్దార్ వెంకట స్వామికి గురువారం మెమొ రాండం



సమర్పించారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండల ఎన్‌హెచ్ఆర్‌సి సభ్యులు గారే జయరాజ్, జేరిపోతుల వంశీ క్రిష్ణలు మాట్లాడుతూ గతంలో కస్తూర్బా పాఠశాలల్లో చేపట్టిన నియామకాల్లో అనేక అవకతవకలు జరిగినట్లుగా ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, ఈసారి ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా నియామకాలు చేపట్టాలన్నారు. ప్రధానంగా రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా అర్హులైన అభ్యర్థులను ప్రతిభ ఆధారంగా మాత్రమే ఎంపిక చేయాలని వారు కోరారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

నవ తెలంగాణ-వెంకటాపురం

కేరళ రాష్ట్రం వాహనాలు, బాధితుల సహాయార్థం సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో గురువారం విరాళాలు సేకరించారు. సేకరించిన విరాళాలను కేరళ సహాయనిధికి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ విరాళా సేకరణలో మండల కార్యదర్శి కుమ్మరి శీను, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గ్యానం వాసు, నాయకులు ఆదినారాయణ, మాణిక్యం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

నేడు జరగబోయే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఐటిడిఏ పిసా కోఆర్డినేటర్ కొముర౦ ప్రభాకర్ తెలిపారు. సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ఉదయం ఏటూరునాగారం బస్టాండ్ నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు ఆదివాసి సంఘాలు నాయకులు ఆదివాసి ప్రజలతో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఐటిడిఏ కార్యాలయావరణలో ప్రాజెక్ట్ అధికారి చిత్రమిశ్ర ఆధ్వర్యంలో కొమురం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి జెండా ఆవిష్కరణ చేయడం జరుగుతుందన్నారు.

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ శివారు ఎస్సారెస్పీ కెనాల్ సమీపంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ ఎస్ ఈ సూపర్ఇండెంట్ ఇంజనీర్ మధుసూదన్‌రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులు విద్యుత్ శాఖ ద్వారా కరెంటు ఆదా చేసుకోవడానికి కెపాసిటర్లు వాడినట్లయితే ఇలాంటి ప్రయోజనం వస్తుందో వారికి వివరించారు. విద్యుత్ శాఖ డీఈటీ ఆనందం వరంగల్ రూరల్ డీఈ బిక్షపతి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించినట్టు తెలిపారు. తమ వ్యవసాయ



బోరుపావుల వద్ద ఎలాంటి సమస్యలు ఉన్న స్థానిక లైన్మెన్‌కు సమాచారం ఇచ్చి విద్యుత్ సమస్యను పరిష్కరించుకోవాలని, స్వతహాగా విద్యుత్ స్తంభాలను ఎక్కి ప్రమాదాలకు గురికావద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ తరుణ్, ఇల్లంద శాఖ సిబ్బంది విద్యుత్ సిబ్బంది స్థానిక రైతులు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ ప్రకాష్

నవతెలంగాణ-నర్సంపేట

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ ఐ.ప్రకాష్ అన్నారు. గురువారం పట్టణంలోని ఒకటొవ సబ్ సెంటర్‌లో కుమ్మరికుంట కాలనీ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అరుణ్ చంద్ర, రాజేంద్రప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ రామలింగయ్య హెల్త్ అసిస్టెంట్ సంజయ్, ఏఎన్ఎం సునీత, ఆశా కార్యకర్తలు వివిధ విభాగాల అధికారులు,పలు రాజకీయ నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని వల్లభ్‌నగర్‌లోని మినీ స్టేడియంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన,క్రీడల వరంగల్ జిల్లా అధికారి సత్యవాణి, నేటి మొక్కలే రేపటి వక్షాలని,మొక్కలు నాటడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, పర్యావరణ సమతూల్యం చేయడంలో మొక్కలు కీలకమన్నారు . భవిష్యత్తులో క్రీడాకారులకు, వాకర్స్ కు, క్రీడను వీక్షించే అభిమానుల ఆరోగ్యానికి ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో నర్సంపేట మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు నల్ల శివశంకర్ రెడ్డి, నర్సపేట మండల కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు, మాజీ కౌన్సిలర్ పుల్లూరి స్వామిగౌడ్ పాల్గొన్నారు. గీతాంజలి హైస్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, క్రీడాకారులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్టేడియం కబడ్డీ కోచ్ యాట



రవికుమార్ ముదిరాజ్, స్టేడియం రెజ్లింగ్ కోచ్ సిరపురపు మహేష్, నర్సంపేట జోన్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు సోనబోయిన సారంగపాణి, నర్సంపేట డివిజన్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి గుండేటి రవీందర్, వరంగల్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ సహాయ కార్యదర్శి కోట రాంబాబు, జిల్లా రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉడుతల శ్రీకాంత్ ముదిరాజ్ పాల్గొన్నారు.

పర్వతగిరి : పర్వతగిరి మండలంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం జోరుగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్‌లు జమాల్‌పురం, తురుకల సోమారం గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. జమాల్‌పురం గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా సాయిబాబా గుడిలో మొక్కలను నాటారు. అలాగే టి.సోమారం గ్రామంలోని గుంటూరుపల్లి ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా జరిగిన పనులను పరిశీలించి వనమహోత్సవం లో స్కూల్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుశీల్ కుమార్, హెచ్ఎంలు శ్రీనివాస్, సాంబయ్య, ఈ సి కె.రాజు, ఎంఎల్‌హెచ్ పి డాక్టర్ రమ, సిసి రవీందర్ రాజు, పంచాయతీ కార్యదర్శులు శ్వేత, మమత, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఏ ఎం ఎం లు, ఆశా వర్కర్లు, గ్రామ సమాఖ్య లీడర్లు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి : వర్ధన్నపేట ఎస్సైలు

ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కషి చేయాలని వర్ధన్నపేట ఎస్సైలు ప్రవీణ్ కుమార్,రాజు అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని పుష్కోస్ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార ్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని బుధరావుపేట గ్రామంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో గురువారం స్వచ్ఛతనం-పచ్చదనం కార్యక్రమాన్ని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట సిఐ రాజగోపాల్, ఖానాపురం ఎస్ఐ సిహెచ్ రఘుపతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా 350 నీడనిచ్చే మొక్కలతో పాటు పలు పండ్ల మొక్కలను పూల మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఈగల భారతి, ఎంపీఓ సునీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి దోమల రజిత, అటవీశాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ బందంతోపాటు పాఠశాల విద్యార్థి విద్యార్థులకు పాల్గొన్నారు.

రుణమాఫీ కాని రైతుల ఆందోళన

నవతెలంగాణ-మంగపేట

బ్యాంకు అధికారుల తీరుతో ఆ రైతులు ఆగ్రహించి ఆందోళనకు దిగిన సంఘటన మండలంలోని మల్లూరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకులో చోటు చేసుకుంది. సంఘటన వివరాలు ఇలా వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రుణ మాఫీ చేయడంతో ఖాతాదారులైన రైతులు వారం రోజులుగా బ్యాంకుల చుట్టూ తిరుగుతూ రుణమాఫీ ధవీకరణ పత్రాలు బ్యాంక్ అధికారులకు అందజేస్తూ రుణాల మాఫీ చేయించుకుంటున్నారు. ఈ క్రమంలో బ్యాంకుకు వచ్చే రైతుల పట్ల అధికారులు జవాబుదారీగా వ్యవహరించక పోవడమే గాక రుణమాఫీ విషయంలో బ్యాంకు అధికారులను ప్రశ్నించే రైతుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ



నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తుండటంతో ఆగ్రహించిన మల్లూరు, కొత్త మల్లూరు, నర్సింహసాగర్ తదితర గ్రామాలకు చెందిన సుమారు వందకు పైగా రైతులు బ్యాంకులో ఆందోళనకు దిగారు. మండల వ్యవసాయ అధికారి చేరాలుకు రైతులు ఫిర్యాదు చేయడంతో బ్యాంకుకు చేరుకున్నఆయన మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్‌లతో మాట్లాడి రైతులను శాంతింప చేశారు. ఈ విషయంలో బ్యాంకు మేనేజర్ శివను వివరణ కోరగా మల్లూరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకుకు 353మంది రైతులకు సుమారు 1కోటి90లక్షల రూపాయలు రుణమాఫీ నిధులు వచ్చాయని వారం రోజులుగా బ్యాంకు పరిధి గ్రామాల్లోని 250 మందికి రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రెండు రోజులుగా ఫీల్డ్ ఆఫీసర్ సెలవులో ఉండడంతో మిగిలిన రైతులకు చెందిన ఖాతాలలో రుణమాఫీ డబ్బులు జమ చేయలేదని ఈ విషయం రైతులకు చెప్పినా వినకకుండా ఆందోళనకు దిగారని అన్నారు. సోమ, మంగళవారం వరకు అందరి ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ చేస్తామని ఈ సందర్భంగా మేనేజర్ శివ తెలిపారు.

మొక్కలు నాటి అడవులను సంరక్షించాలి

తాడ్వాయి ఎఫ్‌డీఓ సి వజ్రారెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలో టెరిటోరియల్ అటవీశాఖ కార్యాలయంలో ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ (ఎఫ్డిఓ) ఆధ్వర్యంలో ఎఫ్ఆర్ఓ కోట సత్తయ్య అటవీ శాఖ కార్యాలయంలో గురువారం ఘనంగా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీశాఖ కార్యాలయంలో పిచ్చి మొక్కలను తొలగించారు.కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యాలయం సిబ్బంది మొత్తం ప్రతి ఒక్కరు ఒక్కొక్కరికి ఒక్కో ముక్క చొప్పున కార్యాలయం పరిసరాలు మొత్తం నాటారు. నాటిన ప్రతి మొక్కకు ఒక అధికారి సంరక్షించే బాధ్యత



తీసుకున్నారు. 32మంది ఫారెస్ట్ అధికారులు 32 మొక్కలు నాటి,, ఒక్కో మొక్కకు ఒక్కో ఫారెస్ట్ అధికారి బాధ్యత తీసుకున్నాడు. అనంతరం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ సి వజ్రారెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటి, అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు ఉచ్చ సంపాదన సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో టెరిటోరియల్ అటవీశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గోవిందరావుపేట : మండలంలోని పసర గ్రామంలోని పసర రేంజ్, మేడారం రేంజ్ కార్యాలయాల్లో గురువారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని రేంజ్ అధికారులు మాధవి శీతల్, ఎల్లయ్యల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారులైన మాధవి శీతల్, ఎల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంతో ఎంతో ప్రయోజనం ఉందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు మరియు బీట్ ఆఫీసర్లు బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలి

నవతెలంగాణ-నర్సంపేట

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) మండల అధ్యక్షులు కుమ్మరి రాజు అధ్యక్షతన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కార్యాలయం ఎదుట ఒక్కరోజు సమ్మె సఫాయి బంద్ పేరుతో నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ (ఎం) మండల కార్యదర్శి కొరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్ల సహాయ కార్యదర్శిగా నియమించాలని రూ.5లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలని, పీఆర్సీలో పంచా యతీ ఉద్యోగులకు అవకాశం కల్పించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ చేపట్టిన ధర్నాలో రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బోళ్ల పరశురాములు, మండల ఉపాధ్యక్షులు వేల్పుల రవి, దవడ పద్మ, కోశాధికారి పామనూరి రవి, కుమ్మరి కుంట్ల సదానందం, రాంబాబు, లత, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలలో పనిచస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు నెలసరి వేతనం 19500 ఇవ్వాలని సిఐటియు మండల అధ్యక్షులు



ఉస్మాన్ పాషా అన్నారు. ఈ సందర్భంగా వారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సిఐటియు ఆదేశాల మేరకు ఒక్కరోజు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకువచ్చిన 51వ జీవో రద్దుచేసి 61 జీవోను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బోడ వీరన్న కార్యదర్శి గుగులోత్ బిక్షపతి, సహకార కార్యదర్శి అందె విజయ్, మండల మహిళ అధ్యక్షులు వెంకటమ్మ, ఉపాధ్యక్షులు శైలజ, మహిళా సహకార కార్యదర్శి వెంకట సోమక్క, సభ్యులు రషీద్ మోహన్, కనకయ్య, నరసయ్య నరసింహ, సమ్మక్క, మాణిక్యం పాల్గొన్నారు.

పర్వతగిరి : తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) పర్వతగిరి మండల శాఖ అధ్యక్షులు నకిరేకంటి రామచందర్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎంపీడీవో కార్యాలయం ముందు పంచాయతీ ఉద్యోగ కార్మికుల ఒక్కరోజు సమ్మె సపాయి బంద్ పేరుతో నిర్వహించారు. ఈ సమావేశంలో బాగంగా యూనియన్ మండల అధ్యక్షులు నకిరేకంటి రామచందర్ మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో శంకర్ నాయక్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వడ్డే కుమార్,మండల ప్రధాన కార్యదర్శి చీదుల రజిని బాబు, కార్యదర్శి ఒగ్గు మల్ల రాజసాగర్, గజ్జల మౌనిక, ప్రభాకర్, మహేందర్, కుమార్ యాకమ్మ లక్ష్మి పాల్గొన్నారు.

నెక్కొండ : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య అన్నారు. నెక్కొండ మండల పరిషత్ కార్యాలయం ఎదుట యూనియన్ మండల అధ్యక్షులు భూక్య నరేష్ అధ్యక్షతన ఒక్కరోజు సమ్మె సఫాయి బంద్ పేరుతో గురువారం ధర్నా కార్యక్రమాన్నియ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకటయ్య హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెలకలపల్లి వీరస్వామి, ఈదునూరి సాయిలు, మదార్, రామనుజన్, వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, పాషా, శివరాజ్, రవి, కిషోర్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రెడ్ రిబ్బన్ ధరించి న్యాయవాదుల నిరసన

నవతెలంగాణ -నర్సంపేట

జనగాం పోలీస్ స్టేషన్లో ఒక కేసు విషయంలో మాట్లాడటానికి వెళ్లిన అమత రావు, కవిత న్యాయవాద దంపతులపై పోలీసుల దాడిని నిరసిస్తూ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు కోర్టు విధులు బహిష్కరిస్తూ రెడ్ రిబ్బన్‌తో నిరసన కార్యక్రమం తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి మాట్లాడుతూ న్యాయవాదులపై పోలీసుల దాడి అమానుషమన్నారు. రెండ్రోజుల పాటు ఈ నిరసన తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు అంబటి శ్రీనివాస్, తండా సారంగపాణి,తొగరు నర్సింహారెడ్డి,గుళ్ల ప్రభాకర్, మోటూరి రవి, కొంగరి రాజు, బొట్ల పవన్, కంసానీ అశోక్, బొడ్డుపేల్లి అజయ్, పొనుగోటి అజయ్, దాస్యం రంగనాథ స్వామి, మాంకాలి ప్రభాకర్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

మండల ప్రత్యేకాధికారి ఉషాదయాల్

నవతెలంగాణ-నెక్కొండ

వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జేడిఏ, మండల ప్రత్యేకాధికారి ఉషాదయాల్ అన్నారు. మండలంలోని అప్పల్ రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురు వారం స్వచ్ఛతనం పచ్చ దనంలో భాగంగా



ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. విద్యార్థులు చైతన్యవంతులైనప్పుడే తాము రక్షించబడటంతోపాటు ఇరుగుపొరుగు వారికి అవసరమైన సహకారాం అందించగల్గుతామన్నారు. స్వచ్ఛతనం పచ్చదనం ఉన్నచోట అందరూ సంతోషంగా జీవిస్తారన్నారు. సమావేశం అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యమంలో గ్రామ ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్, గ్రామ కార్యదర్శి నరేష్, ప్రధానోపాధ్యాయులు రవీందర్, సుధాకర్, ఉపాధ్యాయులు శ్రావణ్‌కుమార్, రవీంద్రనాథ్, శ్రీనివాసాచారి, అంగన్‌వాడీ టీచర్లు మహేశ్వరి, సుజాత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం నాలు గవ రోజు పడమర కోటలో మోరీలలో పేరుకు పోయిన చెత్తను తొల గించారు.ఈ సందర్భంగా నాయకులు,



మున్సిపల్ సిబ్బంది ప్రభుత్వ హెల్త్ సెంటర్ ఆవరణలో శ్రమదానం చేసారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నిరంజన్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బోయిని దూడయ్య, వార్డు ఆఫీసర్ మౌనిక బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి బేడద వీరన్న నాయకులు ముఖబీర్, బంగారి, అభిషేక్, డేవిడ్ రాజు, నళిగంటి విజయ్, రజిత, క్రాంతి పాల్గొన్నారు.

ఆధార్ తప్పిదాలను సరిచేసి పంట రుణాలు అందించాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-నల్లబెల్లి

సహకార సంఘంలో రైతుల పంట రుణ ఖాతాలకు ఆధార్ అనుసంధానం చేయడంలో జరిగిన తప్పులను సరిచేసి పంట రుణమాఫీ వర్తించేలా అధికారులు చర్య తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి కోరారు. మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో చిట్యాల తిరుప తిరెడ్డి మాట్లాడుతూ ఆధార్ తప్పిదాలను వెంటనే సరిచేసి రైతులు నష్టపోకుండా



రుణమాఫీ వర్తించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. 2016 నుండి ఇప్పటి వరకు పంట రుణాల 200లో జరిగిన తప్పిదాలపై విచారణ జరిపి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకొని ఆధార్ సీడింగ్‌లో ఆధార్ సంఖ్యని తప్పుగా నమోదు చేసిన సహకార సంఘం సిబ్బంది మీద విచారణ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మాలోతు చరణ్ సింగ్, మోహన్, బౌసింగ్, మండల నాయకులు జిల్లా మునీందర్, కట్టయ్య, ఇంద్రారెడ్డి, ఫుల్ సింగ్, రాయసాబ్, బత్తిని మల్లయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల అలసత్వం వహించొద్దు

నవతెలంగాణ-పర్వతగిరి

విధుల పట్ల ఎవరూ అలసత్వం వహించవద్దని మండల ప్రత్యేక అధికారి, డిసిఓ సంజీవరెడ్డి సూచించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్య క్రమంలో భాగంగా గురువారం మండల ప్రత్యేకాధికారి బి. సంజీవరెడ్డి పీహెచ్‌సి (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం)ని సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలపై డాక్టర్‌ను అడిగి



తెలుసుకున్నారు. ఎవరు కూడా విధుల పట్ల అలసత్వం ప్రదర్శించకూడదని అందరు విధులకు సక్రమంగా హాజరు కావాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్ నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఎంఎల్‌హెచ్ పి ఝాన్సీ, ఆశ వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు రఘు, మాధవుడు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న వైద్య ఉద్యోగులకు సన్మానం

నవతెలంగాణ-చెన్నారావుపేట

బదిలీపై వెళ్లిన వైద్య ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. గురువారం మండల కేంద్రంలోని ఆశాజ్యోతి మండల సమైఖ్య కార్యాలయంలో ప్రేమ్ హెల్పింగ్ ట్రస్ట్ చైర్మన్ నర్మెట ప్రేమ్‌కుమార్ ఆదేశాల మేరకు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటీవల బదిలీపై వెళ్లిన స్టాఫ్ నర్స్ స్వరూప, జల్లి గ్రామ ఏఎన్ఎం ప్రసన్నలను శాలువాలు



కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కోర్డినేటర్ నర్మెట యాదగిరి మాట్లాడుతూ వైద్య ఉద్యోగులు కరోనా సమయంలో గ్రామాల్లో, ఆరోగ్య కేంద్రంలో టెస్టులు చేస్తూ ఎంతో మందికి సేవలు అందించి మండల ప్రజల మన్ననలు పొందారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల సమైఖ్య సిసిలు కట్టయ్య , మంజుల, ఉమ, ఎంఆర్పిఎస్ డివిజన్ అధ్యక్షులు ఆకులపెల్లి ఉప్పలయ్య, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు మాదాసి ప్రవీణ్, మాజీ అధ్యక్షులు జంగిలి కిరణ్, బారపాక నవీన్, సీఆర్పిలు కందిక శిల్ప, హేమలత, నర్మెట ప్రజ్వల్, బొక్కల బుజ్జమ్మ, రమ, చింత కవిత, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని మూడో వార్డులోని అంగన్వాడి కేంద్రంలో గురువారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ అజ్మీర లలిత ఆధ్వర్యంలో 20మందికి పైగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో భాగంగా చిన్నారులకు పౌష్టిక ఆహారంతో పాటు పలుమార్లు సాముహిక విద్యాభ్యాసం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొండేటి అనిత సత్యం, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

డాక్టర్ కీచక పర్వం !

జిజిహెచ్ నర్స్‌పై అసభ్య ప్రవర్తన !

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ లోని గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో బుధవారం రాత్రి ఒక నర్స్‌పై డ్యూటీలో ఉన్న వైద్యు డు అసభ్యంగా ప్రవర్తించగా ఆమె చేసిన ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించినట్లు జిజిహెచ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు గురువారం తెలిపారు. రాత్రి వేళలో ఓ పేషెంట్‌కు సర్జరీ చేయాల్సి ఉండగా సీనియర్ ఎండి ఫిజీషియన్ ఒపీనియన్ సంతకం అవసరం ఉంది.ఈ సందర్భంలో సంతకం కోసం సదరు నర్సు కేసు షీట్ తీసుకొని ఎండి డాక్టర్ వద్దకు వెళ్లారు. అదే సమయంలో గదిలో ఒంటరిగా ఉన్న వైద్యుడు ఆమెపై అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆమె ఆరోపణ చేసింది. వెంటనే జిజిహెచ్ సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు ఆర్ఎంఓ డాక్టర్ జగదీష్ , మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లకావత్ వెంకన్న, హెచ్ఓడి వైద్యులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సదరు వైద్యుడి ప్రవర్తనపై జిల్లా కలెక్టర్ ఎస్పీకి వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు నివేదిక సమర్పించారు. వైద్యాధికారుల నివేదిక అందిన వెంటనే సదరు వైద్యుని పై చర్య తీసుకుంటామని సూపరిండెంట్ తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించ నున్నట్లు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సంబంధిత అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించడానికి సమన్వయంతో కలిసి పని చేయాలని ఆదేశించారు. వేడుకలకు వచ్చే, స్వాతంత్ర సమరయోధులు, సీనియర్ సిటిజన్స్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,అతిధుల కోసం ప్రోటోకాల్ ప్రకారం ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగుల వివరాలు అందించాలన్నారు. పోలిస్ సిబ్బంది గ్రౌండ్ పరేడ్ కు సంబంధించి ఏర్పాట్లను, అతిధులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి అలివేలు, ఏసీబీ చెన్నయ్య, జడ్పీ సీఈవో నర్మదా, డీఈఓ రామారావు, సీపీఓ సుబ్బారావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన గోపాల్, అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గొత్తికోయ మహిళపై కర్రతో దాడి

మహిళ మృతి

నవతెలంగాణ-తాడ్వాయి

అక్రమ సంబంధం వివాదంలో (35) ఏళ్ల గుత్తి కోయ మహిళను కర్రలతో కొట్టి చంపిన సంఘటన ములుగు జిల్లా తాడ్వాయి మండలం, నార్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోగల తక్కలగూడెం గుత్తి కోయగూడెంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నార్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని తక్కలగూడెం గ్రామంలో కోరం మంగమ్మ (35), తన భర్త మంగయ్యతో సోయం కమల అక్రమ సంబంధం పెట్టుకున్నదని కోరం మంగమ్మ ఆగ్రహం వ్యక్తం చేసింది. నానా బూతులు తిట్టింది. ఇది గమనించిన సోయం కమల తనను తిట్టిందని కారణం చేత కర్రలతో కోరం మంగమ్మను కొట్టింది. కోరం మంగమ్మ తెల్లవారే సరికి మతి చెందింది. విషయం తెలుసుకున్న పస్రా సీఐ రవీందర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని, మతురాలి కొడుకు కోరం మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-బయ్యారం

గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గురువారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు ర్యాలీతో వెళ్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేయడం జరిగింది. సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న హాజరై మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులను తక్కువ వేతనం ఇస్తున్నారని అన్నారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, జీవో-51 ని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చెపడతామని హెచ్చరించారు. అనంతరం ఎంపీఓకు మెమోరండం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లతీఫ, ఏకాంబరం, రాంబాబు, రాంబాబు, శ్రీను, వెంకన్న, చంద్రకళ, శివ, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

అవయదానం చేసేందుకు ముందుకు రావాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ



నేత్రదానం చేయడం వలన మరో ఇద్దరు అంధులకు చూపునిచ్చి అమరజీవిగా నిలుస్తారని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోన్‌రెడ్డి మల్లారెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం రాపాకపల్లి గ్రామానికి చెందిన కందుకూరి అంకిత (20) అనారోగ్యంతో నగరంలోని ఎంజీఎం హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ గురువారం మరణించారు. సమాజ హితం కోరి అంకిత తల్లిదండ్రులు నేత్రదానం చేయుటకు ముందుకు రాగా అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది ఎల్వీ ప్రసాద్ నేత్ర సేకరణ నిపుణుడు రాజేంద్రప్రసాద్ ద్వారా అంకిత నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ అవయవ దాన వారోత్సవాలు ఆగస్టు 7 నుండి 13 వరకు జరుగుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ నేత్ర అవయవ శరీర దానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అవయవ దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. అవయవ దానం చేసేవారు మరిన్ని వివరాలకు 8790548706గల ఫోన్ నంబర్‌లో సంప్రదించాలన్నారు. అనంతరం సామాజిక బాధ్యతగా నేత్రదానం చేసేందుకు ముందుకు వచ్చిన అంకిత కుటుంబ సభ్యులకు అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలిపి నేత్రదాన సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో బంధుమిత్రులు కుమారస్వామి, రామస్వామి, సుధాకర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు యాదవ్ కార్యవర్గ సభ్యులు ఉపేందర్ రెడ్డి, రాజమౌళి, రాజేంద్రప్రసాద్, కేదారి, పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

సీఐ బండారి కుమార్

నవతెలంగాణ-వెంకటాపురం



పాఠశాలలో విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐబండారి కుమార్ హెచ్చరించారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ర్యాగింగ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో తెలంగాణ ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్ 1997గురించి విద్యార్థులందరికీ వివరించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే తీసుకునే చర్యల గురించి హెచ్చరించారు. బాధితులను డయల్ 100 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1800-180-5522 సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్సై కే. తిరుపతి రావు, ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

గోవిందరావుపేట : కళాశాల, పాఠశాల అధ్యాపకులు, యజమానులు ర్యాగింగ్ జరగకుండా చూసుకోవాలని, కళాశాలలు, పాఠశాలలలో నూతనంగా వచ్చిన విద్యార్థులపై ర్యాగింగ్ కు పాల్పడం చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఏ కమలాకర్ అన్నారు. గురువారం మండలంలోని పసర గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వ్యాధిపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎస్ ఐ మాట్లాడారు. కొత్తగా వచ్చిన విద్యార్థులకు హాని చేయదలచుకున్న వారిపై ర్యాగింగ్‌కు సంబంధించిన కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.

విద్యుత్ స్తంభంతో పొంచి వున్న ప్రమాదం





నవతెలంగాణ-వాజేడు

అధికారుల, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల అంగన్వాడి చిన్నారులకు ప్రమాదం పొంచి ఉంది. మండలంలోని ఘనపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి సమీపంలో సీసీ రోడ్డు మధ్యలో కరెంట్ స్తంభం ఏర్పాటు చేశారు. స్తంభం చుట్టూ ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టక పోవడంతో, అంగన్వాడికి సమీపంలో కరెంటు స్తంభం ఉండడం వల్ల ఎడతెరిపి లేని వర్షాలతో విద్యుత్ స్తంభానికి కరెంట్ సరఫరా అయి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కరెంట్ స్తంభం చుట్టూ చిన్నారులు ఆడుకుంటున్నారు.తక్షణమే అధికారులు స్పందించి, రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని, అంగన్‌వాడీ పక్కనే ఉన్న బురద గుంతను పుడ్చాలని,తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం, ప్రజాతంత్ర యువజన సంఘం మండల నాయకులు కుర్సం ప్రవీణ్, పూనెం కష్ణ బాబు అధికారులను కోరారు.



బస్టాండ్ సమీపంలో ఖాళీ స్థలానికి టెండర్లు

- ఆర్టీసీ డీఎం బి. తిరుపతి

నవతెలంగాణ-వెంకటాపురం

స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్న 8 దుకాణాలకు(ఖాళీ స్థలం) ఈ నెల 9న టెండర్లుకు ఆహ్వానించినట్లు భద్రాచలం టీజీఎస్ఆర్టిసి డిపో మేనేజర్ బి. తిరుపతి పేర్కొన్నారు. గురువారం స్థానిక బస్టాండ్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడారు. టెండర్లలో పాల్గొనేవారు తప్పనిసరిగా ఎస్టీలై ఉండాలన్నారు. దుకాణ నిర్వహణకు నిర్ణయించిన ఈఎండితో పాటు, రూ885 డిడి సైతం జత చేయాలన్నారు. ఈడిడి అకౌంట్ ఆఫీసర్ ఖమ్మం పేరుతో ఉండాలన్నారు. టెండర్లు శుక్రవారం ఉదయం 10:30 నుండి 2 గంటల వరకు భద్రాచలం ఆర్టీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాక్సులో వేయాలన్నారు. అటెండర్లు మూడు గంటల నుండి 5 గంటల వరకు తెరిచి దుకాణ నిర్వాహకులకు కేటాయించడం జరుగుతుందన్నారు.

ఈ స్థలం ఆర్టీసీదే.. అందుకే చట్టపరమైన టెండర్లు ఆహ్వానిస్తున్నాం

ఈ స్థలం తమకు చెందిన అంటూ మండలానికి చెందిన ఓ వ్యక్తి ఎవరు టెండర్లకు వెళ్లవద్దు అంటూ దుకాణదారులకు తెలుపుతున్నాడు. ఈ స్థలం ఆర్టీసీకి చెందిందని, గత కొన్ని సంవత్సరాలుగా దుకాణ నిర్వహణకు టెండర్ ప్రక్రియ ద్వారా కేటాయిస్తున్నామని తెలిపారు. ఎవరు అపోహలు నమ్మొద్దని టెండర్ ద్వారా దుకాణం దక్కించుకున్న నిర్వాహకులకు, 45 రోజుల్లో ఆ స్థలంలో ఉన్న షాపులను తొలగించి, టెండర్ లో దుకాణం దక్కించుకున్న వ్యక్తికి కేటాయించడం జరుగుతుందన్నారు.

కాళేశ్వరం శ్రావణమాసం ఆదాయం రూ.85000

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీకాళేశ్వర ముక్తేశ్వర దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా లక్ష పత్రిక పూజ సందర్భంగా ఒక్కరోజు గురువారం 85 వేల ఆదాయం వచ్చినట్టు దేవస్థానం ఈవో మారుతి సూపరింటెండెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శ్రావణమాసం సందర్భంగా శ్రీ కాలేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు జరుగుతున్నాయని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని అన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శుక్రవారం ఆగస్టు 09, 2024
www.navatelangana.com

చిత్రాలేఖనం పోటీలకు ఆహ్వానం

ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కేకన్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అన్ని పాఠశాల 1-10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు మహబూబాబాద్ జిల్లా పోలీస్‌శాఖ తరపున చిత్రాలేఖనం పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తెలిపారు. ఈనెల 8వ తేదీ నుండి 13వ తేదీ సాయంత్రం వరకు ఫోటో చిత్రికరించి సమీప పోలీస్ స్టేషన్‌లో వివరాలతో పాటు సమర్పించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లలో సమర్పించిన చిత్రాలను పరిశీలించి బహుమతులు కేటాయిస్తారని అన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.5000, రెండవ బహుమతి రూ.3000, మూడవ బహుమతి రూ.2000 అందజేస్తామని తెలిపారు. పోలీస్ స్టేషన్లో సమర్పించిన పెయింటింగ్‌లను మహబూబాబాద్ జిల్లా పోలీస్‌శాఖ ఏ పద్ధతిలోనైనా ఉపయోగించుకునే హక్కు కలిగి ఉంటారని తెలిపారు.

లయన్స్ క్లబ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్



నవతెలంగాణ-పెద్దవంగర

లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన రాంపాక రాజు ఇటీవల జరిగిన ఓ రోడ్డు ప్రమాదానికి గురై, హన్మకొండలో చికిత్స పొందుతున్నారు. గురువారం విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు రూ. 11వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడు ముందంజలో ఉంటుందన్నారు. కేరళ వరద బాధితులకు కోసం ఇటీవల రూ. 5 కోట్లు అందజేసి లయన్స్ క్లబ్ మరోసారి దాతృత్వం చాటుకుందని తెలిపారు. రాబోయే రోజుల్లో మండలంలో లయన్స్ క్లబ్ సేవలను విస్తృతం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఏదునూరి రేణుక, కోశాధికారి రాపోలు శ్రీనివాస్, సభ్యులు జలగం సతీష్, అనపురం రవి గౌడ్, ఎర్ర వెంకన్న, మల్లికార్జున చారి, ఎడవెల్లి మధుసూదన్ రెడ్డి, మంజుల, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్ నిర్మాణాన్ని ఆపాలి

వాకర్స్ అసోసియేషన్



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ పట్టణ కేంద్రంలోని యతి రాజారావు పార్కులో నిర్మించే వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని నిలిపివేయాలని వాకర్స్ అసోసియేషన్, స్థానిక ప్రజలు, క్రీడాకారులు కోరారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ ప్రతీరోజు పట్టణ కేంద్రానికి చెందిన ప్రజలు వాకింగ్ చేయడానికి, యువకులు క్రికెట్ ఆడడం, పిల్లలు ఇతర ఆటలు ఆడడానికి పార్కు వచ్చే ప్రజలు అధిక సంఖ్యలో రావడం జరుగుతుందని అన్నారు. పార్కులో ప్రభుత్వ ప్రైవేటు సభలను, దసరాకు సంబంధించిన ఉత్సవాలను,స్టేట్ టోర్నమెంట్స్ లాంటివి నిర్వహిస్తున్నారని అన్నారు. వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను చేపట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పార్కు వెనకాల స్థలం ఉన్నదని అట్టి స్థలాన్ని కాదని ఆడుకునే ఆట స్థలంలో వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని చేపట్టడంలో ఆంతర్యం ఏమిటని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే పార్కు నిర్మాణం పనులను ఆపకుంటే ఆందోళన కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు.

ఆర్టీసీ బస్సులో వృద్ధురాలి మృతి

నవతెలంగాణ-తొర్రూరు

ఆరోగ్యం బాగాలేదని తొర్రూరు ఆసుపత్రికి ఆర్టీసీ బస్సులో వస్తున్న ఒక మహిళ బస్సులోనే మృతి చెందిన ఘటన గురువారం తొర్రూరులో చోటుచేసుకుంది. మృతురాలి కూతురు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం... రాయపర్తి మండలం పెరికేడు గ్రామానికి చెందిన మామిండ్ల గౌరమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో బాధపడుతోంది. కూతురు తల్లిని తీసుకొని ఆటోలో రాయపర్తి వరకు చేరుకొని అక్కడి నుండి ఆర్టీసీ బస్సులో తొర్రూరుకు వస్తున్న క్రమంలో బస్సులోనే మృతి చెందింది. గమనించిన ప్రయాణికులు స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించినట్టు తెలిపారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

తహసీల్దార్‌కు టీయూడబ్ల్యూజే(ఐజేయూ) వినతి



నవతెలంగాణ-బయ్యారం

ఏజెన్సీ ప్రాంతంలోని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మగాని మధు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్ డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రం లోని గాంధీ సెంటర్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకూ ర్యా లీ చేపట్టి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మగాని మధు మాట్లాడుతూ.. మండలంలో ఎన్నో ఏళ్ల తరబడి జర్నలిస్టులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ గత ప్రభుత్వాలు విలే కరులను విస్మరించాయని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మండలంలో పనిచేసే ప్రతీ విలేకరికి అక్రిడిటేషన్ కార్డుతో సంబంధం లేకుండా ప్రతీ ఒక్క వర్కింగ్ జర్నలిస్ట్ కు ఇంటి స్థలం, ఉచిత ఇళ్ళు, కార్పొ రేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం కై హెల్త్ కార్డులు, ప్రయివేటు విద్య సంస్థలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్ మాట్లాడుతూ..జిల్లాలో పని చేసే ప్రతీ విలేకరుల సేవలను తెలంగాణా ఉద్యమంలో వినియోగించుకొని స్వ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడిచినా విలేకరుల సమస్యల పై దృష్టి సారించడంలో విఫలమయ్యారని అన్నారు. ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎన్నికల మేనిఫెస్టోలో విలేకరులకు న్యాయం చేస్తామని, ఇంటి స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారని, జిల్లాలోని విలేకరులందరికీ వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించి ఉచిత వైద్య సదుపాయం కలిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కోశాధికారి గండి సీతారాం, మండల వర్కింగ్ జర్నలిస్టులు వేమిశెట్టి గిరిబాబు, కత్తి రమేష్, కొదుమూరి విజయ్, రామకృష్ణ, షేక్ జిలానీ, సింగారపు రమేష్, భూక్యా నరేందర్, కపిల్, తునికిపాటి క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

బీఎంఎస్ ఏరియా జనరల్ బాడీ సమావేశం

బ్రాంచి కమిటీ, పిట్ కమిటీల ఎన్నిక

ఏరియా ఉపాధ్యక్షులుగా సుజేందర్ ఎన్నిక

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) కార్యాలయంలో బుధవారం బీఎంఎస్ ఏరియా జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఏబీకే ఎమ్మెస్ కార్యాదర్శి మండా రమాకాంత్ ఎన్నికల అధికారిగా, ముఖ్య అతిధులుగా, ప్రత్యేక ఆహ్వానితులుగా ఎస్‌సి ఎంకెఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వై. సారంగపాణి పాల్గొన్నారు. నాయకులతో పాటు భూపాలపల్లి ఏరియా కార్యకర్తలు పాల్గొని కేంద్ర కమిటీ, బ్రాంచి కమిటీ, పిట్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సింగరేణి కోల్ మైన్స్ బైలా ప్రకారం కమిటీ కాలపరిమితి రెండు సంవత్సరాలు ఉంటుందని, కమిటీ సభ్యులు యూనియన్ బైలా ప్రకారం నడుచుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. కేంద్ర కమిటీ సభ్యులుగా పంద్రాల మల్లయ్య కేటికే- 6, ఈర్ల సదానందం కేటికే-8,సట్యూరి శ్రీనివాస్ సివిల్ డిపార్ట్ మెంట్ ఎన్నిక కాగా,వెలబోయిన సుజెందర్ బ్రాంచిఉపాధ్యక్షులు, బ్రాంచ్ కార్యదర్శులుగా రేణుకుంట్ల మల్లేష్, రాసకట్ల నర్సింగరావు, అల్లం శ్రీనివాస్ , పి. రాజ్ కుమార్ లు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బర్ల నారాయణ కేటికే ఓసి- 2, కోశాధికారిగా జి. రఘుపతి రెడ్డి కేటికే ఓసి- 2, జాయింట్ సెక్రటరీలు గా ఒరం లక్ష్మణ్ కేటికే- 1,పని రమేష్ కేటికే-5, శ్రవణ్ కుమార్ కేటికే-6, ఎం దామోదర్ రావు కేటికే ఓసీ-2, బి రవికుమార్ కేటికే-5, కడారి శంకర్ కేటికే-8, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కార్యాలయ కార్యదర్శి, పిట్ సెక్రటరీలను ఎన్నుకున్నారు. అనంతరం కేటికే ఓసి- 2 పిట్ కమిటీ ఆధ్వర్యంలో తిరుపతి జనరల్ మజ్దూర్, సారా శ్రీనివాస్ , వెంకటేశ్వర్లు తో పాటు 15 మంది కార్మికులు యూనియన్‌లో చేరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో జీరో విద్యుత్తు బిల్లులు



ప్రధానోపాధ్యాయుల హర్షం

నవతెలంగాణ-మల్హర్‌రావు

గత కొంతకాలంగా ప్రభుత్వ పాఠశాలల సమస్యల్లో విద్యుత్తు బిల్లులు ఒకటి. రాష్ట్ర ప్రభుత్వం ఏటా తీసుకొస్తున్న సంస్కరణలు, బోధన సౌకర్యాలతో విద్యుత్తు వాడకం పెరుగుతుంది. పాఠశాలల నిర్వహణ నిధులు సరిపోక బిల్లుల బకాయిలు పేరుకుపోతున్నాయి. మండలంలో మెజారిటీ పాఠశాలలు వేల రూపాయాల బిల్లులు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సీఎం ప్రకటనతో మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మన ఊరు-మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల కార్యక్రమాల ద్వారా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఫ్యాన్లు, లైట్లు, బోర్ పంపులు, శుద్ధజల ప్లాంట్లు ఏర్పాటు చేశారు. ఇంతకుముందే డిజిటల్ విద్యలో బాగంగా ప్రొజెక్టర్లు, కంప్యూటర్లు పాఠశాలల్లో ఉన్నాయి. మరో వైపు అధికారులు పాఠశాలలకు కేటగిరీ-7ఏ కింద విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చారు. పాఠశాలల్లో సెలవుల్లో మినహా కరెంటు వాడకం తప్పనిసరి కావడంతో బిల్లులు పెరుగుతున్నాయి. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో నెలకు రూ.800 నుంచి రూ.వెయ్యి వరకు, ఉన్నత పాఠశాలల్లో గదులు, డిజిటల్ తెరలు, విద్యార్థులు ఎక్కువ ఉండటంతో రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు.. కేజీ బీవీలు, ఆదర్శ పాఠశాలలకు రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు విద్యుత్తు బిల్లులు వస్తున్నాయి. ప్రధానోపాధ్యా యులు, ప్రిన్సిపాల్ల నిర్వహణ నిధులు సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. కొందరైతే సొంత డబ్బులు ఖర్చు చేస్తున్నారు.

నిర్వహణకు సరిపోని నిధులు..

ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం ఏటా విద్యార్థుల సంఖ్య ఆధారంగా రూ.10 వేల నుంచి రూ.75 వేల వరకు నిర్వహణ నిధులు అందిస్తోంది. మండలంలో రూ.50 వేల నిధులిచ్చే పాఠశాలలు లేవు. రూ.10 వేలు, రూ.25 వేలు వచ్చేవి ఉన్నాయి. ఈ నిధులు జాతీయ పండుగలు, కంప్యూటర్లు, ల్యాబ్స్ నిర్వహణ, స్టేషనరీ, విద్యుతు బిల్లులు, చిన్న చిన్న మరమ్మతులు, నెట్ చార్జీలు,తాగునీరు తదితర సదుపాయాలకు సరిపోవడంలేదని ప్రధానోపాధ్యాయులు పేర్కొంటున్నారు. విద్యుత్తు బిల్లులు చెల్లిస్తే మిగిలిన వాటికి ఒక్క పైసా కూడా మిగలడం లేదని వాపోతున్నారు. దీంతో పెద్దమొత్తం విద్యుత్తు బిల్లులు బకాయిలుగా పేరుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనతో పాఠశాలల నిర్వహణకు నిధుల కొరత తప్పనుంది.

సంతోషకర విషయం

ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్తు అందిస్తామని సీఎం నిర్ణయం ఉపాధ్యాయుల్లో సంతోషాన్ని నింపింది. ఎన్నో ఏళ్లుగా ప్రధానోపాధ్యాయులు ఇదే విషయాన్ని ప్రభుత్వాల ముందుంచుతున్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో బిల్లుల సమస్య తీరడంతో పాటు పాఠశాలల నిధులను ఇతర అవసరాలకు వాడుకునే వీలుంది.

మల్కా భాస్కర్‌రావు, తాడిచెర్ల హైస్కూల్ ప్రాదానోపాధ్యాయులు



కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ- మరిపెడ

మరిపెడ మండలం చింతలగడ్డ గ్రామపంచాయతీ నుండి రూప్సింగ్ తండా ను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటుకు కృషిచేసిన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్. ప్రముఖ పారిశ్రామికవేత, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. రూప్ సింగ్ తండా గ్రామపంచాయతీ యువ నాయకులు ఓయు జెఏసి కన్వీనర్ రవీందర్ నాయక్, లైవ్ మండల కోఆర్డినేటర్ గూగుల్ దేవేందర్ నాయక్, రాజు నాయక్, లక్పతి నాయక్.వినోద్ నాయక్, శ్రీను నాయక్, లు కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు .

పడమటిగూడెం గ్రామస్తుల చేయూత

రూ.35వేల విరాళం అందజేత



నవతెలంగాణ -మరిపెడ

మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం నరసింహులపేట మండలం పడమటి గూడెం గ్రామంలోని కడు పేదరికంలో ఉన్నా రెక్క ఆడితే కానీ డొక్కా ఆడని కుటుంబం ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బాధ వెంకన్న(57)లచ్చుమ్మ(55) దంపతులు ఇటీవల కాలంలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీనిని గుర్తించిన గ్రామంలోని కొంతమంది యువకులు గ్రామస్తులకు విషయాన్ని వివరించారు. ఆరు నెలలుగా పూర్తిగా భార్యాభర్తల కిడ్నీలు ఫెయిల్ అయి డయాలసిస్ చికిత్స జరుగుతున్నది. వారి దగ్గర ఉన్న డబ్బులు మొత్తం పెట్టి చికిత్స చేయించుకున్నారు. కనీసం ప్రస్తుతం నిత్యవసర వస్తువులు, మందులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతుండడంతో గ్రామస్తులు చల్లించిపోయారు. ప్రతి నెల హాస్పిటల్ చుట్టూ తిరగడానికి డబ్బులు లేకపోవడంతో చేసేదేమీ లేక ఇంటి దగ్గరే ఉంటున్నారు. వీరికి ఇద్దరు కూతుర్లు కాగా కుమారులు ఎవరు లేకపోవడం కూతుర్లకు వివాహం కాగా ఇద్దరు అల్లుళ్ళు అనారోగ్య కారణాల రీత్యా ఇద్దరు మరణించారు. పెద్ద కూతురుకు ఇద్దరు కుమారులు చిన్న కూతురుకు ఇద్దరు కుమార్తెలు అందరూ చిన్న పిల్లలు. కనీసం ఉండడానికి ఇల్లు లేక వర్షం వస్తే కురుస్తున్న ఇంట్లో ఇబ్బందులు పడుకుంటూ పోషణ సాగిస్తున్నారు. చికిత్స నిమిత్తం అత్యవసరంగా గ్రామస్తుల ఏకమై యువకులు వివిధ రాజకీయ సంఘాల నేతలు కలిసి రూ.35వేల నగదు జమ చేసి హాస్పటల్ ఖర్చు నిమిత్తం వారికి గురువారం అందజేశారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బదిలీలు అనివార్యం : జిల్లా ఎస్పీ

నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా తొర్రుర్ సీఐ గా విధులు నిర్వహించి బదిలీ పై ఖమ్మం కమీషనరేట్ పరిధిలో కూసుమంచి సీఐ వెళ్తున్న సీఐ సంజీవని మరియు తొర్రుర్ ఎస్.ఐ గా విధులు నిర్వహించి బదిలీ పై కూసుమంచి ఎస్.ఐ గా వెళ్తున్న ఎస్.ఐ జగదీష్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ గురువారం శావులతో సన్మానించిన మేమేంటో అందచేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డిఎస్పీ తిరుపతిరావు పాల్గొన్నారు.

ఎస్సై తిరుపతికి బీఆర్ఎస్ సన్మానం



నవతెలంగాణ-బయ్యారం

మండలానికి ఇటీవల వచ్చిన ఎస్సై తిరుపతిని గురువారం మండల బిఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్, ఏనుగుల ఐలయ్య, నాయకులు జర్పుల శ్రీను, జగన్, దేవోజి మండల యువ నాయకులు బండమిది సంపత్, లక్ష్మణ్, రేఖ యాకన్న, ఉదయ్ తదితరుల పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- ఇనుగుర్తి

మండలంలోని చిన్న ముప్పారం కు చెందిన కొత్తపల్లి సునీత ఇటీవల పొలం పనులు చేస్తూ మతి చెందిన విషయం తెలుసుకున్న స్నేహితులు కుటుంబానికి ఆమె భర్త వెంకన్న స్నేహితులు ఆర్థిక సాయం అందజేశారు. ఆమె దశదినకర్మలో పాల్గొన్న మణికంఠ ట్రాక్టర్ యూనియన్ సభ్యులు ఆమె కూతురు మనీషా పేరు మీద రూ.40 వేలు పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు కొత్తపల్లి రమేష్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. వెంకన్న కుటుంబానికి తోడుంటామని స్నేహితులు తెలిపారు.

తల్లిపాలే శ్రేష్టం : మాజీ సర్పంచ్ సురేష్

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

పిల్లల ఆరోగ్యవంతమైన జీవనానికి తల్లిపాలు దోహదపడతాయని అమర్ సింగ్ తండా మాజీ సర్పంచ్ హాపావత్ సురేష్ అన్నారు. తల్లి పాల వారోత్స వాల ముగింపు సందర్భంగా గురువారం మండలంలోని అమర్ సింగ్ తండా లోని అంగన్వాడీ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.... శిశువు పుట్టిన దగ్గర నుంచి రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు బిడ్డ మానసిక, శారీరకంగా ఎదు గులకు ఉపయోగపడతాయన్నారు. రెండేళ్ల నుంచి బిడ్డకు అనుబంధ పోషకాహారాన్ని అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జే . కమలాదేవి, భారతి, విజయ, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు కీర్తన, త్రివేణి, ఉమాదేవి, ఏఎన్ఎం స్వరూప, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

సొసైటీ తండాలో ఉచిత వైద్య శిబిరం

ఎర్రబెల్లి గూడెం పల్లె దవాఖాన డాక్టర్ రవళి



నవతెలంగాణ-నెల్లికదురు

మండలంలోని బడి తండా గ్రామ శివారు సొసైటీ తండాలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ఎర్రబెల్లిగూడెం పల్లె దావకాన డాక్టర్ రవళి తెలిపారు. గురువారం సొసైటీ తండాలో స్థానిక వైద్యాధికారి నందన ఆదేశాల మేరకు వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు చేసి మందులను అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 70 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను అందించినట్టు తెలిపారు. గ్రామంలో 95 ఇండ్లలో ఇంటింటి సర్వే నిర్వహించారు. అనంతరం డెంగ్యూ వచ్చిన వారి ఇండ్ల వద్దకు వెళ్లి వారిని పరిశీలించి వారి ఇంటి పరిసర ప్రాం తంలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటి నిల్వలు లేకుండా చూసు కునే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గణేష్, ఏఎన్ఎం రమాదేవి, అంగన్వాడీ టీచర్ కవిత, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు


మేచరాజుపల్లి అంగన్వాడి టీచర్లు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మేచరాజుపల్లి అంగన్వాడి కేంద్రాలలో ఘనంగా పరిపాల వారోత్సవాలను నిర్వహించినట్లు అంగన్వాడి టీచర్‌లు ఎల్తూరి సునీత, ఎం నీలావతి, ఆర్ సరోజన, బి వనిత, జి సునీత తెలిపారు. మండలంలోని మేచరాజుపల్లి గురువారం కేంద్రాలలో అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టారు. అనంతరం మొక్కలు నాటడం టీహెచ్ఆర్ పంపిణి చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు పట్టించాలన్నారు. ఆరు నెలలు వరకు తల్లిపాలే ఇవ్వాలని అన్నారు అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దావఖాన డాక్టర్ ప్రసన్న, ఏఎన్ఎం రజిత, ఆశా వర్కర్లు శోభా, రాధిక, పాల్గొన్నారు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పల్లె దావఖాన వైద్యాధికారి మహిపాల్



నవతెలంగాణ-పెద్దవంగర

సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పెద్దవంగర పల్లె దావఖాన వైద్యాధికారి మహిపాల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్ర మంలో భాగంగా సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు బుధారపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాదులు, వాటి వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఆహారం తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం హరిత, ఉపాధ్యాయులు రాజలింగం, అంజయ్య, తఖీ పాషా, గౌరీ శంకర్, శ్రీధర్, సత్యం, సారయ్య, రమేష్, ప్రభాకర్, సువర్ణ, కరుణ, హైమ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పుట్ట దంపతులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని మాజీ ఎమ్మెల్యే, మంథని మాజీ మున్సిపల్ ఛైర్మన్ పుట్ట శైలజా-మదుకర్ దంపతులు గురువారం కాటారం, మల్హర్ రావు మండలాల్లో పలు శుభకార్యాలకు హాజరైయ్యారు.ఈ సందర్భంగా పలు వివాహాలకు,ఎంగేజ్ మెంట్ హాజరై నూతన వదు,వరులను ఆశీర్వదించారు.నూతన దంపతులు ఒక్కరికొక్కరూ అనూన్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వానొస్తే.. ఇండ్ల లోకి వరదే...

మడిపల్లి గ్రామంలో వింత పరిస్థితి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని మడిపెల్లి గ్రామంలో వాన వస్తే చాలు ఇండ్లన్నీ నీట మునుగుతున్నాయి. ఇటీవల కొత్త రోడ్డు పోయడంతో సైడ్ డ్రైనేజి లేక ఇండ్ల లోకి వాన నీరు చేరుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. మిషన్ భగీరథ నీళ్ల వస్తున్నాయని, కానీ వానకు ఇంట్లో ఉన్న చిన్న చిన్న గుంతలు ఉండటంతో మళ్ళీ అదే పైపు ద్వార నీళ్ల వస్తున్నయని ఆరోపిస్తున్నారు . గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ కాగా ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవట్లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సైడ్ డ్రైనేజీ నిర్మించి పూర్తిస్థాయి పనులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



టిపిఎస్ఎఫ్ మండల సెక్రెటరీకి సన్మానం

నవతెలంగాణ నెల్లికుదురు

తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ ఫెడరేషన్ మండల సెక్రెటరీగా మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి యాకూబ రెడ్డి ఎన్నికైన సందర్భంగా వివిధ గ్రామాల గ్రామపంచాయతీ ల సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. మండల సెక్రెటరీ యాకోబ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కార దిశగా నా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది మండల సంఘం అధ్యక్షుడు కార్యదర్శి శ్రీనివాస్, ఎల్లయ్య మాట్లాడుతూ టిపిఎస్ఎఫ్ మండల సెక్రెటరీగా యాకోబు రెడ్డి ఎన్నికవ్వడం ఆనందంగా ఉందని సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి రెయిన్ కోట్స్ అందజేత



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బడితండా గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మిక సిబ్బందికి రెయిన్‌కోట్ అందించినట్లు పంచాయతీ కార్యదర్శి కోమటి గణేష్ గురువారం తెలిపారు. బడితండా గ్రామ పంచాయతీ సిబ్బంది వర్షాకాలంలో ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు రైన్ కోట్ అందిస్తున్నట్లు తెలిపారు.

పరిశోధనలో పారదర్శకతే ప్రామాణికం

రిటైర్డ్ ప్రొఫెసర్ విద్యసాగర్ రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

పరిశోధనలో పారదర్శకతే ప్రామాణికఎశ్రీతీ కాకతీయ విశ్వవిద్యాలయ ప్రభుత్వ పాలనా విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ ఎం.విద్యాసాగర్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలన మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో విభాగం పరిశోధక విద్యార్థుల ప్రయోజనర్థం విభాగం అధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఐదు రోజుల గేస్ట్ లెక్చర్ కార్యక్రమం మూడో రోజులో భాగంగా ప్రొఫెసర్ ఎం. విద్యాసాగర్ రెడ్డి హాజరై "సామాజిక శాస్త్రల పరిశోదన స్వభావం, ప్రాముఖ్యత" అనే అంశం పై మాట్లాడుతూ సామాజిక శాస్త్ర పరిశోధనలు చాలా క్లిష్టమైనవని, మానవ ప్రవర్తనా సరళిని అంచనావేయడం చాలా కష్టంగా తయారు అయినందువలన సామజికశాస్త్ర పరిశోధకులు పరిశోధనలో పారదర్శకంగా, నిష్పకాక్షికత, శాస్త్రీయ పద్ధతుల ఆధారంగా సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించాలని తెలియచేసారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ పాలనా సీనియర్ ప్రొఫెసర్, చైర్మన్ బోర్డు అఫ్ స్టడీస్ ప్రొఫెసర్ తోపుచర్ల యాదగిరిరావు, విభాగం అధ్యాపకులు, డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్ చీకటి శ్రీను, డాక్టర్ బండి శ్రీనివాస్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్రపు డెక్కలుల తొలగించడంపై అధికారుల నిర్లక్ష్యం

డీవైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి

నవతెలంగాణ-హసన్ పర్తి

చెరువులు, కుంటల్లో నాళాల్లో పెరిగిన గుర్రపు డెక్కలను తొలగించడంలో గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం కనబడుతుందని డీవైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి విమర్శించారు. ఈసందర్భంగా విలేఖరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చెరువులు, కుంటలతో పాటు నాళాల్లో పెరిగిన గుర్రపు డెక్కలను తొలగించడం కోసం రూ.రెండు కోట్ల నిధులు కేటాయించినప్పటికి కనీసం రెండు లక్షల రూపాయల పని కూడా చేయలేదని విమర్శించారు. అధికారులకు అనేకసార్లు గ్రీవెన్స్ సెల్ లో ఫిర్యాదు చేసినప్పటికి మున్సిపాలిటీ కంట్రోల్ నెంబర్ కు మెసేజ్ పంపించినప్పటికి స్పందనే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్లను తొలగించమని మొరపెట్టుకుంటే నా డిపార్ట్మెంట్ కు సంబంధం లేదంటూ చేతులు ఎత్తివేస్తున్నారని తెలిపారు. అధికారుల పని పట్ల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలా వ్యవహరిస్తున్నారన్నారు. నీటి వాడకం పై అవగాహన కల్పిస్తున్న అధికారులు, కాలువల్లో నీరు నిల్వ ఉంటే ఫిర్యాదు చేసిన ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. వర్షాకాలం వల్ల నీటి నిల్వతో డెంగ్యూ మలేరియా లాంటి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉన్నా ప్రజల ఆరోగ్యం పట్ల ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి చెరువుల్లో కుంటల్లో నాళాల్లో, డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్కలు, చెట్లను, వ్యర్థాలను, తొలగించాలని విజ్ఞప్తి చేశారు

న్యాయవాద దంపతులపై పోలీసుల దాడి హేయం

బైకు ర్యాలీతో వెళ్లి ఆర్డిఓ కు న్యాయవాదుల వినతి

నవతెలంగాణ-పరకాల

న్యాయవాద దంపతులపై పోలీసుల దాడి హేయమని అందుకు బాధ్యులైన జనగామ సీఐ, ఎస్ఐలను వెంటనే సస్పెండ్ చేయాలని గురువారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి ఆర్డిఓ నారాయణ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది బందెల స్వామి మాట్లాడుతూ జనగామ జిల్లాలోని న్యాయవాద దంపతులు అమృత రావు-కవితలపై అకారణంగా సీఐ, ఎస్ఐ దాడి చేయడం సరైనది కాదని వెంటనే ప్రభుత్వం వారిని సస్పెండ్ చేయాలని లేనిచో బార్ అసోసియేషన్ నుండి తొలగించేలా చర్యలు తీసుకునేంతవరకు విధులను బహిష్కరించి ధర్నా రాస్తారోకోలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు శ్రావణ్ కుమార్, చంద్రమౌళి, సురేష్, శ్రీనివాస్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ మెయిలర్ల పట్ల విలేఖరులు అప్రమత్తంగా ఉండాలి

ఎంఎస్పీ జాతీయ నాయకుడు వేల్పుల సూరన్న

నవతెలంగాణ-హసన్‌పర్తి



ప్రజలను బ్లాక్ మెయిల్ చేస్తూ మోసాలకు పాల్పడుతున్న బ్లాక్ మేయిలర్ల పట్ల విలేఖరులు అప్రమత్తంగా వ్యవహరించి బాధితుల పక్షాన న్యాయం జరిగేలా చూడాలని మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకుడు వేల్పుల సూరన్న కోరారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంఎస్పీ మండల ఇంచార్జి వేల్పుల సూరన్న, జాతీయ నాయకుడు ఆరెపల్లి పవన్‌మాదిగ, రాజారపు భిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో ఎంజేపీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా సందెల రాజు, ప్రధాన కార్యదర్శిగా రామంచ మధుకర్, ఉపాధ్యక్షుడిగా రేణికుంట్ల దుర్గాప్రసాద్, కోశాధికారిగా బొక్క రాజుకుమార్, సహాయకార్యదర్శిగా కొడెపాక శ్రీకాంత్, గౌరవ అధ్యక్షుడిగా సింగారం బాబులు ఎన్నికైనట్లు ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజారపు భిక్షపతి తెలిపారు.

మృతురాలి కుటుంబానికి సీనియర్ నాయకుడు విజయ్‌కుమార్ పరామర్శ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజిపేట్ మండలం 47వ డివిజన్ బాపూజీ నగర్‌కు చెందిన ముప్పిడి పుష్ప కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మరణించారు. విషయం తెలుసుకున్న 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందెల విజయకుమార్ వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇమ్మడి నాగరాజ్, వంశీ, సురేష్, ప్రవీణ్ ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు: అదనపు కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో వేడుకల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాంస్కృతిక కార్యక్రమాల కొరకు బృందాలను సిద్ధం చేయాలన్నారు. అధికారులు, సిబ్బందికి ఉత్తమ సేవాపురస్కారాల విషయంలో ఉత్తమ సేవలు, పారామిటర్స్‌లో సాధించిన ప్రగతిని ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. శాఖల శకటాలు, స్టాళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. వివిధ శాఖల పథకాలకు సంబంధించి యూనిట్ల గ్రౌండింగ్ పెద్ద ఎత్తున చేసేలా కార్యాచరణ చేయాలని, జాబితా త్వరగా సమర్పించాలలన్నారు. ప్రజాప్రతినిధులు, అతి థులకు ముందస్తుగా ఆహ్వానాలు ఆందాలని, ఆహ్వానపత్రికను రూపొందించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవిగణేష్, జడ్పీ సీఈఓ వేదలత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కె.నాగపద్మజ, జిల్లా ప్రణాళిక అధికారి బి.సత్యనారాయణరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా లలితాదేవి, ఎస్సీ కార్పోరేషన్ ఈడి బాలరాజు, జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ హై, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి జయపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ: డీసీపీ

నవతెలంగాణ-శాయంపేట

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ జరుగు తోందని ఈస్ట్ జోన్ డీసీపీపి. రవీందర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పచ్చదనం- స్వచ్ఛధనం కార్యక్రమంలో భాగంగా గురువారం శాయంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని పోలీసులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టగా, ముఖ్యఅతిథిగా డీసీపీ రవీందర్ పాల్గొని విద్యార్థులతో కలిసి 100 మొక్కలను నాటారు. ఈ సంద



ర్భంగా డిసిపి మాట్లాడుతూ మొక్కలతోనే మాన వాళికి మనుగడ లభిస్తుందన్నారు. దేశంలో అటవీ సంపద క్షీణిస్తుండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్, శాయంపేట సర్కిల్ సిఐ పి. రవీందర్ రావు, ఎస్సై సిహెచ్.ప్రమోద్‌కుమార్, పోలీసు సిబ్బంది, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతో గ్రామాల అభివృద్ధి

ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు



నవతెలంగాణ-పరకాల .

ప్రజల భాగస్వామ్యంతో ఏ పనైనా, అభివృద్ధి అయినా సాధ్యమవుతుందని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు .గురువారం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ ధనం- పచ్చదనం నాలుగవ రోజు కార్యక్రమంలో భాగంగా మండలంలోని మలక్‌పేట గ్రామంలో స్థానిక అధికారులచే ఊరంతా ర్యాలీ నిర్వహించి స్థానిక సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జ్వరాల బారిన పడకుండా వ్యక్తిగత పరిశుభ్రత లు చేపట్టాలని, పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బండారి సుమలత, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో స్వచ్ఛదనం-పచ్చదనంపై ర్యాలీ..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం- పచ్చదనం నాలుగవ రోజు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పదవ వార్డు కౌన్సిలర్ పసుల లావణ్య- రమేష్ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించగా మున్సిపల్ చైర్ పర్సన్ షో ద అనిత- రామకష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొనగా అధికారులు సిబ్బంది స్థానిక ప్రజలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ నరసింహ, స్థానిక కౌన్సిలర్లు, అధికారులు, వార్డు ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

48వ డివిజన్‌లో స్వచ్ఛదనం- పచ్చదనం

పాల్గొన్న కార్పొరేటర్ డాక్టర్ సర్‌తాజ్ బేగం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



48 డివిజన్ దర్గా కాజిపేట్ లో గురువారం నిర్వహించిన స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ డా. సర్‌తాజ్ బేగం డివిజన్ సమస్యలపై స్థానిక ప్రజలను తెలుసుకొని వాటి పరిష్కారానికై జీడబ్ల్యుఎంసీ అధికారులతో చర్చించి వర్షాకాలంలో తీసుకునే తగు జాగ్రత్తలు ప్రజలకు వివరించారు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని దోమల వల్ల కలిగే వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలని తెలియజేశారు. కళాకారుల పాటలతో ప్రజలకు అర్థమయ్యేలా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అబూబక్కర్ జీడబ్ల్యాఎంసీ అధికారులు, వర్కర్స్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఇన్వెస్టిచర్ వేడుక కొత్త నాయకత్వ శకానికి నాంది

డీజీఎం రిజ్వానా

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట లోని నారాయణ ఈ టెక్నో పాఠశాలలో ఇన్వెస్టిచర్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వరంగల్ జోనల్ డీజీఎం రిజ్వానా పాల్గొని క్యాబినెట్ సభ్యుల పోర్ట్ ఫోలియో లను నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల నియమ, నిబంధనలకు కట్టుబడి ఉండాలని, క్రమశిక్షణలో నిబద్ధతను చాటుతూ మిగతా విద్యార్థులనందరిని గమనించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన కాజీపేట ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ రామారావు ఎన్నికైన క్యాబినెట్ సభ్యులకు బ్యాడ్జ్ లను పిన్ చేసి మాట్లాడుతూ ఇది బాధ్యత సూచిస్తుందని, మైనర్లు డ్రైవింగ్ చేయవద్దని ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయవద్దని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈవేడుకలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ములుపోజు శ్రీనివాసాచారి, జోనల్ కో.ఆర్డినేటర్ లు సాయికృష్ణ, హారిక, శిరీష, ఆర్ఎస్‌టి. లఖ్ పతి, డీన్ రాకేష్, ఎఓ. కపిల్, పీఈటీ ఘనశ్యామ్, కిషోర్, ఉపాధ్యాయరాళ్లు శ్రేయ, స్వప్న, వీణకుమారి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
జనగామ
శుక్రవారం | ఆగస్టు 09, 2024 | www.navatelangana.com

నాటిన ప్రతి మొక్క మానవాళి మనుగడకు ప్రాణవాయువు

వర్ధన్నపేట ఏసీపి నర్సయ్య

నవతెలంగాణ -పాలకుర్తి:



నాటిన ప్రతి మొక్క మానవాళి మనుగడకు ప్రాణవాయువు అని వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్లో సీఐ గట్ల మహేందర్ రెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏసీపి నర్సయ్య మాట్లాడుతూ జీవన మొనగాడను పెంచేందుకు మొక్కలు దోహదపడతాయని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బావి తరాలకు ఎంతగానో ఉపయోగ పడుతాయని,ఒక చెట్టు సంవత్సరానికి 25 కిలోల కార్బన్ డై ఆక్సయిడ్ ను పీల్చుకుని వాతావరణ కాలుష్యాన్ని నివారిస్తుందని అన్నారు. మొక్కలే రేపటి వక్షాలై భావితరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తాయని,నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎస్ ఐ లింగారెడ్డి,కొడకండ్ల ఎస్ ఐ బండి శ్రవణ్ కుమార్, ఏ ఎస్ ఐ రాజిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,పోలీసు సిబ్బంది రాజ్ కుమార్, యాకయ్య , ప్రశాంతి, మారయ్య సదానందం,సిబ్బంది యాకూబ్, మసూద్,అశోక్,కుమార స్వామి,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఝాన్సీరెడ్డి వివాహ వేడుకలు

నవతెలంగాణ-కొడకండ్ల



పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాన్ల ఝాన్సీరెడ్డి వివాహ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో వివాహ వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు, యువజన సంఘం నాయకులు, యూత్ నాయకులు మాజీ తాజా సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఝాన్సీ రెడ్డి దంపతుల వివాహ మహోత్సవ వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ ఝాన్సీ రెడ్డి, రాజేందర్ రెడ్డి దంపతుల వివాహ మహెూత్సవ వేడుకలు గురువారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. పెళ్లిరోజు వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావులతో పాటు నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ , జలగం కుమార్, ఆదినారాయణ, గణేష్ ,మహిళా అధ్యక్షురాలు మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

భోజన హోటల్‌ను ప్రారంభించిన ఎస్సై

నవతెలంగాణ- కొడకండ్ల



మండల కేంద్రంలో ఏడునుతుల గ్రామానికి చెందిన రామిండ్ల ప్రసాద్ అనే వ్యక్తి భోజన హెూటల్ ఏర్పాటు చేయగా గురువారం ఆ మెస్సును స్థానిక ఎస్సై శ్రవణ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి కోడూరు శివకుమార్‌గౌడ్

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొన్నే గ్రామంలో గత నెల రోజుల క్రితం ప్రమాదవశాత్తు చెట్టు మీద నుంచి పడి కాలు విరిగిన కురాము ఉమేష్ కుటుంబాన్ని కోడూరు శివకుమార్‌గౌడ్ పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి అండగా ఉంటానని భరోసా కల్పించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.ఐదువేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పురపు రమేష్ రెడ్డి తేలు కిష్టయ్య చెవిటి రామయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆచార్య జయశంకర్‌కు రాష్ట్ర జాతిపిత హోదా ప్రకటించాలి



నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణా సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ కి రాష్ట్ర జాతిపిత గౌరవాన్ని ఇచ్చి, ఆహోదాను తక్షణమే ప్రకటించాలని వక్తలు డిమాండ్ చేశారు. గురువారం మండలం లోని నెల్లుట్ల శివారులో శ్రీనివాస్ నగర్ కాలనీలో నెల్లుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యములో నెల్లుట్ల రవీందర్ రావు అధ్యక్షతన, తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అహరహం ఆరాటపడి, అరవైయేళ్లపాటు ఉద్యమానికే అంకితుడై, లక్ష్యాన్ని అధిగమించుటకు అనుక్షణం తపించి, సర్వము త్యాగముచేసిన మహనీయుడు, పోరాట శీలి, తెలంగాణ భావనను సూత్రీకరించిన అపర మేధావి, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 90 వ జయంతి దినోత్సవంలో భాగంగా శ్రీనివాస నగర్ కాలనీ వేదికగా కవులు, కళాకారులు, ఉద్యమాన చురుకయిన పాత్ర వహించిన వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, సీనియర్ ఉపాధ్యాయులు, అభిమానులంతా పాల్గొని ఘనముగా పూలతో ఆచార్యుడికి, భక్తిశ్రద్ధలతో నివాళుల నర్పించి, గౌరవ జయశంకర్ సేవలను – కొనియాడారు. ఆమేరకు ఏర్పాటు చేసిన, ప్రత్యేక సమావేశములో రవీందర్ రావు తో సహా వక్తలందరు వ్యక్తీకరించిన అంశములన్ని, మినిట్స్ గా రికార్డు చేశారు. ఈకార్యక్రమములో ఎర్రంరెడ్డి రాంరెడ్డి, ఆర్ బాలరాజు, ఆర్. వెంకటేశ్వర్లు, ఎ.శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ సాయి కిరణ్, కె రాజ్ కుమార్, కే సోమిరెడ్డి, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీ చేయాలి

టీఎస్ యుటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావా రవి

నవతెలంగాణ-జనగామ

రాష్ట్రంలో పాఠశాలల పర్యవేక్షణ అధికారుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నాడు. రాష్ట్రంలో ఎంఈఓ పోస్టుల భర్తీ కోర్ట్ పరిధిలో ఉన్నందున ప్రత్యామ్నాయం చూసి పర్యవేక్షణ అధికారులను భర్తీ చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి డిమాండ్ చేశారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన టీఎస్ యూటీఎఫ్ ముఖ్యకార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన చావా రవి



మాట్లాడుతూ ప్రభుత్వ విద్య బలోపేతానికి జరిగిన బదిలీలు, పదోన్నతులు దోహదపడుతాయని అన్నారు. అలాగే పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీ చేయడం ద్వారా నాణ్యత పెరుగుతుందని తెలిపారు. ఏకీకృతం సాధ్యం కాని పరిస్థితిలో మండల పరిషత్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (ఎంపీఓ) పోస్టులను సృష్టించాలని, 2009 లోనే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ పెడ చెవిన పెట్టిన ఫలితంగా విద్యారంగంలో సంక్షోభం నెలకొందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సామరస్యంగా ఏకీకృత సమస్యను పరిష్కరించాలని కోరారు. సాధ్యం కానప్పుడు దామాషా పద్దతిలో ప్రభుత్వ ,పంచాయతీ రాజ్ టీచర్స్‌కు పదోన్నతులు ఇవ్వాలన్నారు. అలాగే ఉపాధ్యాయ శిక్షణా కళాశాల లో ఉన్న ఖాళీలను భర్తీ చేయడం ద్వారా నాణ్యత కలిగిన ఉపాధ్యాయులను తయారు చేయవచ్చని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చినట్టుగా సిపిఎస్ రద్దుపరచి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు కృష్ణ, వెంకట్, వివిధ మండలాల బాధ్యులు ఆగయ్య, రవీందర్ ,అమర్నాథ్ ,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

ఉత్తమవిద్యార్థి రావుల అఖిలకు ఆర్థికచేయూత

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్

పాలిటెక్నిక్ చదివి, ఇంజనీరింగ్ ఎంట్రన్స్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ఈసెట్ ఎంట్రన్స్ టెస్టు లో అత్యంత ప్రతిభ కనపరచిన మండలంలోని శివునిపల్లి గ్రామానికి చెందిన రావుల నాగన్న కూతురు రావుల అఖిలను పలువురు పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థులు అభినందించారు. తనకు కలిగిన కొద్దిపాటి వసతులతో వెనుదిరుగకుండా, అకుంఠిత దీక్షతో తన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వించే విధంగా రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు సాధించిన అఖిల ప్రతిభకు శివునిపల్లి వాసి మంగు వేదప్రకాశ్, ఇతర మిత్రులందరు కలిసి రూ.30వేల ఆర్థికంగా చేయూతనిచ్చి ప్రోత్సహించారు. ఉన్నత స్థాయికి ఎదిగి, సమాజానికి సేవలదించాలని ఆకాంక్షించారు.

పరిశుభ్రతోనే ఆరోగ్య ప్రధాయం



నవతెలంగాణ-లింగాలఘనపురం

పరిసరాల పరిశుభ్రత తోనే ప్రజల ఆరోగ్య ప్రధాయంగా ఉంటుందని ఎంపిడిఓ జేలంధర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమములో భాగంగా ,మండలంలో కళ్ళెం గ్రామంలో కుక్కల లెక్కించుట కార్యక్రమం చేపట్టడం జరిగింది. విషజ్వరాలు వ్యాప్తి జరగకుండా ఇంటింటికి సర్వే చేస్తూ, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమము లో , మెడికల్ ఆఫీసర్ పీ కరుణాకర్ రాజు, వెటర్నరీ డాక్టర్ ఏ అనిత , స్థానిక పంచాయతి కార్యదర్శి , ఆశా వర్కర్లు, అంగన్ వాడి, గ్రామ పంచాయతి సిబ్బంది , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం విజయవంతం చేయాలి

నవతెలంగాణ- స్టేషన్ ఘనపూర్

స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా సమన్వయంతో పని చేయాలని ప్రత్యేకాధికారి, పంచాయితీ రాజ్ శాఖ ఇంజనీర్ రామక్రిష్ణా రావు అన్నారు. మండలంలోని కొత్తపల్లి, మీదికొండ గ్రామాలల్లో గురువారం పర్యటించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సీజనల్ వ్యాధులు, జ్వరాల నియంత్రణకు ప్రజలు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అశోక్, నర్మద, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుమల, ఏఎన్ఎం, ఆశా, అంగన్ వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్

చిల్పూర్ మండలం నూతన ఎస్సైగా విధుల్లో చేరిన నవీన్ కుమార్ ను మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు మారేపల్లి శ్యాంకుమార్ రెడ్డి, నాయకులు ఎడ్ల కర్ణాల శ్రీనివాస్, నల్ల ఎల్లయ్య, ఎడ్ల యాదగిరి, వెంకటయ్య, జక్కుల రాజశేఖర్, ముక్కెర రాజు, తదితరులు పాల్గొన్నారు.

